మన సమగ్ర
# ప్రజావాణి
RNI NO:TGTEL/25/A5443
తెలుగు డైలీ
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY








| రాజన్న సిరిసిల్ల | ఆదివారం | 17.05.2026 | సంపుటి : 01 | సంచిక : 131 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | SUNDAY | 17.05.2026 | Volume : 01 | Issue : 131 | Pages : 12 | Cost : 2/- |


## పోలీసులకు లొంగిపోయిన భగీరథ

- లాయర్ల సమక్షంలో అప్పగించానన్న బండి
- నార్సింగ్ వద్ద అదుపులోకి తీసుకున్నట్లు పోలీసుల వెల్లడి



**హైదరాబాద్,మే 16 :** పోక్సో కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న బండి సాయి భగీరథ్ ఎట్టకేలకు పోలీసుల ఎదుట లొంగిపోయారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ తన కుమారుడు భగీరథ్‌ను అడ్వకేట్ల సమక్షంలో పోలీసులకు అప్పగించారు. చట్టం మీద గౌరవంతోనే భగీరథ్‌ను పోలీసులకు మిగతా2లో...

## ఐసిసి టెర్రరిస్ట్ అబూ బిలాల్ అల్ మినుకీ హతం

- నైజీరియాతో కలసి అంతమొందించిన అమెరికా
- మోస్ట్‌వాంటెడ్ ఉగ్రవాదిని అంతమొందించినట్లు ట్రంప్ ప్రకటన


2లో

### ప్రజా పాలన - ప్రగతి
## ప్రణాళిక

- 18నుండి 23వరకు క్రీడా పర్యాటక వారోత్సవాలు
- జిల్లా కలెక్టర్లతో సిఎస్ టెలికాన్ఫరెన్స్



**హైదరాబాద్,మే 16** ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈనెల 18 తేదీ నుండి 23వ తేదీ వరకు నిర్వహించే యువజన, క్రీడా, పర్యాటక వారోత్సవాలను విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మే 18 నుండి 23 వ తేదీ వరకు నిర్వహించే కార్యక్రమాల నిర్వహణపై స్పెషల్ సిఎస్ లు జయేష్ రంజన్, వాణి ప్రసాద్‌లతో మిగతా2లో...

# పెట్రో ధరల పెంపు.. ప్రజల నెత్తిన పిడుగు

- ఈ నిర్ణయంతో అనేక రంగాలపై వ్యతిరేక ప్రభావం
- ధరల పెంపు దారుణం అంటూ ఎక్స్‌లో సిఎం రేవంత్ పోస్ట్



**హైదరాబాద్,మే 16 :** పెట్రో ధరల పెంపు వల్ల నిత్యావసరాల ధరలు పెరిగి సామాన్యుల పాలిట పిడుగుపాటు అవుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై స్పందించారు. నరేంద్ర మోదీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం తాజాగా తీసుకున్న పెట్రోల్, డీజిల్ ధరల పెంపు నిర్ణయం ఏ మాత్రం సమర్థనీయం కాదని సోషల్ మీడియా ఎక్స్ వేదికగా అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం అనేక రంగాలపై వ్యతిరేక ప్రభావం చూపుతుందని తెలిపారు.మోదీ ప్రభుత్వ అసమర్థ పాలన, అనాలోచిత విధానాల కారణంగా దేశ ఆర్థిక వ్యవస్థ కుదేలైందని సీఎం విమర్శించారు. ఆత్మనిర్భర్ కేవలం ఓట్లు రాల్చే నినాదమే తప్ప.. ఫలితాలు తెచ్చిన పాలసీ కాదన్నది తేలిపోయిందని సీఎం అన్నారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలు దెబ్బతిన్నాయని... యువత ఉపాధికి గ్యారెంటీ లేని పరిస్థితి దాపురించిందని వ్యాఖ్యానించారు. రైతుల ఆదాయాలు రెట్టింపు చేస్తామన్న హామీ ఒట్టి మాటగా మిగిలిందన్నారు. గత పదేళ్లుగా రూపాయి విలువ పతనమవుతూ వస్తోందని... ఇప్పుడు ఆ పతనం పరాకాష్ఠకు చేరిందని అన్నారు. ఈ పరిస్థితుల్లో ఇరాన్ - ఇజ్రాయిల్ యుద్ధాన్ని సాకుగా చూపి పెట్రోల్, డీజిల్ రేట్లను పెంచడం సామాన్యుల నడ్డి విరచడమే అంటూ మిగతా2లో...

### జూన్ 25 నుంచి
# సర్ ప్రక్రియ

- ఇంటింటికి వెళ్లి బిఎల్‌వోల పరిశీలన
- సీఈవో సుదర్శన్ రెడ్డి వెల్లడి



**హైదరాబాద్,మే 16 :**దేశ వ్యాప్తంగా సర్ పక్రియ ప్రారంభమైందని.. తెలంగాణలో జూన్ 25 నుంచి ఈ పక్రియ మొదలవుతుందని సీఈవో సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఇంటింటికీ వెళ్లి బీఎల్‌వో లు ప్రత్యేక సర్వే చేస్తారని అన్నారు. ప్రతి ఓటరుకూ ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ చేస్తారని.. ప్రతి ఇంటినీ కనీసం మూడు సార్లు బీఎల్‌వో సందర్శిస్తారని చెప్పారు. కొత్త ఓటర్ల వివరాలను ఫారం-6లో ప్రత్యేకంగా నమోదు చేస్తారన్నారు. వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లోనూ ఎన్యుమరేషన్ అవకాశం ఉందని తెలిపారు. హెల్ప్‌లైన్ 1950తో పాటు కాల్ యువర్ బిలెన్‌వో సదుపాయం కల్పించినట్లు చెప్పారు. ఎన్యుమరేషన్ దశలో ఫారం తప్ప అదనపు పత్రాలు అవసరం లేదని సీఈవో తెలిపారు. ఫారం ఇచ్చిన వారందరి పేర్లు డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాలో చేర్చుతారని, ఫారం ఇవ్వని ఓటర్ల జాబితా బూత్ వారీగా ప్రదర్శిస్తారని తెలిపారు. డ్రాఫ్ట్ రోల్స్ తర్వాత మిగతా2లో...



### నెదర్లాండ్స్ పర్యటనలో
## ప్రధాని మోడీ

- మోడీకి ప్రవాసభారతీయులు ఘన స్వాగతం
- సెమీ కండక్టర్ల విషయలంఓ భారత్ దూసుకెళ్తోందని వెల్లడి
- యూనికార్న్ సంస్థలు వందకు చేరాయని ప్రకటన
- మన సంస్కృతీసంప్రదాయాలు చిరస్మరణీయమని కితాబు

**న్యూఢిల్లీ,మే 16 :**సెమీకండక్టర్ల విషయం లో భారత్ కీలక ముందడుగు వేసిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. భారతదేశం అభివృద్ధిలో దూసుకెళ్తోందని నరేంద్ర మోదీ అన్నారు. మిగతా2లో...

## నీట్ పేపర్ లీక్ వ్యవహారం.. ధర్మేంద్ర ప్రధాన్‌ను తొలగించండి

- మోడీని డిమాండ్ చేసిన రాహుల్



**న్యూఢిల్లీ,మే 16:** సంచలనం సృష్టించిన 'నీట్' ప్రశ్నాపత్రం లీక్‌కు సంబంధించి కేంద్రంపై లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ శనివారంనాడు విమర్శలు కొనసాగించారు. తక్షణం కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్ట్ పెట్టారు. మిగతా2లో...

## 20న రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ షాపులు బంద్

- ఆన్‌లైన్ మెడికల్ దందాకు వ్యతిరేకంగా నిర్ణయం




**విజయవాడ,మే 16:** మే 20న రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ షాపులు బంద్ కానున్నాయి. కేంద్ర ప్రభుత్వం నిర్ణయానికి వ్యతిరేకంగా బందుకు డ్రగ్స్ కంట్రోల్ ఆఫీసర్స్ ఇండియా వెల్ఫేర్ అసోసియేషన్ పిలుపునిచ్చింది.. కోవిడ్ సమయంలో వచ్చిన ఆదే శాలను అడ్డంగా పెట్టుకుని అక్రమ దందా జరుగు తుందని ఆరోపించింది. ఆన్‌లైన్ బిజినెస్ లో నకిలీ మందులతో పాటు ప్రమా దకరమైన మం దులు సరఫ రా అవుతున్నాయని అసోసి యేష న్ పేర్కొన్నది.. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ఆన్ లైన్ సేవలకు ఫుల్ స్టాప్ పెట్టాలని అసోసి యేషన్ డిమాండ్ చేస్తోంది. మిగతా2లో...




## బుల్లెట్ బండి ఎక్కిన చంద్రబాబు

2లో

## మహిళల ఆర్థిక స్వావలంబనకు తోడ్పాటు

- నమ్మకమైన బ్యాంక్‌గా స్త్రీనిధి ఎదగాలి: మంత్రి సీతక్క సూచన



**హైదరాబాద్,మే 16 :** ఉద్యోగులు హక్కులతో పాటు విధులు కూడా గుర్తుంచుకోవాలని మంత్రి సీతక్క సూచించారు. స్త్రీనిధి సంస్థను అందరం కాపాడుకోవాల న్నారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు స్త్రీనిధి తోడ్పాటు అందిస్తోందని వెల్లడించారు. మైక్రో ఫైనాన్స్ బాధల నుంచి మహిళలకు విముక్తి కోసం స్త్రీనిధి ఏర్పాటయిందని తెలిపారు. ఇప్పటివరకు రూ.24 వేల కోట్ల రుణాలు పంపిణీ చేసిన స్త్రీనిధి అని చెప్పారు. 32 లక్షల మహిళలకు రుణాలు అందించిందని స్పష్టం చేశారు. తెలంగాణ మహిళలకు నమ్మకమైన బ్యాంక్‌గా స్త్రీనిధి మిగతా2లో...

## నా వ్యాఖ్యలను వక్రీకరించారు.. భారత యువతను చూసి గర్విస్తున్నా : సీజేఐ సూర్యకాంత్

వివరాలు 2లో

# మహిళల ఆర్థిక స్వావలంబనకు తోడ్పాటు

(మొదటి పేజీ తరువాయి)

ఎదగాలన్నారు. ఇతర రాష్ట్రాలు కూడా తెలంగాణ స్త్రీనిధి మోడల్‌ను అనుసరిస్తున్నాయని.. మహిళల ఆర్థిక స్వావలంబనకు తోడ్పడుతున్న స్త్రీ నిధి బ్యాంక్‌పై కొందరు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. తప్పుడు ఆరోపణలు వస్తే వెంటనే వెరిఫై చేసి చర్యలు తీసుకుంటున్నామన్నారు. అప్పుడు ఆరోపణలతో సంస్థ ప్రతిష్ట దెబ్బతినకూడదని మంత్రి వివరించారు. మహిళల అభివృద్ధే సమాజ అభివృద్ధికి పునాది అని చెప్పారు.

చిన్న వ్యాపారాలు, గృహాధారిత ఉపాధికి ప్రభుత్వం ప్రోత్సాహం అందించింది. ఆదివాసీ మహిళల ఉత్పత్తులకు మార్కెటింగ్ అవకాశాలు కల్పిస్తున్నాం. స్త్రీనిధి మహిళల కోసం మహిళల ఆధ్వర్యంలో నడిచే సంస్థ. స్త్రీనిధిని కాపాడుకోవాలి. ఉద్యోగ అనుకూల ప్రభుత్వం మా ప్రభుత్వం. స్త్రీ నిధి ఏర్పాటులో, దాన్ని విజయవంతం చేయడంలో కృషిచేసిన విద్యాసాగర్ రెడ్డికి అభినందనలు. నూతన నాయకత్వంలో ఈ సంస్థ మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షిస్తున్నానని మంత్రి సీతక్క వెల్లడించారు.

# జూన్ 25 నుంచి సర్ ప్రక్రియ

(మొదటి పేజీ తరువాయి)



అభ్యంతరాలను స్వీకరిస్తామని చెప్పారు. పుట్టిన తేదీ ఆధారంగా పత్రాల సమర్పణకు నిబంధనలు వర్తిస్తాయన్నారు. 1987 జూలై 1కు ముందు పుట్టిన వారికి ఒకే పత్రం సరిపోతుందని.. 1987 - 2004 మధ్య పుట్టిన వారికి తల్లిదండ్రుల వివరాలు కూడా తప్పనిసరి అని చెప్పారు.

2004 తర్వాత జన్మించిన వారికి తల్లిదండ్రుల పత్రాలు తప్పనిసరన్నారు. 200 2లో రాష్ట్రంలో సర్ చేశారని సీఈవో తెలిపారు. 18 సం.రాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు ఉండా లన్నదే ఎస్ఐఆర్ ఉద్దేశమన్నారు. రాష్ట్రంలో 3.45 కోట్ల ఓటర్లు, 35 వేల పోలింగ్ స్టేషన్లు ఉన్నాయ న్నా రు. పొలిటికల్ పార్టీలకు కూడా దీనిపై సమావేశం ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఎన్యుమరేషన్ తర్వాత డ్రాఫ్ట్ విడుదల చేస్తామని.. అందులో చూసుకొని ఓటర్లు మార్పు, చేర్పులు చేసుకోవచ్చని సీఈవో సుదర్శన్ రెడ్డి వెల్లడించారు.

జూన్ 25 నుంచి జూలై 24 వరకు ఇంటింటి సర్వే, జూలై 31న డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా విడుదల ఉంటుందని అన్నారు. జూలై 31 నుంచి ఆగస్టు 30 వరకు అభ్యంతరాల స్వీకరణ ఉంటుంది. అక్టోబర్ 1న తుది ఓటర్ల జాబితా విడుదల విడుదల చేస్తారు.

# నెదర్లాండ్స్ పర్యటనలో ప్రధాని మోడీ

(మొదటి పేజీ తరువాయి)

డిజిటల్ చెల్లింపుల్లో ప్రపంచంలోనే భారత్ అగ్రస్థానంలో ఉందని చెప్పారు. దేశంలో ప్రస్తుతం నెలకు 20 బిలియన్ డాలర్ల డిజిటల్ ట్రాన్సాక్షన్లు జరుగుతున్నాయని తెలిపారు. భారత్‌లో ఒకప్పుడు కేవలం 4 యూనికార్న్ సంస్థలే ఉండేవని.. ప్రస్తుతం అవి 100కు చేరాయన్నారు. సెమీకండక్టర్ల అంశంలోనూ భారత్ ముందడుగు వేసిందని.. ఆ దిశగా పనులు కూడా జరుగుతున్నాయని పేర్కొన్నారు. నెదర్లాండ్స్ పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ.. ది హేగ్ నగరంలో ప్రవాస భారతీయులను కలిశారు. వారితో మాటామంతీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ఐలపై ప్రశంసలు కురిపించారు. లక్ష్యాలను అధిగమించి వారు పని చేస్తున్నారని కొనియాడారు. సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రధానికి ఘనస్వాగతం లభించింది. ప్రవాస భారతీయులతో కరచాలనం, మాటామంతీ నిర్వహించారు. నెదర్లాండ్స్ నాయకత్వంతో ఎప్పుడు మాట్లాడినా ప్రవాస భారతీయులను ఎంతో ప్రశంసించేవారని ప్రధాని గుర్తు చేసుకున్నారు. హేగ్ నగరం భారతీయ స్నేహానికి సజీవ చిహ్నంగా మారిందన్నారు. కాలం మారినా.. భారతీయ సంస్కృతి మారలేదని కొనియాడారు. ఈ సందర్భంగా ఈయూ దేశాలనుద్దేశించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. డిజిటల్ చెల్లింపుల్లో భారత్ అగ్రస్థానంలో ఉంది. నెలకు 20 బిలియన్ డాలర్ల విలువైన డిజిటల్ చెల్లింపులు జరుగుతున్నాయి. భారత్‌లో ఒకప్పుడు కేవలం 4 యూనికార్న్ సంస్థలే ఉండేవి. ఇప్పుడు 100కిపైగా ఉన్నాయి. భారత్‌లో సెమీ కండక్టర్ ప్లాంట్ల పనులు జరుగుతున్నాయి. మేడిన్ ఇండియా చిప్‌లు తయారవు తున్నాయి. ఏఐ సమ్మిట్, జీ20 సమావేశాలను విజయవంతంగా నిర్వహించగలిగాం. భారత్‌లో 90 కోట్ల మంది ఓటర్లుగా నమోదయ్యారు. 2024 లోక్ సభ ఎన్నికల్లో 64 కోట్ల మంది ఓటు వేశారు.

ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ.. 'ఇంతటి ప్రేమ, ఉత్సాహాన్ని చూసి నెదర్లాండ్స్‌లో ఉన్నానన్న సంగతి ఒక్క క్షణం మర్చిపోయాను. భారతదేశంలోనే ఓ ఉత్సవానికి హాజరైనట్లు అనిపించింది. భారత స్నేహానికి ది హేగ్ సజీవ చిహ్నంగా మారిందని అనిపి స్తోంది. నేను నెదర్లాండ్స్ నాయకత్వంతో మాట్లాడిన ప్రతిసారీ వారు ప్రవాస భారతీయులను ప్రశంసిస్తూనే ఉంటారు. నెదర్లాండ్స్ సమాజానికి, ఆర్థిక వ్యవస్థకు మీరు చేసిన సేవకు ప్రతి భారతీయుడు గర్వపడుతు న్నాడు. మీ పూర్వీకులు ఇక్కడికి వచ్చినప్పుడు ఎన్నో విషయాలను వదిలేశారు. కానీ కొన్ని విషయాలు ఎల్లప్పుడూ వారితోనే ఉండిపోయాయి. భారతదేశ మట్టి పరిమళం, పండుగల జ్ఞాపకాలు, భక్తి గీతాల రాగాలు, పూర్వీకులు అందించిన విలువలు వారితోనే ఉన్నాయి. కాలక్రమేణా ఎన్నో సంస్కృతులు కనుమరుగ య్యాయనే వాస్తవానికి మానవ చరిత్రే సాక్ష్యం. కానీ భారతదేశ విభిన్న సంస్కృతి ఇప్పటికీ మన ప్రజల హృదయాల్లో బలంగా ఉంది. తరాలు మారాయి, దేశాలు మారాయి, పరిసరాలు మారాయి, కానీ కుటుంబ విలువలు, మనం ఒక సమూహానికి చెందినవా రమనే భావన ఎన్నడూ మారలేదు. సరిగ్గా 12 ఏళ్ల క్రితం ఇదే రోజున, 2014 మే 16న లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. దశాబ్దాల తర్వాత భారత దేశంలో సంపూర్ణ మెజారిటీతో స్థిరమైన ప్రభుత్వం ఏర్పడింది. అప్పటి నుంచి కోట్లాది మంది భారతీయుల నమ్మకం నన్ను ఆగనివ్వదు, అలసిపోనివ్వదు' అని చెప్పుకొచ్చారు.

# 20న రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ షాపులు బంద్

(మొదటి పేజీ తరువాయి)

కంపెనీలకు వ్యతిరేకంగా ఈ సమ్మె జరుగుతోంది. సరైన పరీక్షలు చేయకుండానే ఆన్‌లైన్ ఎలాట్‌ఫామ్‌లలో మందులు అమ్ముతున్నారని, ఇది రోగుల భద్రతకు పెద్ద ముప్పుగా పరిణమించవచ్చని ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ చెబుతోంది. అనేక ఈ-ఫార్మసీ వెబ్‌సైట్లు సరైన వైద్య ధృవీకరణ లేకుండా మందులను పంపిణీ చేస్తున్నాయని ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్ ఆరోపిస్తున్నాయి. పాత ప్రిస్క్రిప్షన్‌లను తరచుగా తిరిగి వాడుతున్నారు, ఇప్పుడు, ఏఐ సాంకేతికతతో, మందులను కొనుగోలు చేయడానికి నకిలీ ప్రిస్క్రిప్షన్‌లను సృష్టించవచ్చు. ఇది యాంటీబయాటిక్‌ల దుర్వినియోగం, వ్యసనపరులైన మందుల దుర్వినియోగంలో వేగవంతమైన పెరుగుదలకు దారితీయవచ్చు, ఇది భవిష్యత్తులో తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు కారణం కావచ్చు. అంతేకాకుండా, ఆన్‌లైన్ ఎలాట్‌ఫారమ్‌లలో మందులను భారీ తగ్గింపులకు అమ్మడం చిన్న దుకాణదారుల వ్యాపారాలను తీవ్రంగా దెబ్బతీస్తోంది. స్థానిక వైద్య దుకాణాలపై ప్రజలు ఆధారపడే గ్రామాలు, చిన్న పట్టణాలలో ఈ సమస్య మరింత తీవ్రమయ్యే అవకాశం ఉంది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే, అనేక చిన్న మందుల దుకాణాలు మూతపడవచ్చని, దీనివల్ల మందుల లభ్యతపై ప్రభావం పడుతుందని ఏఐఓసీడీ పేర్కొంది.

# బుల్లెట్ బండి ఎక్కిన చంద్రబాబు




**శ్రీకాకుళం,మే 16 :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీకాకుళం జిల్లా నర్సన్నపేటలో పర్యటించారు. 'స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజావేదిక సమీపంలోని స్టాళ్లను సీఎం చంద్రబాబు పరిశీలించారు. ఐటీడీఏ ఆధ్వర్యంలో 'స్వర ఆర్ట్ గ్యాలరీ'లో గిరిజనులు ప్రత్యేకంగా రూపొందించిన ఓవర్‌కోట్‌ను ఆయన కొనుగోలు చేసి ధరించారు. అనంతరం శ్రీకాకుళం జిల్లాలో పోలీసులు ఏర్పాటు చేసిన 'హెల్మెట్ బ్యాంక్'ను సందర్శించారు. పోలీసులను అభినందించిన సీఎం హెల్మెట్ ధరించి బుల్లెట్ వాహనం ఎక్కారు. ఆయన వెంట కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, ఏపీ మంత్రి అచ్చెన్నాయుడు, అధికారులు ఉన్నారు.

# నా వ్యాఖ్యలను వక్రీకరించారు.. భారత యువతను చూసి గర్విస్తున్నా : సీజేఐ సూర్యకాంత్



**న్యూఢిల్లీ,మే 16 :** కొందరిని తాను పరాన్నజీవులుగాలేదా బొద్దింకలుగా పోల్చిన వివాదంపై భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ స్పందించారు. ఒక కేసు విచారణ సందర్భంగా తాను మౌఖికంగా చేసిన వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకున్నారని చెప్పారు. నకిలీ సర్టిఫికెట్‌లు, బోగస్ డిగ్రీలతో మీడియాలోకి, న్యాయవ్యవస్థలోకి, ఇతర వృత్తుల్లోకి ప్రవేశించేవారిని ఉద్దేశిస్తూ తాను ఈ వ్యాఖ్యలు చేశానని అన్నారు. అలాంటి వారే మీడియా (వీవఌఖు), సోషల్ మీడియాతోపాటు ఇతర రంగాల్లోకి చొరబడ్డారని అన్నానని చెప్పారు. అలాంటి వారినే తాను పరాన్నజీవులుగా పేర్కొన్నట్లు తెలిపారు.కానీ మీడియాలో కొందరు తన వ్యాఖ్యలను వక్రీకరించారని ఆవేదన సీజేఐ ఆవేదన వ్యక్తంచేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. భారతీయ యువతపట్ల తాను ఎంతో గర్వపడుతున్నానని పేర్కొన్నారు. శుక్రవారం ఓ కేసు విచారణ సందర్భంగా మౌఖికంగా చేసిన వ్యాఖ్యలను మీడియాలోని ఒక వర్గం వక్రీకరించిన తీరును చదివి తాను ఆవేదన చెందానని చెప్పారు. మన దేశ యువతను విమర్శించానని చెప్పడం పూర్తిగా నిరాధారమని అన్నారు. మన దేశ యువతను చూసి తాను ఎంతో గర్వపడుతున్నానని పేర్కొన్నారు. తనపట్ల భారత యువతకు గౌరవ మర్యాదలు ఉన్నాయని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదని అన్నారు. యువతను దేశాభివృద్ధికి మూలస్తంభాలుగానే చూస్తానని సూర్యకాంత్ తెలిపారు.

# పోలీసులకు లొంగిపోయిన భగీరథ

(మొదటి పేజీ తరువాయి)

అప్పగించినట్లు ఆయన తెలిపారు. చట్టం ముందు అందరూ సమానమే.. చట్టానికి అందరూ లోబడి ఉండాల్సిందే అని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ..'నా కుమారుడు భగీరథ్‌పై పోక్సో కేసు ఆరోపణలు వచ్చాయి. చట్టాలపై ఉన్న గౌరవంతో అడ్వకేట్ల ద్వారా పోలీసుల విచారణకు అప్పగించాను. నేను ఇంతకు ముందే చెప్పా.. చట్టం ముందు నా బిడ్డ అయినా, సామాన్యుడైనా సమానమే. అందరం చట్టాలకి లోబడి ఉండాల్సిందే. మా అబ్బాయి ఏ తప్పు చేయలేదని పదేపదే చెబుతున్నాడు. వాస్తవానికి ఫిర్యాదు రాగానే స్టేషన్‌లో అప్పగిద్దామని అనుకున్నా. లాయర్లను సంప్రదించి మా వద్ద ఉన్న ఆధారాలను నా కుమారుడు వారి ముందుంచాడు. వాటిని చూసి కేసు కొట్టేస్తారని.. బెయిల్ తప్పకుండా వస్తుందని లాయర్లు చెప్పారు. అందుకే కొంత జాప్యం జరిగింది. ఈరోజు కూడా బెయిల్ వస్తుందనే లాయర్లు చెబుతున్నారు. అయితే ఇంకా జాప్యం చేయడం సరికాదని అనుకున్నా. ఆ ఉద్దేశంతో మా అబ్బాయిని తీసుకొచ్చి లాయర్ల ద్వారా విచారణ కోసం అప్పగించాను. న్యాయ వ్యవస్థపై సంపూర్ణమైన నమ్మకం ఉంది. సోమవారం నాడు కోర్టు ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉన్నప్పటికీ.. న్యాయ వ్యవస్థపై ఉన్న గౌరవంతో ఇంకా ఆలస్యం కావొద్దని విచారణకు అప్పగించా' అని తెలిపారు. అయితే పోలీసుల కథనం మరోలా ఉంది. నార్సింగ్ పోలీస్ అకాడమీ సమీపంలో భగీరథను అదుపులోకి తీసుకున్నామని చెబుతున్నారు. అక్కడి నుంచి అతడిని పేటబషీరాబాద్ స్టేషన్‌కు తరలించామని డిసిపి రమేశ్ రెడ్డి వెల్లడించారు.

# ఐసిసి టెర్రరిస్ట్ అబూ బిలాల్ అల్ మినుకీ హతం

**వాషింగ్టన్,మే 16:** ఉగ్రసంస్థ ఐసిస్‌కు చెందిన మరో మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్టును మట్టుపెట్టామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా ప్రకటించారు. నైజీరియా దళాలతో కలిసి అమెరికా దళాలు ఐసిస్ టెర్రరిస్టు అబూ బిలాల్ అల్ మినుకీని అంతం చేశాయని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఐసిస్ కార్యకలాపాలను పర్యవేక్షించే అతడు సంస్థలో నెం.2 నాయకుడిగా ఉండేవాడని ట్రంప్ చెప్పారు.ఆఫ్రికాలో దాక్కుంటే తనను ఎవరు ఏమీ చేయలేరని అతడు భావించాడని అన్నారు. కానీ అతడి సమాచారం తమకు నిత్యం అందుతూనే ఉందన్న విషయాన్ని మాత్రం పసిగట్టలేకపోయాడని ఎద్దేవా చేశారు. ఆఫ్రికా ప్రజలకు అతడి పీడ విరగడయ్యిందని కూడా ట్రంప్ వ్యాఖ్యానించారు. అతడి ఉగ్రనీడ తొలగిపోయిందని చెప్పారు. అబూ బిలాల్ అంతంతో ఐసిస్ గ్లోబల్ కార్యకలాపాలకు కూడా పెద్ద దెబ్బతగిలిందని చెప్పారు. ఈ మిషన్‌లో అమెరికా దళాలకు సహకరించిన నైజీరియా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. అమెరికా, నైజీరియా సంయుక్తంగా ఈ ఆపరేషన్ నిర్వహించాయి. అతడి మృతితో ప్రపంచవ్యాప్తంగా ఐసిస్ కార్యకలాపాలు మరింత బలహీనమవుతాయని ట్రూత్‌లో ట్రంప్ పోస్టు పెట్టారు. నా ఆదేశాల మేరకు అమెరికా బలగాలు, నైజీరియా భద్రతా బలగాలు ఐసిస్ అగ్ర కమాండర్ అబు-బిలాల్ అల్-మినూకిని మట్టుబెట్టాయి. ఐసిస్‌లో రెండో అత్యున్నత హోదాలో ఉన్న మినూకి ఆఫ్రికాలో దాక్కోగలనని భావించాడు. కానీ మా గూఢచార వర్గాలు అక్కడా ఉన్నాయనే విషయం తెలుసుకోలేక పోయాడు. ఇక అతడు ఆఫ్రికా ప్రజలను భయభ్రాంతులకు గురిచేయలేడు. అమెరికన్లు లక్ష్యంగా ఆపరేషన్లకు ప్లాన్ చేయడంలో సహకరించలేడు. అమెరికాతో కలిసి పనిచేసిన నైజీరియా ప్రభుత్వానికి థాంక్స్' అని ట్రంప్ రాసుకొచ్చారు. నైజీరియాలో జన్మించిన మినూకి ఇస్లామిక్ స్టేట్ వెస్ట్ ఆఫ్రికా ప్రావిన్స్ సీనియర్ కమాండర్. ఇస్లామిక్ స్టేట్ తరఫున టెర్రర్ సెల్స్‌కు సూచనలు ఇవ్వడం, అంతర్జాతీయ నిధులను దారి మళ్లించడం వంటి కార్యకలాపాల్లో పాల్గొనేవాడు. ఆ ఆరోపణలతో 2023లో అమెరికా అతడిని ఉగ్రవాదిగా గుర్తించింది.

# నీట్ పేపర్ లీక్ వ్యవహారం ధర్మేంద్ర ప్రధాన్‌ను తొలగించండి

(మొదటి పేజీ తరువాయి)

ప్రశ్నాపత్రాల లీకేజీతో 22 లక్షల మంది నీట్ విద్యార్థులు నష్టపోయారని, అయినప్పటికీ ప్రధాని దీనిపై పెదవి విప్పడం లేదని విమర్శించారు. ధర్మేంద్ర ప్రధాన్‌ను తక్షణం తొలగిస్తారా? స్వయంగా ప్రధానమంత్రే ఇందుకు బాధ్యత వహిస్తారా? అని ప్రశ్నించారు. 'మోదీ జీ... ధర్మేంద్ర ప్రధాన్‌ను ఇప్పుడే తొలగించండి' అని ఆ ట్వీట్‌లో రాహుల్ పేర్కొన్నారు. వైద్యకళాశాలల్లో అడ్మిషన్ల కోసం మే 3న నిర్వహించిన నేషనల్ ఎలిజిబిలిటీ-కమ్-ఎంట్రన్స్ పరీక్షలో అవకతవకలు వెలుగుచూడటంతో దీనిని రద్దు చేశారు. దీంతో దేశంలోని నలుమూలల నుంచి విమర్శలు వెల్లువెత్తాయి. జూన్ 21 తిరిగి పరీక్షలు నిర్వహిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. దీనిపై రాహుల్ విమర్శలు గుప్పిస్తూ, నీట్ పరీక్షల కోసం రెండేళ్ల పాటు 22 లక్షల మంది విద్యార్థులు రేయింబవళ్లూ కష్టపడ్డారని, వారి కఠోర శ్రమ బూడిదలో పోసిన పన్నీరయిందని అన్నారు. పరీక్షలకు రెండ్రోజుల ముందే నీట్ పేపర్ వాట్సాప్‌లో డిస్ట్రిబ్యూట్ అయిన విషయం యావద్దేశానికి తెలుసునని చెప్పారు. దీనితో తనకెలాంటి సంబంధం లేదని ధర్మేంద్ర ప్రధాన్ చెబుతున్నారని అన్నారు.

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక

(మొదటి పేజీ తరువాయి)

కలసి శనివారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువతలో క్రీడా స్ఫూర్తి, దేహదారుఢ్యం, సామాజిక చైతన్యం, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకై ఈ కార్యక్రమాలను చేపట్టినట్టు తెలిపారు. అదేవిధంగా పర్యాటక ప్రాంతాలపై ప్రజల్లో పెద్ద ఎత్తున చైతన్యం కల్పించాలని, పర్యాటక ప్రాంతాలను ప్రజలు సందర్శించేలా తగు చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రధానంగా స్పోర్ట్స్ కార్యక్రమాలను రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలో నిర్వహించాలన్నారు. ప్రతీ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు, యువజన సంఘాలను భాగస్వామ్యం చేయాల న్నారు. 18న నిర్వహించే 'ఫిట్- తెలంగాణా థీమ్ తో రాష్ట్ర , జిల్లా కేంద్రాలలో 5ఐ రన్, అదే విధంగా అన్ని మండల కేంద్రాలలో వ్యాకథాన్, యోగ తదితర కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. తెలంగాణలో పర్యాటక రంగానికి ఉన్న అపారమైన అవకాశాలను ప్రపంచానికి చాటి చెప్పేందుకు ఈ వారోత్సవాలు దోహదపడతాయని, దీనిలో భాగంగా ఈ వారం రోజులు రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని అన్ని మ్యూజియంలలో ఉచిత ప్రవేశం కల్పించనున్నట్టు వెల్లడించారు. అదేవిధంగా జిల్లాల్లో కొనసాగుతున్న ధాన్యం కొనుగోళ్లపై కూడా జిల్లా కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. గౌరవ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ధాన్యం కొనుగోళ్లలో ఎక్కడ జాప్యం లేకుండా, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.

# పెట్రో ధరల పెంపు.. ప్రజల నెత్తిన పిడుగు

(మొదటి పేజీ తరువాయి)

విరుచుకుపడ్డారు. ప్రపంచంలో భారత్‌ను మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిపామని ఘనంగా ప్రకటించుకుంటున్న మోదీ ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని ఎలా సమర్థించుకుంటుందని రేవంత్ ప్రశ్నించారు. ఇటీవల జరిగిన నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంత ఎన్నికలకు ముందు మోదీ ప్రభుత్వం 'పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెంచం' అని పదే పదే ప్రకటించిందని గుర్తుచేశారు. ఫలితాలు వచ్చి పది రోజులు కూడా గడవకముందే రూ.3 కు పైగా ధరలు పెంచడం ప్రజల నమ్మకాన్ని వంచించడమే అని అన్నారు. కేవలం ఓట్ల కోసం, ఎన్నికల్లో విజయం కోసం మోదీ అబద్దాలు చెబుతారని ప్రజలు భావిస్తున్నారని... ఇది విశ్వాస ఘాతుకం అవుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోలు, డీజిల్ ధరలను తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ రేవంత్ రెడ్డి ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

**రాయికల్; మే 16 (ప్రజావాణి):** ప్రభుత్వ పాఠశాలల్లోనే శిక్షణ పొందిన అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో ఒత్తిడి లేని నాణ్యమైన విద్య అందుతుందని ఆలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు భీమనాతి లక్ష్మయ్య అన్నారు. శనివారం రాయికల్ మండలం వీరాపూర్ గ్రామంలో విద్యా వారోత్సవాలు బడిబాట కార్యక్రమంలో భాగంగా నల్లగుట్ట వద్ద పనులు చేస్తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీల వద్దకు వెళ్లి తమ పిల్లలను ఆలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అర్హత, అనుభవం కలిగిన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్య బోధన ఉచితంగా



అందిస్తున్నామని, పాఠశాలలో మెరుగైన మౌలిక వసతులు ఉన్నామని, మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ లు విద్యా కానుకల ద్వారా విద్యార్థులకు ఎలాంటి ఆర్థిక భారం లేకుండా ఆంగ్ల మాధ్యమంలో విద్య అందుతుందన్నారు. ప్రాథమిక విద్య నుండే నైతిక విలువలు, సృజనాత్మకత మరియు ఆంగ్ల మధ్యమ బోధనపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ మాజీ చైర్మన్ నల్లాల శేఖర్, ఉపాధ్యాయులు కురిమిళ్ళ నరేష్, నాయకులు దిండిగాల రామస్వామి గౌడ్, ఫీల్డ్ అసిస్టెంట్ కనికరపు లక్ష్మణ్, మేట్లు, ఉపాధిహామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం ప్రాజెక్టు మూడో రోజుకు చేరిన శ్రీశైలం నిరుపేదల పోరాటం అధికారులు మొద్దు నిద్ర వీడకపోతే గ్రామ ప్రజలందరినీ కలుపుకొని 'మహా నిరసన'గా మారుస్తాం: CPI సహాయ కార్యదర్శి పి. బాల నరసింహులు, సీనియర్ నాయకుడు ఓబులయ్య తీవ్ర హెచ్చరిక

**నంద్యాల జిల్లా శ్రీశైలం ప్రాజెక్టు సుండి పెంట మే 16 (ప్రజావాణి ):** శ్రీశైలం ప్రాజెక్టు కాలనీలో దశాబ్దాలుగా నివసిస్తున్న నిరుపేదలకు రెవెన్యూ అధికారులు నోటీసులు జారీ చేయడంపై స్థానికుల్లో ఆగ్రహావేశాలు కట్టలు తెంచుకుంటున్నాయి. అధికారుల ఏకపక్ష వేధింపులకు వ్యతిరేకంగా CPI, AITUC ఆధ్వర్యంలో కాలనీ నివాసులు చేపట్టిన నిరసన కార్యక్రమాలు శనివారం నాటికి మూడవ రోజుకు చేరుకున్నాయి. పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తాం -- AITUC సిపిఐ నాయకుల ప్రజల నుంచి ఇంత తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నా, రెవెన్యూ అధికారులు మాత్రం ఇంకా మొద్దు నిద్ర వీడకుండా కాలనీ వాసులకు నోటీసులు జారీ చేస్తూనే ఉండటంపై నాయకులు నిప్పులు చెరిగారు నేడు మూడవ రోజు నిరసన కార్యక్రమానికి సిపిఐ సహాయ కార్యదర్శిపి. బాల నరసింహులు, సీనియర్ నాయకుడు డి. ఓబులయ్య గార్లు స్వయంగా ముందుండి నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూలి..కాలనీ ప్రజల ఆగ్రహం కట్టలు తెంచుకోకముందే అధికారులు తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించాలి. ప్రజల్లో ఇంత వ్యతిరేకత వస్తున్నా అధికారుల్లో ఇంకా చలనం రాకపోవడం దారుణం. అధికారులు ఇలాగే మొండిగా వ్యవహరిస్తే.. ఈ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తాం. శ్రీశైలం పరిధిలోని గ్రామ ప్రజలందరినీ ఏకం చేసి, కలుపుకొని ఈ నిరసనను 'మహా నిరసన'గా మారుస్తాం. పేద ప్రజల ఇళ్లను




ఖాళీ చేయించే ప్రయత్నాలను ఏమాత్రం సహించేది లేదు" అని అధికారులను తీవ్రస్థాయిలో హెచ్చరించారు.

ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి చొరవ తీసుకోవాలి

ఇదే సందర్భంలో నాయకులు మాట్లాడుతూ, నిరుపేదల ప్రాణసంకటంగా మారిన ఈ సమస్యపై గౌరవ శ్రీశైలం శాసనసభ్యులు (ఎమ్మెల్యే) బుడ్డా రాజశేఖర్ రెడ్డి తక్షణమే జోక్యం చేసుకోవాలని కోరారు. ప్రజాప్రతినిధిగా ఆయన ప్రజల పక్షాన నిలబడి, ఉన్నతాధికారులతో మాట్లాడి ఈ సమస్యను త్వరితగతిన, శాశ్వతంగా పరిష్కరించేలా చొరవ చూపాలని వారు డిమాండ్ చేశారు. అలాగే శ్రీశైలం మాజీ శాసనసభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డి కూడా స్పందించి. దశాబ్దాలుగా ఇక్కడే నమ్ముకుని జీవిస్తున్న పేద ప్రజలకు అన్యాయం జరగకుండా ప్రజల పక్షాన నిలబడి




పోరాటానికి సిద్ధమవ్వాలని కోరారు

వెనక్కి తగ్గేదే లేదంటున్న బాధితులు: అధికారుల వేధింపులను తిప్పికొట్టేందుకు కాలనీ నివాసస్థులు, బాధితులు ఏకమై ఇప్పటికే తమ వివరణ పత్రాలను సామూహికంగా సిద్ధం చేసుకుని అధికారులకు సమర్పించేందుకు సిద్ధమయ్యారు. దశాబ్దాలుగా నివసిస్తున్న పేదల పొట్ట కొట్టేలా వ్యవహరిస్తే ఊరుకునేది లేదని, అవసరమైతే ఈ ఉద్యమాన్ని రాష్ట్ర స్థాయికి తీసుకెళ్తామని నాయకత్వం స్పష్టం చేసింది. ఈరోజు జరిగిన మూడవ రోజు నిరసన కార్యక్రమంలో CPI సహాయ కార్యదర్శి పి. బాల నరసింహులు, సీనియర్ నాయకుడు డి. ఓబులయ్య గార్లతో మల్లికార్జున పాటు AITUC, CPI ప్రముఖ నాయకులు, కాలనీ నివాసులు, మహిళలు, బాధితులు భారీ సంఖ్యలో పాల్గొని అధికారుల తీరుకు వ్యతిరేకంగా పెద్ద పెట్టున గళమెత్తారు.

# పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై సిపిఐ నిరసన

- ఆటోను తాళ్లతో లాగుతూ కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళన

**బెజ్జంకి, మే 16(ప్రజావాణి ):** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో పెట్రోల్, డీజిల్ ధరల పెంపును నిరసిస్తూ వినూత్న నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆటోను తాళ్లతో లాగుతూ కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా సిపిఐ నాయకులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి బోనగిరి రూపేష్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలను లీటరుకు మూడు రూపాయల మేర పెంచి సామాన్య ప్రజలపై భారాన్ని మోపుతోందన్నారు. బడా కార్పొరేట్ వ్యాపారస్తులకు



అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శించారు. అంతర్జాతీయ స్థాయిలో యుద్ధ వాతావరణం, ఉద్రిక్తతల కారణంగా ముడి చమురు ధరలు పెరుగుతున్నప్పటికీ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పన్నులు, అదనపు భారం విధించడం వల్ల సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. రవాణా రంగం, రైతులు, కార్మికులు ఆర్థికంగా నష్టపోతున్నారని తెలిపారు. దేశంలో సరైన ఆర్థిక విధానాలు లేకపోవడం వల్ల నిత్యావసర ధరలు పెరుగుతున్నాయని, రైతులను ఆదుకోలేని కేంద్ర ప్రభుత్వం పెద్దల ప్రయోజనాలకే పని చేస్తోందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు బోనగిరి మహేందర్, సిపిఐ సహాయ కార్యదర్శి సంగెం మధు, గ్రామ కార్యదర్శి కల్లూరి బాలమల్లు, నాయకులు బోనగిరి శ్రవణ్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి దొంతరవేణి మహేష్, సమయ్య, కరువుల నర్సయ్య, గంగుల బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ హేమలత కుటుంబ సభ్యులను పరామర్శ.. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

**పాలేరు, ప్రజావాణి, మే 16:** ఇటీవల మరణించిన కామ్రేడ్ సిద్దినేని హేమలత కుటుంబ సభ్యులను మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ శనివారం ఖమ్మం రూరల్ మండలం గూడూరుపాడు గ్రామంలో పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కామ్రేడ్ హేమలత మృతి సిపిఐ పార్టీకి, కుటుంబానికి తీరని లోటు ఏర్పడిందని పేర్కొంటూ, కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని ఓదార్పు మాటలు చెప్పారు. ముఖ్యంగా హేమలత పెద్ద కుమారుడు, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సిద్దినేని కర్ణ కుమార్‌ను ప్రత్యేకంగా పరామర్శించి, ఈ క్లిష్ట సమయంలో పార్టీ మరియు ప్రజలు మీ కుటుంబానికి అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ.. హేమలత కుటుంబం మొదటి నుంచే కమ్యూనిస్టు భావాలను అలవర్చుకుని ప్రజా సమస్యలపై పోరాడుతూ సిపిఐ పార్టీ అభివృద్ధికి విశేషంగా కృషి చేసిందన్నారు. గ్రామంలో ప్రజా



ఉద్యమాలు, కార్మికులు, రైతుల సమస్యల పరిష్కారంలో ఈ కుటుంబం ఎప్పుడూ ముందుండేదని గుర్తు చేసుకున్నారు. హేమలత కూడా సామాన్య ప్రజల పట్ల ఎంతో మమకారంతో ఉండేవారని, ఆమె మరణం పార్టీకి మరియు గ్రామ ప్రజలకు తీరని లోటని అన్నారు. అలాగే సిద్దినేని కర్ణ కుమార్ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని కొనియాడారు. ఇలాంటి సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, పార్టీ శ్రేణులు ఎల్లప్పుడూ వారికి అండగా నిలుస్తాయని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, సిపిఐ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని హేమలత చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను కలిసి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, గ్రామ మాజీ సర్పంచ్ బండి ఉపేందర్, పుచ్చకాయల రామారావు, మాధవరావు, సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి బండి సాయి, సిద్దినేని బోసు, సిద్దినేని ఉదయ్ కుమార్, వై. వెంకటనారాయణ, ఎం. నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు అధైర్యపడవద్దు.. ప్రతి గింజను కొనుగోలు చేస్తాం

- ప్రభుత్వ విప్ విజయరామణారావు
- వడ్ల కటింగ్ లేకుండా కొనుగోలు జరుగుతున్న ఏకైక నియోజకవర్గం పెద్దపల్లి
- మక్కల కొనుగోలు వేగవంతం చేయాలి

**మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి మే 16:** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో వరి ధాన్యం మరియు మక్కల కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు సందర్శించారు. కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ వేసవికాలంలో అధిక ఎండలతో పాటు హమాలీల కొరత కూడా ఉన్నప్పటికీ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ఐకేపీ మరియు సింగిల్ విండో సొసైటీల ద్వారా వరి ధాన్యం కొనుగోలు జరుగుతోందని తెలిపారు. ఈ సీజన్‌లో సుమారు నాలుగున్నర లక్షల మెట్రిక్ టన్నుల వరి దిగుబడి వచ్చినట్లు సివిల్ సప్లై అధికారులు అంచనా వేస్తున్నారని చెప్పారు. అధిక ఎండల కారణంగా మిల్లులకు ధాన్యం తరలింపులో కొంత ఆలస్యం జరుగుతున్నప్పటికీ ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ మరియు సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి మే 25వ తేదీ నాటికి



మూడున్నర లక్షల టన్నుల వరి ధాన్యం కొనుగోలు పూర్తి చేసేలా చర్యలు చేపడుతున్నారని వెల్లడించారు. పెద్దపల్లి నియోజకవర్గం లోని 11 కేంద్రాల్లో మొక్కజొన్న కొనుగోళ్లు జరుగుతున్నాయని, మక్కల రైతులు కూడా ఎలాంటి ఆందోళన చెందవద్దని అన్నారు. ప్రతి గింజను కొనుగోలు చేస్తామని భరోసా ఇచ్చారు. రైతులు గన్నీ సంచులు కొనుగోలు చేసినట్లయితే ఒక్కో సంచికి ప్రభుత్వం రూ.21 చొప్పున తిరిగి చెల్లిస్తుందని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వం మొక్కజొన్నకు రూ.2400 మద్దతు ధర అందిస్తోందన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను రైతులు నమ్మవద్దని సూచించారు. ఇతర ప్రాంతాల్లో వరి ధాన్యం కటింగ్ ఉన్నప్పటికీ పెద్దపల్లి నియోజకవర్గంలో కటింగ్ లేకుండా



కొనుగోలు జరుగుతుండటాన్ని ప్రతిపక్షాలు జీర్ణించుకోలేకపోతున్నాయని విమర్శించారు. గత పదేళ్లలో రైతులు కొనుగోలు కేంద్రాల్లో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ప్రస్తుతం అలాంటి పరిస్థితులు లేవన్నారు. ఇప్పటికే సుమారు 60 శాతం వరి ధాన్యం కొనుగోలు పూర్తయ్యిందని, మిగిలిన 40 శాతం కూడా వచ్చే 15 రోజుల్లో పూర్తి చేస్తామని తెలిపారు. వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున రైతులు ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, మార్కెట్ కమిటీ చైర్మన్, మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు రైతులు పాల్గొన్నారు.

# వరి పంటలో రసాయన ఎరువుల వాడకం తగ్గించాలి



**మంథని నియోజక వర్గం, మే 16, ప్రజావాణి:** పెద్దపల్లి జిల్లా మంథని మండలం వెంకటాపూర్ గ్రామంలో "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలాస వ్యవసాయ కళాశాల, జగిత్యాల శాస్త్రవేత్తలు డా. పి. అరుణ్ కుమార్, డా. టి. శ్రావణ్ వరి వంగడాలపై అవగాహన కల్పించారు. నీటి ఆదా, యూరియా వినియోగం తగ్గింపు, అవసరానికి తగ్గట్టే రసాయనాల వాడకం ముఖ్యమని తెలిపారు. పంట అవశేషాలను కాల్చడం వల్ల కార్బన్ డయాక్సైడ్ పెరిగి వాతావరణ కాలుష్యం, ఉష్ణోగ్రతలు పెరుగుతాయని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఈఓ మధుకర్, సర్పంచ్ పోచయ్యతో పాటు రైతులు పాల్గొన్నారు.

## డీజే సిస్టమ్‌లపై ఆంక్షలు రాత్రి 10 గంటల తర్వాత పూర్తిగా నిషేధం -నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు: ఎస్ఐ కమలాకర్

**ప్రజావాణి ప్రతినిధి నక్క సునీల్ కుమార్ మే (16):** కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండల పరిధిలో శబ్ద కాలుష్యాన్ని నియంత్రించేందుకు పోలీసులు కీలక నిర్ణయం తీసుకున్నారు. మండలంలో డీజే సిస్టమ్‌ల వినియోగాన్ని కట్టుదిట్టంగా నియంత్రిస్తున్నట్లు స్థానిక ఎస్ఐ కమలాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలకు శబ్ద కాలుష్యం వల్ల కలుగుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా వివాహాలు, శుభకార్యాలు, ఊరేగింపులు, సామాజిక కార్యక్రమాల సందర్భంగా అధిక శబ్దంతో డీజే సిస్టమ్‌లు వినియోగించడం వల్ల విద్యార్థులు, వృద్ధులు, చిన్నారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో మైక్ బాక్సులు, సౌండ్ సిస్టమ్‌లు వినియోగించాలనుకునే వారు తప్పనిసరిగా సంబంధిత ఎస్‌డీపీఓ కార్యాలయం నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాలని స్పష్టం చేశారు. అదేవిధంగా రాత్రి 10 గంటల తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ లౌడ్‌స్పీకర్లు, భారీ సౌండ్ సిస్టమ్‌లు, డీజే సెట్లు వినియోగించడానికి అనుమతి లేదని తేల్చి చెప్పారు. సుప్రీంకోర్టు ఆదేశాలు, శబ్ద కాలుష్య నియంత్రణ నిబంధనల ప్రకారం ప్రజల ప్రశాంతతకు భంగం కలిగించే చర్యలు చట్టరీత్యా నేరమని గుర్తు చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవడమే కాకుండా, వినియోగిస్తున్న సౌండ్ పరికరాలను స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు. మండల ప్రజలు పోలీసు శాఖకు సహకరించి ప్రశాంత వాతావరణం నెలకొల్పాలని ఎస్ఐ కమలాకర్ విజ్ఞప్తి చేశారు.



# బోయిన్ పేట్ సమస్యలపై మంత్రి శ్రీధర్ బాబుకు వినతి పత్రం అందజేత

- కౌన్సిలర్ పోతరవేని శ్రీలతక్రాంతి



**మంథని నియోజక వర్గం, మే 16, ప్రజావాణి:** శనివారం హైదరాబాద్ లోని మినిస్టర్ కార్యాలయంలో ఐటీ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు ను మంథని మునిసిపాలిటీ ఆరవ వార్డు కౌన్సిలర్ పోతరవేణి శ్రీలత క్రాంతి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆరవ వార్డు బోయిన్ పేట్ లోని వివిధ సమస్యలపై వినతి పత్రం అందజేశారు. సమస్యలపై సానుకూలంగా స్పందించిన మంత్రి శ్రీధర్ బాబుకు కౌన్సిలర్ శ్రీలత క్రాంతి ధన్యవాదాలు తెలియజేశారు.

# బండి భగీరథ ను వెంటనే అరెస్టు చేయాలి

**గరిడేపల్లి ప్రజావాణి మే 16** గరిడేపల్లి మండలంలోని గడ్డిపల్లి గ్రామంలో ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన బండి భగీరథను వెంటనే అరెస్టు చేయాలని నిరసన తెలపడం జరిగింది. ఈ సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా నాయకురాళ్లు రామలింగమ్మ గంగారపు సైదమ్మ లు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడైన బండి భగీరథ మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడి వారం రోజులు అవుతున్న నేటికీ అతన్ని అరెస్టు చేయకపోవడం దుర్మార్గం అని అన్నారు. ఈ చర్యలతో చట్టం ఉన్నవాడికి చుట్టం అనేది తేటతెల్లమవుతుందని ఆమె తెలియజేశారు. ఆర్థిక బలం, అధికార బలం కలిగిన వారు తప్పు చేస్తే ఒక విధానం సామాన్యులు తప్పు చేస్తే మరొక విధానం అవలంబించడం సరైన విధానం కాదని అన్నారు. దీనికి కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ బాధ్యత వహించాల్సిన అవసరం ఉంటుందని కానీతప్పు చేసిన తన కొడుకుని పోలీసులకు అప్పగించకుండా అధికారాన్ని అడ్డం పెట్టుకుని తప్పించుకు తిరుగుతున్నాడని తెలియజేశారు. అత్యాచారానికి గురైన కుటుంబంపై, కుటుంబ సభ్యులపై అనేక వేధింపులకు గురిచేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం గ్రామ నాయకురాళ్లు నాగమణి, సుశీల, వెంకటమ్మ, ఎల్లమ్మ, ఇందిరా, యల్లమ్మ, హసిత, ఎల్లమ్మ, వెంకటమ్మ, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.




# వరి ధాన్యం అన్‌లోడింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలి

- బెజ్జంకి తహసిల్దార్ శ్రీకాంత్



**బెజ్జంకి, మే 16 (ప్రజావాణి):** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని కొనుగోలు కేంద్రాల నుంచి మిల్లులకు తరలించిన వరి ధాన్యం అన్‌లోడింగ్ ప్రక్రియను తహసిల్దార్ శ్రీకాంత్ శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా తోటపల్లిలోని లక్ష్మీ రైస్ మిల్, గుగ్గిళ్లాపూర్‌లోని ఆర్ఆర్‌సీ రైస్ మిల్, తిమ్మాయపల్లి గ్రామంలోని భవాని రైస్ మిల్లులను సందర్శించి, రైతులు ఇబ్బందులు పడకుండా ధాన్యం దిగుమతి పనులను వేగవంతం చేయాలని మిల్లర్ యాజమాన్యాలకు సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిల్వలు పేరుకుపోకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తహసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టైపిస్టు రమేష్, జీపీఏ రజిత తదితరులు పాల్గొన్నారు.

ఆదివారం , మే 17, 2026 | ప్రజావాణి తెలుగు డైలీ



## కోడి రెక్క శౌరి మృతి పట్ల సంతాపం తెలియజేసిన మాజీ సిఎల్పి నేత కుందూరు జానారెడ్డి ఎమ్మెల్సీ శంకర్ నాయక్





**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం మే 16:**మాజీ సీఎల్పీ నేత, మాజీ మంత్రివర్యులు శ్రీ కుందూరు జానారెడ్డి కోడి రెక్క శౌరి మృతి పట్ల సంతాపం తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ కోసం శ్రీ శౌరి చేసిన సేవలు, పార్టీ బలోపేతానికి చేసిన కృషి, వివిధ కార్యక్రమాలను విజయవంతం చేయడంలో చూపిన చొరవ, ఎన్నికలలో పార్టీ విజయానికి నిరంతరం శ్రమించిన తీరు ఎప్పటికీ మరువలేనివని కొనియాడారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీ కోడి రెక్క శౌరి మృతి పట్ల ఎమ్మెల్సీ శ్రీ కేతావత్ శంకర్ నాయక్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. నిజాయితీ, నిక్కచ్చితనంతో ప్రజల మనసులు గెలుచుకున్న నాయకుడిగా శౌరి ప్రత్యేక గుర్తింపు ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శంకర్ నాయక్ వారి పార్థివ దేహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో తుంగపాడు సర్పంచ్ బెడుదురి వెంకట రెడ్డి , మాజీ ఎంపిటిసి సభ్యులు అనిల్ ఆశీర్వాదం , కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. శౌరి గారి మరణం కాంగ్రెస్ పార్టీకి, ప్రజలకు తీరని లోటని నాయకులు పేర్కొన్నారు. భగవంతుడు వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని ప్రార్థించారు.

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు .కోడిరెక్క శౌరి పార్థివా దేహానికి పూల మాల తో నివాళర్పించినా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు



**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం మే 16:**ఈరోజు మిర్యాలగూడ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు . కోడిరెక్క శౌరి మరణించినందున వారి పార్థివా దేహానికి పూల మాల తో నివాళర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు..

## బండి భగీరద్ ను వెంటనే అరెస్టు చేయాలి షేక్ యాకుబ్



**గరిడేపల్లి ప్రజావాణి మే 16 :**మైనర్ అమ్మాయి పై లైంగిక దాడికి పాల్పడిన బండి సంజయ్ కొడుకు బండి భగీరద్ ను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి షేక్ యాకుబ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు శనివారం మండల పరిధిలోని అబ్బిరెడ్డి గూడెం గ్రామం లో బండి భగీరద్ ను అరెస్ట్ చెయ్యాలని కోరుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామ పంచాయితీ ముందు ఆందోళన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్బంగా ఆయన మాట్లడుతూ కేంద్ర సహాయ మంత్రి కొడుకే ఇలాటి పనులకు పాల్పడితే మిగతా వారి సంగతి ఏంటని పోలీస్ న్యాయ వ్యవస్థ పై తనకు నమ్మకం ఉందని తక్షణమే బాధిత కుటుంబానికి న్యాయం జరగెల చర్యలు తీసుకోవాలని అన్నారు బండి సంజయ్ వెంటనే మంత్రి పదవి నుండి భర్తరఫ్ చెయ్యాలని కోరారు అను నిత్యం హిందూ ముస్లిం ముసుగులో చిల్లర రాజకీయాలు చేసే బండి సంజయ్ సమాజానికి ఇప్పుడు ఎం జవాబు చెప్తారని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ నంద్యాల జానకమ్మ పిచ్చి రెడ్డి నిమ్మల మౌనిక జి లింగమ్మ ఎస్ కే అహ్మద్వి పాపమ్మ ఎస్.కె రజియా ఆదిలక్ష్మి చంద్రకళ పందిరి వీరారెడ్డి వీరస్వామి రాఘవరెడ్డి మాజీ ఉపసర్పంచ్ సెంటర్ లక్ష్మి బాలయ్య పిచ్చిరెడ్డి ఝాన్సీ .రామ లింగమ్మ. నంద్యాల గోవర్ధన. చిలకల తిరుపమ్మ చిలకల రాగూర్ గోల రమేష్ తక్కినపల్లి శైలజ తదితరు లు పాల్గొన్నారు

## కోదాడ నియోజకవర్గ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా గడ్డం అంజి






**కోదాడ మే 16,ప్రజావాణి :**సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గ ప్రెస్ క్లబ్ నూతన కమిటీని శనివారం కోదాడలోని భవాని నగర్ లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కోదాడ నియోజకవర్గ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా గడ్డం అంజి, ఉపాధ్యక్షుడిగా బాణాల అబ్రహం, ప్రధాన కార్యదర్శిగా బండారు నాగరాజు, కోశాధికారిగా షేక్ నూరుద్దీన్, సహాయ కార్యదర్శిగా షేక్ ఫక్రుద్దీన్, కార్యవర్గ సభ్యులుగా బత్తుల శ్రీను, కందిబండ హరీష్, నెమ్మాది రమేష్, వసంత్, నవీన్, వాంకుడోత్ రమేష్, వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు ఎన్నికయ్యారు. గౌరవ సలహాదారులు బత్తిని కృష్ణమూర్తి, కుంభజడ వెంకటేశ్వర్లు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఎన్నికైన గడ్డం అంజి ఈ సందర్భంగా మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలు, సంక్షేమం మరియు ప్రాంతీయ అభివృద్ధి కొరకు కృషి చేస్తానన్నారు. తనను ప్రెస్ క్లబ్ అధ్యక్షుడుగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## జాతీయ డెంగ్యూ డే సందర్భంగా అవగాహన ర్యాలీ



**గరిడేపల్లి ప్రజావాణి మే 16:**ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గరిడేపల్లి డాక్టర్ వి నరేష్ ఆధ్వర్యంలో ర్యాలీ తీయడం జరిగినది. ఈ కార్యక్రమం ఉదేశించి మాట్లాడుతూ సమాజంతో మమేకమై డెంగు వ్యాధిని నివారిద్దాం అనే నినాదంతో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది డెంగు వ్యాధి ఏడీస్ ఈజిప్ట్ (టైగర్ దోమ) దోమ కుట్టుట వలన ఈ వ్యాధి వస్తుంది టైగర్ దోమ మన పరిసరాలు పరిశుభ్రంగా లేకుంటే మంచినీటి ఆవాసాల లో స్థావరం ఏర్పాటు చేసుకొని మనసులను పగటి వేళ కుట్టుటవలన డెంగ్యూ వ్యాధి వస్తుంది దోమలు పుట్టకుండా కుట్టకుండా చూసుకోవాలని ప్రతి శుక్రవారం ఫ్రైడే ఫ్రైడే పాటించాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఇంటి ఆవరణలో ప్లాస్టిక్ డబ్బాలు పాత టైర్లు ప్లాస్టిక్ గ్లాసులు పనికిరాని వస్తువులు లేకుండా చూసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ తీగల నరసింహా పి హెచ్ ఎన్ రంగమ్మ సూపర్వైజర్ అంజయ్య గౌడ్ ఏఎన్ఎం అంజలి ఆశ ఉమా సైరమ్మ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలల్లోనే మీ పిల్లలను చేర్పించాలి

- జిల్లా విద్యాధికారి శారదా

**మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి మే 16**పెద్దపల్లి పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో వారం రోజుల పాటు నిర్వహించిన సమ్మర్ క్యాంప్ ముగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా విద్యాధికారి శారదా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సౌకర్యాలతో పాటు నాణ్యమైన విద్య అందిస్తున్నామని తెలిపారు.రానున్న రోజుల్లో ప్రభుత్వం విద్యాశాఖలో పలు సంస్కరణలు తీసుకురానుందని, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అవసరమైన అన్ని వసతులు కల్పిస్తున్నామని పేర్కొన్నారు.

అనంతరం సమ్మర్ క్యాంప్‌లో శిక్షణ పొందిన విద్యార్థులకు



పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి పి.ఎం. షేక్, మండల



విద్యాధికారి టి. సురేందర్ కుమార్, టీ–ఫైబర్ సంస్థ మేనేజర్ శ్రీరామ్ రాహుల్, సీఆర్‌పీలు బాలసాని వెంకటేశం, సుందరగిరి శ్రీనివాస్, కుంబాల సుధాకర్, యూసుఫ్, టీ–ఫైబర్ సంస్థ సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా డెయిరీ అమలుకు సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- ఇందిరా మహిళా డెయిరీపై సమీక్షించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :**ఇందిరా మహిళా డెయిరీ కార్యక్రమం అమలుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి, పక్కాగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ శనివారం కలెక్టరేట్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి ఇందిరా మహిళా డెయిరీ కార్యక్రమంపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ప్రతి శాఖకు కేటాయించిన లబ్ధిదారుల లక్ష్యాలకు అనుగుణంగా బడ్జెట్ విడుదల అనంతరం అందుబాటులో ఉన్న నిధుల ప్రకారం ప్రాధాన్యత క్రమంలో అర్హులైన లబ్ధిదారులను గుర్తించి, పశువుల యూనిట్ల గ్రౌండింగ్‌కు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ఇందిరా మహిళా డెయిరీ కార్యక్రమానికి సంబంధించి బడ్జెట్ త్వరగా



విడుదలయ్యేలా ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి, మైనారిటీ శాఖల ఉన్నతాధికారులతో జిల్లా కలెక్టర్ ఫోన్ ద్వారా మాట్లాడి చర్యలు తీసుకోవాలని కోరారు. విడుదలైన నిధులు సక్రమంగా వినియోగం అయ్యేలా అధికారులు నిరంతర పర్యవేక్షణ నిర్వహించాలని, యూనిట్లు నిర్దేశిత కాల వ్యవధిలో గ్రౌండింగ్ అయ్యేలా చూడాలని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నిధులు



వృథా కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఈ సమీక్షా సమావేశంలో డిఆర్డిఓ శ్రీరామ్, సిపిఓ శ్రీనివాస్, బిసి అభివృద్ధి అధికారి జి.జ్యోతి, ఇంచార్జ్ ఎస్సీ కార్పొరేషన్ ఈడీ, జిల్లా మైనారిటీ అభివృద్ధి అధికారి ముజాహిద్, పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి పురంధర్, పంచాయతీ రాజ్ ఈఈ మహేష్, విజయ డెయిరీ డిడి కె.రవి కుమార్, డిఆర్డిఓ ఏపిడి జయశ్రీ, వ్యవసాయ శాఖ ఏడిఏ ఎస్. విజయ్ చంద్ర, ఏపిఎంలు, ఎంపీడీఓలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న సిరిసిల్ల జిల్లాలో యువతకు కృత్రిమ మేధస్సు, జీవన నైపుణ్యాల శిక్షణ

- " మ్యాజిక్ బస్ ఇండియన్" ఫౌండేషన్ సహకారం తో శిక్షణ కార్యక్రమం.
- జిల్లా బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ జెల్ల వెంకటస్వామి.

**రాజన్న సిరిసిల్ల, మే 16/ప్రజావాణి :**తెలంగాణ బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లాలోని విద్యార్థులు, యువకులు, నిరుద్యోగుల కోసం “కృత్రిమ మేధస్సు మరియు జీవన నైపుణ్యాల శిక్షణ కార్యక్రమం” పేరుతో నాలుగు రోజుల శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ జెల్ల వెంకటస్వామి తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వేగంగా అభివృద్ధి




చెందుతున్న నేపథ్యంలో యువత కూడా సాంకేతికతను నేర్చుకొని తమ నిత్య జీవితంలో వినియోగించుకోవడంతో పాటు భవిష్యత్తులో మెరుగైన ఉద్యోగ అవకాశాలను పొందాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. “మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్” సహకారంతో ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులందరూ ఈ శిక్షణకు అర్హులని, ఆసక్తి గల వారు తమ డిగ్రీ సర్టిఫికెట్ల జిరాక్స్ ప్రతులతో బీసీ స్టడీ సర్కిల్ కార్యాలయానికి రావాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం కార్యాలయ వేళల్లో 08723-223004 నంబర్‌ను సంప్రదించాలని డైరెక్టర్ జెల్ల వెంకటస్వామి తెలిపారు.

# లైసెన్స్డ్ సర్వేయర్లకు భవిష్యత్తులో విస్తృత ఉపాధి అవకాశాలు కల్పిస్తాం

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్





**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :**లైసెన్స్డ్ సర్వేయర్లకు భవిష్యత్తులో విస్తృత ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి లైసెన్స్డ్ సర్వేయర్లతో పలు అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా లైసెన్స్డ్ సర్వేయర్లు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకొని వచ్చి తమకు శిక్షణ, అప్రెంటిస్‌షిప్ పూర్తి చేసిన తర్వాతే లైసెన్స్‌లు జారీ చేశారని తెలిపారు. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ప్రస్తుతం భూ భారతీ పోర్టల్ మ్యాపింగ్ ప్రక్రియ అమలులోకి వచ్చిందని, తిరుమలాయపాలెం మండలంలో రీ సర్వే నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆ ప్రక్రియలో కొంతమంది లైసెన్స్ సర్వేయర్లను వినియోగిస్తున్నామని, భవిష్యత్తులో భూముల కొనుగోలు, రిజిస్ట్రేషన్ల సమయంలో మ్యాపింగ్ విధానం అమలులోకి వస్తుందని, కూసుమంచి గ్రామంలో పైలట్ ప్రాజెక్టుగా ఇప్పటికే ప్రారంభించినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో అన్ని గ్రామాల్లో అమలు చేస్తామని, దీంతో లైసెన్స్ సర్వేయర్లకు పని, ఆదాయం లభిస్తాయని పేర్కొన్నారు. ప్రభుత్వం ఉపాధి అవకాశాల కల్పనపై సానుకూలంగా ఉందని, దీనికి కొంత సమయం అవసరమని తెలిపారు. రీ సర్వే సమయంలో అవసరాన్ని బట్టి లైసెన్స్ సర్వేయర్లను వినియోగిస్తామని రిజిస్ట్రేషన్ల సమయంలో కూడా ఆదాయం వచ్చే అవకాశాలు ఉంటాయని చెప్పారు. ప్రైవేట్ వ్యక్తులు సర్వేలు చేయించుకున్నా కూడా సర్వేయర్లకు ఆదాయం వస్తుందని పేర్కొన్నారు. వ్యవస్థ పూర్తిస్థాయిలో అమలులోకి వచ్చిన తర్వాత లైసెన్స్డ్ సర్వేయర్లకు క్రమంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు.సర్వే ఫీజుల పెంపు అనేది జిల్లా స్థాయిలో తీసుకునే నిర్ణయం కాదని, ప్రభుత్వం నిర్ణయించాల్సిన అంశమని కలెక్టర్ తెలిపారు. లైసెన్స్ సర్వేయర్ సేవలు అవసరాన్ని బట్టి ఉండే సేవలని చెప్పారు. ప్రస్తుతం రోజుకు 500 నుంచి 600 వరకు రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయని, భవిష్యత్తులో క్రమంగా రెగ్యులర్ పని వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ప్రతి మండలంలో నెలకు సగటున 200 నుంచి 250 వరకు లావాదేవీలు జరుగుతున్నాయని, భవిష్యత్తులో ప్రతి లైసెన్స్డ్ సర్వేయర్‌కు వారి పనిని బట్టి ఆదాయం లభిస్తుందని పేర్కొన్నారు.లైసెన్స్డ్ సర్వేయర్లు ఇచ్చిన వినతులను ప్రభుత్వానికి పంపిస్తామని, కొన్ని విధాన పరమైన నిర్ణయాలు రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఫీల్డ్‌లో ఎవరైనా తప్పులు చేస్తే వారి లైసెన్స్ రద్దు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో లైసెన్స్డ్ సర్వేయర్లు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక బస్సు సర్వీసులు ప్రారంభించారని డిమాండ్

- సిరిసిల్లకు అదనపు బస్సులు వెంటనే నడపాలి.
- సిరిసిల్ల ప్రజలపై ప్రభుత్వం వివక్ష చూపుతోంది.
- బస్సులు పెంచకపోతే విద్యార్థులతో డిపో ముట్టడికి సిద్ధం.
- సిరిసిల్ల బస్టాండ్ వద్ద బిఆర్ఎస్వి ధర్నా



**సిరిసిల్ల /ప్రజావాణి :**సిరిసిల్ల ప్రజలపై ప్రభుత్వం వివక్ష చూపుతుందని నిలిచి వెళ్లే ప్రయాణికులకు విముక్తి కలిగించాలని కంచర్ల రవి గౌడ్ డిమాండ్ చేశారు.హైదరాబాద్‌కు అదనపు బస్సులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ సిరిసిల్ల బస్టాండు వద్ద బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో శనివారం భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ మాట్లాడుతూ... సిరిసిల్ల నుంచి హైదరాబాద్‌కు సరిపడా బస్సులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. ప్రతిరోజూ వేలాది మంది విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు హైదరాబాద్‌కు ప్రయాణిస్తున్నప్పటికీ సరైన బస్సు సౌకర్యం కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. వేములవాడ నుంచి వచ్చే బస్సులు అక్కడికే నిండిపోవడంతో సిరిసిల్ల ప్రయాణికులకు సీట్లు దొరకక గంటల తరబడి నిల్చునే పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. 4గంటల పాటు నిల్చుని ప్రయాణించడం ప్రజలకు తీవ్రమైన ఇబ్బందిగా మారిందన్నారు.సిరిసిల్ల ప్రజలపై ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని ఆరోపించిన ఆయన, మాజీ మంత్రి కేటీఆర్ పై కక్ష సాధింపుతోనే సిరిసిల్లకు అదనపు బస్సులు కేటాయించడం లేదనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు.

ఉదయం 4 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు సిరిసిల్ల డిపో నుంచి హైదరాబాద్‌కు ప్రత్యేక బస్సు సర్వీసులు నడపాలని డిమాండ్ చేశారు. 10 రోజులలో సమస్యను పరిష్కరించి అదనపు బస్సులు ఏర్పాటు చేయకపోతే విద్యార్థులతో కలిసి భారీ స్థాయిలో డిపో ముట్టడి కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మట్టే శ్రీనివాస్, ఆరెల్లి వినయ్ కుమార్, సాదు శేఖర్, బాల్యాల ప్రవీణ్, ఎండి అజ్జు, లింగంపల్లి అబ్బి, పవన్, కోడం వెంకటేశం అల్వాల లక్ష్మణ్, మాగంటి భాను, ధనుష్ రాజు, నరేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

# డీజీపీ సీవీ ఆనంద్ ను మర్యాదపూర్వకంగా కలసిన రవీందర్ యాదవ్

- నూతన డీజీపీగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శుభాకాంక్షలు వెల్లడి
- పోలీస్ వ్యవస్థను మరింత ఉన్నత స్థానానికి తీసుకువెళ్లాలని ఆకాంక్ష
- శేరిలింగంపల్లి నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించాలని విన్నపం
- జీరో క్రైమ్ రేట్ సాధించేలా చూడాలని కోరిన చిర్రా రవీందర్ యాదవ్




**శేరిలింగంపల్లి,మే16(మన సమగ్ర ప్రజావాణి):-**తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన సీవీ ఆనంద్ తో శేరిలింగంపల్లి ఉద్యమ నాయకులు, భారాస సీనియర్ నేత చిర్రా రవీందర్ యాదవ్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సీవీ ఆనంద్ కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. 1991 బ్యాచ్‌కు చెందిన ఈ సీనియర్ ఐపీఎస్ అధికారి, తన సుదీర్ఘ అనుభవంతో రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణను సమర్థవంతంగా కొనసాగించాలని, పోలీస్ వ్యవస్థను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని ఆకాంక్షిస్తూ.ఆయన పదవీకాలం విజయవంతం కావాలని కోరుకుంటున్నామని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర పోలీస్ వ్యవస్థకు సీవీ ఆనంద్ అనుభవం,నాయకత్వం,సేవా భావం మరింత శక్తినివ్వాలని కోరుకున్నట్లుగా చిర్రా రవీందర్ యాదవ్ పేర్కొన్నారు.హైదరాబాద్‌లోని శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఐటీ విస్తరించిందని, అత్యధిక జనాభా ఉన్నారని, ఆ ప్రాంతంపై నిఘాను పటిష్టం చేయాలని కోరినట్లుగా చిర్రా రవీందర్ యాదవ్ తెలిపారు.అలాగే జీరో క్రైమ్ రేట్ సాధించేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.

# ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించాలని

- తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

**మన ప్రజావాణి జిల్ ప్రతినిధి పెద్దపల్లి మే 16:**శనివారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు, ఎన్నికల నమోదు అధికారులు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎస్ఐఆర్ కార్యక్రమం, మ్యాపింగ్ పురోగతిని సమీక్షించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో నిర్వహించిన ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ జె. అరుణ శ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, జిల్లా ఎన్నికల అధికారులు తమ బృందాలను సమన్వయం చేసుకొని మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన ఎస్ఐఆర్ షెడ్యూల్ ప్రకారం జూన్ 15 నుంచి 24 వరకు సన్నాహక చర్యలు, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కాలంలో బీఎల్‌వోలు, ఎన్నికల సిబ్బందికి ఎస్ఐఆర్‌పై పూర్తి స్థాయి శిక్షణ ఇవ్వాలని సూచించారు.ప్రతి బీఎల్‌వోకు ఎస్ఐఆర్ నిబంధనలు, విధివిధానాలు, ఫీల్డ్ వెరిఫికేషన్ విధానం, ఫారాల నిర్వహణపై పూర్తి అవగాహన కల్పించాలని తెలిపారు. శిక్షణ కార్యక్రమాలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.జూన్ 24 నుంచి జూలై 25 వరకు బూత్ లెవల్ అధికారులు ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను పూర్తిస్థాయిలో ధృవీకరించాలని సూచించారు. ఇంటింటి సర్వే






కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించి ప్రతి అర్హ ఓటరిని జాబితాలో చేర్చాలని తెలిపారు. ముసాయిదా ఓటరు జాబితా సిద్ధం చేసే ముందు ప్రతి వివరాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు.జూలై 31న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించనున్నట్లు తెలిపారు. అనంతరం ప్రజల నుంచి వచ్చే అభ్యంతరాలు, కొత్త క్లెయిమ్‌లు, దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి మాత్రమే నిర్ణయం తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి దరఖాస్తుపై ఫీల్డ్ స్థాయిలో విచారణ నిర్వహించాలని, ఎటువంటి ఫిర్యాదును నిర్లక్ష్యం చేయరాదని సూచించారు.జూలై 31 నుంచి ఆగస్టు 30 వరకు అభ్యంతరాలు, క్లెయిమ్‌ల స్వీకరణ జరుగుతుందని, సెప్టెంబర్ 28 వరకు వాటి పరిష్కార ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. తుది ఓటరు జాబితాను అక్టోబర్ 1న ప్రచురించనున్నట్లు పేర్కొన్నారు.మ్యాపింగ్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధుల పాత్ర కేవలం ఇళ్ల గుర్తింపు, వ్యక్తుల గుర్తింపుకు మాత్రమే పరిమితం కావాలని స్పష్టం చేశారు. ప్రైవేట్ వ్యక్తులు ఎస్ఐఆర్ ప్రక్రియ నిర్వహిస్తున్నారనే భావన ప్రజల్లో కలగకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అన్ని రాజకీయ పార్టీలతో సమన్వయం కొనసాగించాలని, ఎన్నికల ప్రక్రియలో పూర్తిస్థాయి నిష్పాక్షికత పాటించాలని తెలిపారు. అన్ని పార్టీలకు సమాన దూరంలో ఉండటమే కాకుండా, అది స్పష్టంగా కనిపించేలా అధికారులు వ్యవహరించాలని ఆదేశించారు. ముఖ్యంగా వీఐపీ, వీవీఐపీ ఓటర్ల పేర్ల మ్యాపింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రముఖుల పేర్లు మిస్ అయ్యాయనే వార్తలు రాకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. అన్ని ప్రభుత్వ ఉద్యోగుల పేర్లు కూడా తప్పనిసరిగా మ్యాపింగ్ చేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీవో గంగయ్య, మంథని తహసిల్దార్ ఆరిఫొద్దీన్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాజారాంపల్లిలో అభినందన సభ నిర్వహించిన చంద్రశేఖర్ యాదవ్

- కాంగ్రెస్ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి
- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్





**జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్, ఎండపల్లి మే 16(ప్రజావాణి):**కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పాత, కొత్త అనే తేడా లేకుండా ప్రతి ఒక్క కార్యకర్త సమిష్టిగా కృషి చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పిలుపునిచ్చారు. జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన శుభ సందర్భంగా గెల్లు చంద్రశేఖర్ యాదవ్ మండలంలోని రాజారాం పల్లి గ్రామంలో శనివారం రోజున అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ... నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షుడు గ్రామాల్లోని నాయకులను, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. పార్టీ అధిష్టానం సూచనల మేరకు, కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. గతంలో పార్టీ కోసం పనిచేసిన సీనియర్లను, కార్యకర్తలను విస్మరించకుండా, రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు. అనంతరం నూతన మండల అధ్యక్షుడు గెల్లు చంద్రశేఖర్ యాదవ్ మాట్లాడుతూ... తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన మంత్రి లక్ష్మణ్ కుమార్‌కు, పార్టీ రాష్ట్ర నాయకులు పొనుగోటి శ్రీనివాసరావు కు,పార్టీ పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అందరినీ కలుపు కుంటూ మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎల్లవేళలా శ్రమిస్తానని, ప్రభుత్వ ఫలాలను ప్రజల వద్దకు చేర్చడంలో ముందుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి, వెల్గటూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గోల్ల తిరుపతి, కోటిలింగాల దేవాలయ చైర్మన్ పూదరి రమేష్, సర్పంచులు జి రెడ్డి మహేందర్ రెడ్డి, కొంగల జగదీశ్వర్ రెడ్డి, నూతనంగా నియామకమైన మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కందికట్ల రాజేశం నాయకులు పడిదం మొగిలి, పోలోజు శ్రీనివాస్, గాజుల లక్ష్మణ్, విజయ్, గెల్లు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు పెంచి పేదల నడ్డి విరిచిన కేంద్రం....

- పెట్రోల్ ధరలు పెంపుతో సామాన్యులపై మోయలేని భారం....
- ధరలు తగ్గించకపోతే సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు ఉధృతం చేస్తాం...
- సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు హెచ్చరిక......






**ప్రజావాణి మే 16,సూర్యాపేట :** కేంద్రం లో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, సి ఎన్ జి గ్యాస్ ధరలు పెంచి పేదల నడ్డి విరిచిందని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం జిల్లా కేంద్రంలో వాణిజ్య భవన్ సెంటర్లో ఆటోలను తాళ్లతో లాగుతూ వినూత్న నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఇప్పటికే నిత్యవసర వస్తువుల ధరలతో ఇబ్బంది పడుతున్న సామాన్యులు తాజాగా పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలతో పేద మధ్య తరగతి ప్రజలపై మరింత భారం పెరిగింది అన్నారు. కేంద్ర ప్రభుత్వం ధరలను పెంచబోమని అబద్ధాలు ప్రచారం చేస్తూ ప్రజల నమ్మిస్తూ ఎన్నికలు ముగిసిన వెంటనే ధరలను పెంచుతూ మోసం చేస్తున్నారని విమర్శించారు. అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు పెరగడంతో ఇక్కడ కూడా పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచుతున్నామని మాట్లాడుతున్న బిజెపి ప్రభుత్వం అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ తగ్గినప్పుడు ఎందుకు ఇక్కడ ధరలు తగ్గించలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని మోడీ సర్కార్ కార్పొరేట్ వర్గాలకు ఊడిగం చేస్తూ పేదల సంక్షేమాన్ని విస్మరిస్తుందని అన్నారు. గడిచిన 12 ఏళ్లుగా ఆదాని, అంబానీ లాంటి కార్పొరేట్ శక్తుల కనుసన్నల్లో పాలకులు ముందుకు సాగుతున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక చర్యలను ప్రతి ఒక్కరూ నిరసించాలని పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను వెంటనే తగ్గించని ఎడల ప్రజా ఆగ్రహాన్ని గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, మాజీ కౌన్సిలర్ అనంతుల మల్లేశ్వరి, ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు దంతాల రాంబాబు, గీత పనివారాల సంఘం జిల్లా అధ్యక్షులు రేగటి లింగయ్య, పట్టణ కార్యవర్గ సభ్యులు చామల అశోక్ కుమార్, దీకొండ శ్రీనివాస్, పట్టణ మైనార్టీ నాయకులు ఎండి పాషా, ఏఐవైఎఫ్ గౌరవ పట్టణ అధ్యక్షులు కుక్కడప్పు శౌరి, పట్టణ కార్యదర్శి ఎడెల్లి శ్రీకాంత్, పూన్నం రమేష్ , అయితే గాని కామేష్, గురు స్వామి,మహిళా సంఘం నియోజకవర్గ నాయకు రాలు పొదిల వెంకటమ్మ, దంతాల పద్మ రేఖ, దేశ గాని హేమలత, సివిల్‌సప్లై హమాలీ నాయకుడు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# చెంచు గిరిజన గూడెలు లో మంచినీటి సదుపాయం పోరాట ఫలితంగా అధికారుల స్పందన. డిఎఫ్ఓ అబ్దుల్ రహీం పిఓ కి వివి నాయుడు చెంచు గిరిజనుల ధన్యవాదాలు



**నంద్యాల జిల్లా శ్రీశైలం మే 16 (ప్రజావాణి )** శ్రీశైలం నియోజకవర్గం లో స్థానిక కార్యాలయంలో కొమరం భీం ఆదివాసి చెంచు గిరిజన సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు వై ఆశీర్వాదం. ఇష్టకామేశ్వరి చెంచుల దగ్గరికి వెళ్లి వారి సమస్యలు అడిగి అదేవిధంగా వెళ్లి వారి సమస్యలు గాన అడిగి చెంచు గిరిజనులు అడగగా తీవ్రంగా మంచినీటి సమస్య. గత ఐదు ఆరు నెలలుగా బోర్లు చెడిపోవడంతో మంచినీటి సమస్యలను ఈ రెండు నక్కంటి ఇష్టకామేశ్వరి గూడాల్లో నివాసం. చెంచు గిరిజనుల మంచినీటి సమస్యల పరిష్కారం కై అధికారులైనటువంటి ఐటీడీఏ పీవో వినాయుడిని. డీఎఫ్ఓ అబ్దుల్ రహీం.. వారికి. వినతి పత్రాలు ఇచ్చి విషయం వారితో మాట్లాడుతూ ఇష్టకామేశ్వరి. చెంచు గిరిజన గూడెం నక్కంటి చెంచు గిరిజన గూడెం ఈ రెండు గిరిజనగుడాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని చెంచులకున్న మంచినీరు బోర్లు చెడిపోవడంతో వారు వాగులో నీళ్లు తాగుతున్నారని. నక్కంటి చెంచు గిరిజన గూడెం లో ఉన్నటువంటి గిరిజన మహిళలు ఒక కిలోమీటర్ల కెళ్ళి దట్టమైన అడవుల్లో వాగులు నీళ్లు తెచ్చుకొని తాగుతున్నారని అడవిలో పోవడానికి చెంచు గిరిజన మహిళలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆ వాగులో నీళ్లు తాగడం చెంచులకు విష జ్వరాలు వ్యాపిస్తున్నాయని నాలుగు సమస్యలు ఎదుర్కొంటున్నారని ఈ రెండు గూడాల్లో ఏర్పాటు చేయాలని అధికారులను కోరగా స్పందించిన పిఓ డిఎఫ్ఓ గారు ఇష్టకామేశ్వరి దగ్గర మంచినీరు బోరు ఏర్పాటు. చేశారు అనంతరం నక్కంటి చెంచు గిరిజన గూడెంలో మంచినీరు బోరు మరమ్మతులు చేయించి తాగడానికి ఏర్పాటు చేశారు. ఇద్దరి అధికారులకు రేంజర్ భరత్ కుమార. సాయి కుమార్. గాడ్ గురవయ్య వాచర్ నాగయ్య వారికి చెంచు గిరిజన గుడాల తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో కొమరం భీం ఆదివాసి చెంచు గిరిజన సంక్షేమ సంఘం చెవుల మల్లికార్జున వీరయ్య ఈటీడీఏ ప్రెసిడెంట్ కుడుముల చిన్నన్న నాగ మల్లయ్య బసవయ్య వెంకటమ్మ బయమ్మ. వీరయ్య బయన్న తదితరులు పాల్గొన్నారు

# బాధాకర హృదయముతో రైతు మూడేళ్ల కష్టం కళ్లముందే బూడిద విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమే కారణమంటూ ఆవేదన

- ఆయిల్ పామ్ తోట ఒక్కసారిగా అగ్నికి ఆహుతి కావడంతో రైతు కుటుంబం కన్నీరుమున్నీరుగా మారింది





**జమ్మికుంట మే 16( ప్రజావాణి):**కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండల కేంద్ర పరిధిలోని రాచపల్లి గ్రామంలో ఓ రైతు కుటుంబానికి బాధాకర హృదయముతో ఎదురైంది. ఎన్నో ఆశలతో భవిష్యత్తుపై నమ్మకంతో సాగు చేసిన ఆయిల్ పామ్ తోట ఒక్కసారిగా అగ్నికి ఆహుతి కావడంతో రైతు కుటుంబం కన్నీరుమున్నీరుగా మారింది ఎన్నో సంవత్సరాల కష్టం, పెట్టుబడి, శ్రమ క్షణాల్లో బూడిదగా మారిపోవడంతో గ్రామంలో విషాద వాతావరణం నెలకొందిరాచపల్లి గ్రామానికి చెందిన రైతు అరెల్లి మల్లాగౌడ్ మాట్లాడుతూ, దాదాపు మూడు సంవత్సరాల క్రితం తన స్వంత రెండు ఎకరాల భూమిలో ఎంతో కష్టపడి ఆయిల్ పామ్ మొక్కలను నాటినట్లు తెలిపారు. భవిష్యత్తులో మంచి దిగుబడి వస్తుందని, కుటుంబ ఆర్థికపరిస్థితిమెరుగుపడుతుందని ఆశించి ఈ సాగును చేపట్టినట్లు చెప్పారు. మొక్కల పెంపకం కోసం ప్రతి దశలో జాగ్రత్తలు తీసుకుంటూ, నీరు, ఎరువులు, కార్మిక ఖర్చులతో లక్షల్లో పెట్టుబడి పెట్టినట్లు తెలిపారుఇటీవల మొక్కలకు వచ్చిన మొగ్గలను తొలగించేందుకు ప్రత్యేకంగా విజయవాడ నుంచి కార్మికులను రప్పించి పనులు చేపట్టినట్లు తెలిపారు. మొక్కలు పూర్తిస్థాయిలో దిగుబడికి సిద్ధమవుతున్న సమయంలో ఈ అగ్నిప్రమాదం జరగడం తమకు తీరనిదెబ్బగా మారిందన్నారు గ్రామంలో విద్యుత్ తీగలు చాలా రోజులుగా కిందికి వేలాడుతూ ఉన్నాయని, దీనిపై పలుమార్లు సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చినా పట్టించుకోలేదని రైతు ఆరోపించారు. తీగలు ఒకదానికొకటి రాపిడి కావడం వల్ల మిరుగులు వచ్చి కింద పడటంతో ఒక్కసారిగా మంటలు వ్యాపించాయని తెలిపారు. చూస్తుండగానే మంటలు తోట మొత్తం వ్యాపించి సుమారు 100 ఆయిల్ పామ్ మొక్కలు పూర్తిగా అగ్నికి ఆహుతి అయ్యాయని వాపోయారు.మంటలు చెలరేగిన సమయంలో గ్రామస్థులు వెంటనే అక్కడికి చేరుకుని మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నించినప్పటికీ అప్పటికే తీవ్ర నష్టం జరిగిందన్నారు. కళ్లముందే తమ కష్టం బూడిద కావడం చూసి కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారని గ్రామస్థులు తెలిపారురైతు జీవితం ఆశల మీద నడుస్తుంది. పంట బాగుంటే కుటుంబం నిలబడుతుంది అనుకున్నాం. కానీ ఇప్పుడు మూడేళ్ల శ్రమ ఒక్కరోజులో బూడిద అయిపోయింది. ఇది మా కుటుంబానికి తీరని నష్టం" అంటూ రైతు అరెల్లి మల్లాగౌడ్ ఆవేదన వ్యక్తం చేశారుఈ ఘటన పూర్తిగా విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లే జరిగిందని ఆరోపిస్తూ బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సంబంధిత అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి సమగ్ర దర్యాప్తు జరపాలని, అలాగే జరిగిన నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వం తక్షణ పరిహారం అందించి తమ కుటుంబానికి న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# రోడ్డు ప్రమాదంలో ఆటో డ్రైవర్ మృతి...



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మే 16:**యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం కోనూరు గ్రామానికి చెందిన వడ్ల గిరి ఆటో డ్రైవింగ్ చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. రోజువారి పనిలో భాగంగా శనివారం రోజు ఉదయం 10 గంటల సమయంలో భువనగిరి పట్టణంలో ఆటో నాడుపు తుండగా మధ్యాహ్నం 1:30 సమయంలో పాత బస్టాండ్ కెనరా బ్యాంకు ఎదురుగా ఉన్న డివైడర్ ను ప్రమాద వశాస్తు ఢీ కొట్టాడు. డ్రైవర్ మెడ వద్ద తీవ్ర గాయం కావడం వలన అధిక రక్తస్రావంతో కింద పడి పోవడానికి గమనించిన స్థానికులు వెంటనే 108 కి సమాచారం అందించగా హుటాకూటిన ఆటో డ్రైవర్ ను స్థానిక జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. డాక్టర్లు క్షతగాత్రున్ని పరీక్షించిన వెంటనే అతను చని పోయినట్లు డాక్టర్లు ధ్రువీకరించారు. మృతుడు పుట్టి పెరిగింది భువనగిరి మండలం కోనూరు గ్రామం మృతుడికి 2015 సంవత్సరంలో వివాహం జరిగింది. మృతుడికి భార్య మాధవి ఇద్దరు కుమారులు అందులో పెద్దవాడు వర్షిత్ (10) చిన్నవాడు అనిరుద్ (8) ఉన్నారు. ఇద్దరు కుమారులు కూడా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఐదవ తరగతి , నాలుగో తరగతి చదువు తున్నారు. మృతుడి భార్య మాధవి (గృహిణి) ఫిర్యాదు మేరకు భువనగిరి పట్టణ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగింది. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పంచనామా జరిపించిన అనంతరం మృతదేహాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు

# సిపిఐ ఆధ్వర్యంలో పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను తగ్గించాలని ధర్నా!

- ధరల పెరుగుదల పేదల బతుకు మరింత భారంగా షరాఘాతంగా మారింది
- పెట్రోల్ డీజిల్ ధరలు పెరుగుదల వలన రవాణా నిత్యవసర సరుకులధరలు ఆకాశాన్ని అంటే అవకాశం ఉంది
- కేంద్ర ప్రభుత్వం వెంటనే పెట్రోల్ గ్యాస్ డీజిల్ ధరలను ఉపసంహరించుకోవాలి-
- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రేసు ఎల్లయ్య



**మన ప్రజావాణిపినపాక నియోజకవర్గం మే 16 :**ఆళ్లపల్లి మండల కేంద్రం భగత్ సింగ్ సెంటర్లో శనివారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలకు వ్యతిరేకంగా నిరసన ధర్నా చేయడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి సిపిఐ పార్టీ మండల కార్యదర్శి కొమరం హనుమంతరావు అధ్యక్షత వహించగా రేసు ఎల్లయ్య సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మరియు మండల మాజీ వైస్ ఎంపీపీ మాట్లాడుతూ ఐదు రాష్ట్రాల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని మౌనంగా ఉన్న కేంద్ర ప్రభుత్వం ఎన్నికల అయిపోయిన వెంటనే పెట్రోల్ డీజిల్ ధరలను పెంచడం జరిగింది కమర్షియల్ గ్యాస్ ధరను పెంచడం జరిగింది . ఈ ధరలు పెరగటం వలన ఈనాడు పేద మధ్య తరగతి కూలీలు బ్రతుకులు అగమ్య గోచరంగా మారే పరిస్థితి ఉంది పెట్రోల్ డీజిల్ ధరలు పెరిగితే రవాణా చార్జీలు పెరుగుతాయి రవాణా చార్జీలు పెరిగితే నిత్యావసర సరుకుల ధరలు పెరుగుతాయి. కూలీ పనులు పనులు చేస్తుంటే చాలీ చాలని వచ్చిన డబ్బులు తీసుకుని సరుకులకే సరిపోకపోతే పేదవాడికి మనుగడ కష్టమవుతుంది. ఇవాళ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులను బలోపేతం చేయడం కోసం అదాని అంబానీ లాంటి వాళ్ళమెప్పు కోసం ధరల పెరుగుదల పేదల నడ్డి విరుస్తుంది. అందుకని ప్రజా వ్యతిరేక చర్యలు కేంద్ర ప్రభుత్వం మానుకోవాలని పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి వజ్జ పగడయ్య, రైతు సంఘం జిల్లా నాయకులు పరమ ఇమ్మానియేల్, మండల కార్యవర్గ సభ్యులు మద్దెల వెంకటేశ్వర్లు, రేసు సురేందర్, కసనబోయిన నరేష్, శ్రీరామ్ హరీష్, కందిమల్ల సతీష్ సుతారి కాంతారావు, రాంబాబు, ఎల్లబోయిన నవీన్ నిట్ట అమృత రావు, యాసారపు సాయి, కుంట సహాదేవ్,బుద్ధి బన్నీ, కసనబోయిన వినయ్, యాసరపు సిద్దు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయ సేవాధికార సంస్థ సౌజన్య ఆధ్వర్యంలో న్యాయ అవగాహన సదస్సు




**మన సమగ్ర ప్రజావాణి మే 16 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:**జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆదేశాల ప్రకారం ఈరోజు హై రిస్క్ గ్రూప్ కమ్యూనిటీ సభ్యులకు న్యాయ సేవ సదన్ నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, సంగారెడ్డి కార్యదర్శి శ్రీమతి బి.సౌజన్య న్యాయ అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి అధ్యక్షత వహించారు. సమావేశంలో హై రిస్క్ గ్రూప్ కమ్యూనిటీలకు సంబంధించిన న్యాయ హక్కులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఉచిత న్యాయ సహాయం, మహిళలు మరియు పిల్లల రక్షణ చట్టాలు, ఆరోగ్య పరిరక్షణ, సామాజిక భద్రత వంటి అంశాలపై వివరంగా అవగాహన కల్పించారు. కార్యదర్శి మాట్లాడుతూ, ప్రతి పౌరుడు న్యాయ సేవలను పొందే హక్కు కలిగి ఉన్నారని, ఆర్థిక లేదా సామాజిక ఇబ్బందులు ఉన్నవారికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సహాయం అందించబడుతుందని తెలిపారు. అలాగే సమాజంలో వివక్ష, హింస వంటి సమస్యలు ఎదురైనపుడు వెంటనే న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, సంగారెడ్డి కార్యదర్శి శ్రీమతి బి సౌజన్య కమ్యూనిటీ సభ్యులు, వాలంటీర్లు మరియు తదితరులు పాల్గొన్నారు.

# గరిడేపల్లి నూతన ఎస్సై శ్రీకాంత్ గౌడ ను సన్మానించిన గిరిజన నాయకులు



**గరిడేపల్లి ప్రజావాణి మే 16:**గరిడేపల్లి నూతన స్టేషన్ హౌస్ ఆఫీసర్ (S.H.O) గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్ ని గిరిజన నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో గారకుంటతండ గ్రామ సర్పంచ్ అరుణ రమేష్ నాయక్, గరిడేపల్లి మాజీ సర్పంచ్ మంగతి సైదానాయక్, ఉప సర్పంచ్ గౌతమి సుధాకర్, వార్డు సభ్యులు సైదానాయక్, డాక్టర్ ధరావత్ రవినాయక్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# గుంతల రహదారితో ప్రాణాలు అరచేతిలో





**మన ప్రజావాణి చౌడేపల్లి, మే 16:**చౌడేపల్లి మండల పరిధిలోని పుంగనూరు తిరుపతి జాతీయ రహదారిపై కడియాలకుంట నుంచి సింగిరిగుంట మధ్య రహదారి పూర్తిగా గుంతలమయంగా మారి వాహనదారులకు ప్రాణాంతకం గా మారింది. ప్రభుత్వ అటవీ శాఖ నర్సరీ సమీపంలోని ఈ రహదారిపై పెద్ద ఎత్తున గుంతలు ఏర్పడటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొన్ని గుంతలు అర్ధ అడుగు లోతు వరకు ఉండటంతో ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి ప్రమాదాలకు గురవుతున్నారు .గత ఆరు నెలలుగా ఈ ప్రాంతంలో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వారానికి కనీసం ఒక ద్విచక్ర వాహనదారుడు ప్రమాదానికి గురవుతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో గుంతలు కనిపించక వాహనదారులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ సమస్యపై పలుమార్లు రహదారులు మరియు భవనముల శాఖ అధికారులకు వినతిపత్రాలు అందజేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని ప్రజలు విమర్శిస్తున్నారు. అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి రహదారికి మరమ్మతులు చేపట్టి ప్రమాదాలను నివారించాలని ప్రజలు కోరుతున్నారు. రహదారి మరమ్మతులు ఆలస్యం అయితే మరిన్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ప్లాస్టిక్ రహిత.. ఆంధ్ర రాష్ట్రం.. కోసము అందరూ కృషి చేయాలి..

- రెంటి కోట ఆరోగ్య కేంద్రములో కార్యక్రమం జరిగింది





**పలాస ప్రజావాణి ప్రతినిధి :**శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గం లోని పలాస మండలం లోని రెంటి కోట. ఆరోగ్య కేంద్రం లో. స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర ...ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాష్టముగా ప్రవేశపెట్టిన కార్యక్రమం మరియు జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా రెంటికోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు వైద్య సిబ్బంది మరియుఆశా కార్యకర్తలు పరిసరాల పరిశుభ్రత ,డెంగ్యూ దోమ వల్ల కలిగే నష్టాల గురించి అవగాహన మరియు ర్యాలీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎస్ మౌనిక మాట్లాడుతూ డెంగ్యూ దోమ మన పరిసరాలలో పూల కుండీలు ,టైర్లు , నీరునిలువ ఉండే ప్రాంతాలలో.. పగటిపూట ఈ దోమ కుట్టుతుంది. దీనివల్ల తీవ్రమైన జ్వరము ,వాంతులు ,నొప్పులు వస్తాయి కొన్ని సమయాల్లో ఒంటిపై దద్దుర్లు ఏర్పడతాయి . ఈ లక్షణాలు ఉంటే సమీప ఆరోగ్య కార్యకర్తను లేదా ఆరోగ్య కేంద్రాలను సంప్రదించి చికిత్స పొందాలని కోరారు. ఏపీ ఎన్జీవోస్ మరియు గ్రీన్ ఆర్మీ పలాస అధ్యక్షులు బోనెల గోపాల్ మాట్లాడుతూ సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. బజారికి వెళ్ళేటప్పుడు గోనె సంచెలు తీసుకొని వెళ్లే అలవాటు చేసుకోవాలి. బయో డిజబుల్ ప్లాస్టిక్ ను వాడాలి.

ప్రజలు ,యువత అవగాహన కలిగి ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ ఆదమ్మ ,పిహెచ్ఎన్ లలితాంబిక ,హెల్త్ సూపర్వైజర్ పద్మావతి ఆరోగ్య సిబ్బంది రాజేశ్వరి త్రివేణి ,మేరీ బాయ్ ,సరస్వతి నిహారిక ,భరద్వాజ్, లీలావతి తేజస్విని ,శ్రీదేవి ,మాధవి, మాహ లక్ష్మి ,లలిత తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సదుపాయాలను విద్యార్థులు వినియోగించు కోవాలి...

- జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని టీచర్ ఎమ్మెల్సీ పింగిలి జైపాల్ రెడ్డి.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మే 16:** విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సదుపాయాలను వినియో గించుకుంటూ జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని టీచర్ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి అన్నారు. శని వారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాలలో భాగంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్య విజయోత్సవం 2025-26 విద్యా సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థు లకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి టీచర్ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ముందుగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. విద్యార్థులకు పదవ తరగతి అనేది జీవితంలో ఎదిగేందుకు మొదటి మెట్టు అయినందున ఇంతటితో విద్యార్థులు తమ కష్టాన్ని ఆపకుండా ఇంకా కష్టపడి జీవితంలో చదివితే భవిష్యత్తులో ఒక గౌరవప్రదం పొందే అవకాశం విద్యార్థులకు కలుగుతుందన్నారు. విద్యార్థులు మరింత మెరుగు పడే విధంగా కష్టపడి చదివి తల్లిదండ్రులకు సమాజానికి మంచి పేరు తేవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలపై సమాజంలో వ్యతిరేకంగా ఉద్బోధన కు ప్రభుత్వ విద్యార్థులు కనబరిచిన ఉత్తీర్ణత ఫలితాలు ఒక నిదర్శనం అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి మంచి విద్య అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. జిల్లాలో ప్రైవేట్ కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో అద్భుతమైన ఉత్తీర్ణత ఫలితాలు రికార్డు స్థాయిలో జిల్లా , మండల స్థాయిలో సాధించినందుకు విద్యార్థు లకు అభినందనలు తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలతో పోలిస్తే ప్రభుత్వ పాఠశాలలు అధికంగా జిల్లాలో 98.30 శాతం శాతం ఉత్తీర్ణత సాధించిందన్నారు. ప్రైవేట్ పాఠశాలలో 500 పై బడిన వారు తక్కువ సంఖ్యలో ఉన్నారని అదే ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థుల సంఖ్య ప్రైవేటు పాఠశాలలు కంటే ఎక్కువ మంది విద్యార్థులు అధికంగా సాధించారన్నారు. ప్రభుత్వం రానున్న రోజుల్లో విద్యారంగం మార్పు కొరకు ప్రభుత్వం అనేక చర్యలు చేపట్ట నుందన్నారు. ప్రభుత్వం విద్యపై పెద్దపీట వేసి విద్యా రంగంలో మార్పు తేవడానికి ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ , నియోజకవర్గ స్థాయిలో పబ్లిక్ స్కూల్స్ , ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదు పాయాలు కల్పన తదితర వాటిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. గతంలో పోలిస్తే ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలలు , రెసిడెన్షియల్ పాఠశాలలు , రెసిడెన్షియల్ హాస్టల్స్ ఎక్కువ సంఖ్యలో పేద విద్యార్థులు చదువు కునేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రానున్న రోజుల్లో ప్రీ ప్రైమరీ , ఇంగ్లీష్ మీడియం వంటి సదు పాయాలు ప్రభుత్వ పాఠశాలలో కల్పించ భోతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు ఒక లీడర్ షిప్ గా తీసుకొని ముందుకు పోతున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివించే తల్లిదండ్రులు మండలాలలో ఇతర తల్లిదండ్రులకు ఒక నిదర్శనమని వారు విద్యార్థి తల్లి దండ్రులకు తన అభి నందనలు తెలిపారు. విద్యార్థులు ఇంతటితో సంతృప్తి చెందకుండా జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిం చారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు మాట్లాడుతూ విజయోత్సవ కార్యక్రమానికి ముఖ్య కారణమైన విద్యార్థులకు ముందుగా అదనపు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తమ ఫలితాలు కనబరిచిన విద్యార్థులకు ప్రభుత్వం క్యాష్ అవార్డ్స్ , విద్యార్థి,తల్లిదండ్రులకు సన్మానం చేయాలని ఆదేశించ నైనదన్నారు. మన జిల్లాలో జిల్లా స్థాయిలో కనబరిచిన విద్యార్థులే కాకుండా మండల స్థాయి 1 , 2 , 3 వ స్థాయి టాపర్ల విద్యార్థుల ను కూడా ఎంపిక చేసి వారిని వారి తల్లి దండ్రులను సన్మానిం చాలని విద్యాశాఖ వినూత్న కార్య క్రమం చేపట్టిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు ఒక బ్రాండ్ అంబాసిడర్ అని అన్నారు. నేను కూడా ఒక ప్రభుత్వ పాఠశాలలో చదివి ఇప్పుడు ఒక ఉన్నత స్థాయిలో ఉన్నానని ఇది ఒక నిదర్శనంగా తీసుకొని ప్రతి ఒక విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని అదనపు కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రైవేటుకు దీటుగా విద్యాబోధన , మౌలిక సదుపాయాలు , సన్న బియ్యం , మెనూ ప్రకారం రుచికరమైన ఆహారం ప్రభుత్వం అందిస్తుం దన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి పాఠశాల ఉపాధ్యాయులు , ప్రధానో పాధ్యాయులు విద్యార్థుల జీవితానికి ఒక వెన్నుముకల ఉంటూ వారి చదువుకు అవసరమైన అన్ని సూచనలు చేస్తారన్నారు. మండలాల్లో ప్రభుత్వ పాఠశాలలో ఉత్తీర్ణత కనబరిచిన విద్యార్థుల ఫోటోలను కరపత్రాల పై ప్రచురించి ప్రభుత్వ పాఠశాల లో ఉత్తమ ఫలితాలు సాధించిన విషయం ప్రతి ఒక్క తల్లిదండ్రులు , విద్యార్థులు నిదర్శనంగా తీసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. జూన్ 2 నుండి ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం విద్యార్థుల జ్ఞాపక శక్తి మెరుగు పరిచేందుకు ఉదయం అల్పాహారం కూడా మొదలు పెట్టనుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి ఉచితంగా పుస్తకాలు ,షూ,స్కూల్ యూనిఫామ్ తదితరవి ప్రభుత్వం ఉచితంగా అందించి విద్యార్థుల సామర్థ్యాన్ని పెంచే దుకు ప్రభుత్వం అనేక సదు పాయాలు కల్పిస్తుందన్నారు. విద్యార్థులు పదో తరగతి ఫలితాలు ఒక ఇన్స్పిరేషన్ గా తీసుకొని జీవితంలో ముందుకు వెళ్లాలని కలెక్టర్ కోరారు. అనంతరం పదవ తరగతి , ఇంటర్మీడియట్,స్కూల్ గేమ్స్ ఫెడరేషన్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 9 మంది విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వం అంది స్తున్న రూ.10 వేల క్యాష్ అవార్డులు అందించి విద్యార్థులను , వారి తల్లి దండ్రులను ఘనంగా సన్మానించారు. తదుపరి మండల స్థాయిలో మండలానికి 3 టాపర్లను ఎంపిక చేసిన 51 మంది విద్యార్థిని ,విద్యార్థులను శాలువా మెమెంటోళతో ఘనంగా సన్మానించారు. తదుపరి ప్రభుత్వ పాఠశాలలో 90 శాతం పైన ఫేస్ రికగ్నైజేషన్ కనబరిచిన ఉపాధ్యాయులను ,ప్రధానోపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో జిల్లా విద్యా శాఖ అధికారి సత్య నారాయణ , జిల్లా ఉపాధి కల్పన అధికారి సాహితి , టీజీవో అధ్యక్షులు మందడి ఉపేందర్ రెడ్డి , ఎంఈవోలు,ప్రధానో పాధ్యాయులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థి తల్లిదండ్రులు,విద్యాశాఖసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ట్రైబల్ వెల్ఫేర్ గురుకులం ఇంటర్మీడియట్ లో స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహించిన ఆర్సిఓ అరుణ కుమారి







**భద్రాచలం/మన ప్రజావాణి (మే 16):** తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ సెక్రెటరీ సీతాలక్ష్మి ఆదేశాల మేరకు, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ సూచనల మేరకు ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల గిరిజన గురుకుల విద్యాలయాల ఇంటర్మీడియట్ బాలుర మొదటి సంవత్సరం కౌన్సిలింగ్ పగడబందీగా నిర్వహించడం జరిగిందని రీజినల్ కోఆర్డినేటర్ ఖమ్మం రీజియన్ బి. అరుణ కుమారి అన్నారు. శనివారం రోజు భద్రాచలం పట్టణంలోని గిరిజన సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో మొత్తం 539 సీట్ల గాను శనివారం రోజు బాలుర కౌన్సిలింగ్ 480 మందికి వివిధ కళాశాలలో తెలంగాణ గిరిజన గురుకుల బాలుర కళాశాల కృష్ణ సాగర్ , తెలంగాణ గిరిజన గురుకుల బాలురు కళాశాల కిన్నెరసాని, తెలంగాణ గిరిజన గురుకుల బాలుర కళాశాల దమ్మపేట, తెలంగాణ గిరిజన గురుకుల బాలుర కళాశాల గుండాల, తెలంగాణ గిరిజన గురుకుల బాలుర కళాశాల సింగరేణి , తెలంగాణ గిరిజన గురుకుల బాలురు కళాశాల తిరుమలాయపాలెం, ఆరు కళాశాలలో బాలురను కౌన్సెలింగ్ ద్వారా సీట్లు కేటాయించడం జరిగిందని అన్నారు. ఈ కౌన్సిలింగ్ ప్రక్రియలో వివిధ కళాశాలకు సంబంధించిన ప్రిన్సిపాల్సు బి.ఎల్ నారాయణరావు, జి హరికృష్ణ, భాస్కర్, ఎం.దేవదాస్, రమేష్, సీతారామ నాయక్, భద్రాచలం గిరిజన గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి, స్కూల్ ప్రిన్సిపాల్, హేమలత పాల్గొన్నారు వివిధ కళాశాలకు సంబంధించినటువంటి లెక్చరర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బస్టాండ్‌లో మజ్జిగ పంపిణీ

- కొట్టే లక్ష్మయ్య--మంగాదేవి దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా సేవా కార్యక్రమం





**మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, మే 16:**పెద్దపల్లి ఐటీఐ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కొట్టే లక్ష్మయ్య--మంగాదేవి దంపతుల 39వ వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం వాకర్స్ అసోసియేషన్ సభ్యులు వారికి ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పెద్దపల్లి బస్టాండ్‌లో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం వద్ద ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న వాకర్స్ ఇంటర్నేషనల్ డిప్యూటీ గవర్నర్ అన్నేడి వెంకటరెడ్డి మాట్లాడుతూ, వాకర్స్ ఇంటర్నేషనల్ సంస్థ ప్రపంచవ్యాప్తంగా 1600కు పైగా వాకర్స్, యోగా, లాఫింగ్, సైక్లింగ్, వ్యాయామ క్లబ్బులను కలిగి ఉందన్నారు. ఈ క్లబ్బుల సభ్యులు ఆరోగ్య పరిరక్షణతో పాటు పరస్పర స్నేహభావంతో సమాజ సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ అవసరమైన సందర్భాల్లో పేద ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలిపారు. ఈ ఏడాదే కరీంనగర్ కేంద్రంగా వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్--304 ఏర్పాటైందని, దీనికి గవర్నర్‌గా అన్నమనేని సుధాకర్ రావు ఎన్నికయ్యారని పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ డిస్ట్రిక్ట్ పరిధిలో 50 వాకర్స్ క్లబ్బులు కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. అలాగే ఐటీఐ గ్రౌండ్‌లో వాకర్స్ సౌకర్యార్థం ప్రభుత్వం రూ.90 లక్షలతో పక్కా వాకింగ్ ట్రాక్, లైటింగ్, యూరినల్స్ తదితర సదుపాయాలు, రూ.2 కోట్లతో స్విమ్మింగ్ పూల్, రూ.10 లక్షలతో 12 రకాల జిమ్ పరికరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ అభివృద్ధి పనులకు సహకరిస్తున్న స్థానిక ఎమ్మెల్యేకు, ఇటీవల ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లన్నకు వాకర్స్ అసోసియేషన్ మరియు వాకర్స్ ఇంటర్నేషనల్ తరఫున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ రాజమల్లు, కొమ్ము సుధాకర్, వి. దశరథం, టి. సత్తయ్య, కె. రమేష్, ఓ. గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో మిల్లర్ల నిలువు దోపిడీ..?

- నేలకొండపల్లి కూసుమంచి ముదిగొండ మిల్లుల్లో తరుగులు
- నష్టపోతున్న రైతులు.. పట్టించుకోని అధికారులు
- నగదు చెల్లింపులో కూడా ఆన్లైన్ల లో వసూళ్లు
- నగదు పట్టి కోత విధిస్తున్న మిల్లర్లు







**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి:**ఖమ్మం జిల్లాలో ప్రధానంగా నేలకొండపల్లి కూసుమంచి ముదిగొండ మండలాలలోని మిల్లర్లు రైతులను నిలువు దోపిడీ చేస్తున్నట్లు రైతు సంఘాలు సామాజిక కార్యకర్తలు రైతులు కౌవులు రైతులు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. ఇటీవల పాలేరు పర్యటనకు వచ్చిన సివిల్ సప్లై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి రైతు సంఘాల ప్రతినిధులు కూసుమంచి మండలంలో ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. ప్రధానంగా నేలకొండపల్లి ముదిగొండ కూసుమంచి మండలాలలోని మిల్లర్లు రైతుల అవసరాలను ఒడిసిపట్టి తరువుల పేరుతో కొర్రీలు పెడుతూ కొనుగోళ్లు చేస్తున్నట్లు రైతులు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. ముదిగొండ మండలంలోని సువర్ణాపురం ఓ రైస్ మిల్లు అమ్మపేట గ్రామపంచాయతీ పరిధిలోని ఓ రైస్ మిల్లుతోపాటు మరో గోడౌన్ కు చెందిన నిర్వహకులు తరుగుల పేరుతో 7 కేజీల నుండి 10 కేజీల వరకు కోతలు విధిస్తూ ఆన్లైన్ చెల్లింపులలో కూడా నగదును వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు విమర్శలు వినిపిస్తున్నాయి. కూసుమంచి మండలం నరసింహులగూడెం నేలకొండపల్లి మండలంలోని రైస్ మిల్ నిర్వాహకులు ఇదేవిధంగా వ్యవహరిస్తున్నట్లు రైతులు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. రైతులకు చెందిన ధాన్యమును చివరి గింజలకు కొనుగోలు చేస్తామంటూ ప్రభుత్వ పెద్దలు ప్రకటించి కొనుగోళ్లకు అధికారులను ఆదేశించి ఆ మేరకు ఏర్పాట్లు చేసినప్పటికీ సంబంధిత అధికారులు తనిఖీలు నిర్వహించకుండా కన్నెత్తి చూడటం లేదని దీంతో నష్టపోవాల్సి వస్తుందని రైతులు రైతు సంఘాల నేతలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు జిల్లా కలెక్టర్ స్పందించి మిల్లర్ల నిలువు దోపిడీని అరికట్టాలని తనిఖీలు నిర్వహించాలని రైతులు రైతు సంఘాల నేతలు కోరుతున్నారు. అధికారుల వివరణలు మరికొన్ని సమగ్ర వివరాలతో రేపటి కథనం..2 వేచి చూడండి...!

# ఉత్తరాంధ్ర నుంచి వలసలు వెళ్లేది లేదు..

- ఉపాధి కోసం. ఉత్తరాంధ్ర కు వచ్చే అవకాశాలు ఉన్నాయి.
- విశాఖ లో గోగుల్ సెంటర్లు శంకు స్థాపన చేశాము.
- పిల్లలు భారము కాదు..పిల్లలుంటే కుటుంబానికి సంపద వస్తుంది..
- ముగ్గురిని కంటే ముప్పై వేలు రూపాయలు ఇస్తాము
- నలుగురిని కంటే నలబై వేల రూపాయలు వరకు ఇస్తాము
- రాష్ట్రాము పరిశుభ్రంగా ఉంచడమే అందరి బాధ్యత.
- నరసన్నపేట సభలో సీఎం చంద్రబాబు నాయుడు.










**నర్సన్న పేట /పలాస ప్రజావాణి ప్రతినిధి :**రాష్ట్రాన్నిపరిశుభ్రంగా ఉంచడమే స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమాన్ని విస్తృతంగా కొనసాగిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. శనివారం శ్రీకాకుళం జిల్లా నరసన్నపేటలో ప్రజా వేదికలు పారిశుధ్య కార్మికులను, వచ్చే రథం సిబ్బందిని సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రాన్ని గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంలో వారి కృషి అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు పారిశుధ్య కార్మికులను గౌరవించి సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన స్టాల్స్ ను ముఖ్యమంత్రి పరిశీలించారు అనంతరం నరసన్నపేటలో నిర్వహించిన సభలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో జనాభా తగ్గుదల సమస్యగా మారింది. "పిల్లలు భారం కాదు వాళ్లే మన సంపద"మూడో బిడ్డ పుట్టిన వెంటనే రూ.30 వేలు అందిస్తాం. నాలుగో బిడ్డ పుట్టిన వెంటనే రూ40 వేలు ఇస్తాం అని చంద్రబాబు ఈ సందర్భంగా ప్రకటించారు. అదేవిధంగా తల్లికి వందనం పథకంలో ప్రస్తుతం ఇస్తున్న రూ15 వేలు సాయాన్ని కూడా పెంచే ప్రయత్నం చేస్తామని చంద్రబాబు వెల్లడించారు. ప్రతి విద్యార్థి తల్లి ఖాతాలో నేరుగా ఆర్థిక సాయం అందించడమే ఈ పథకం ముఖ్య లక్ష్మని ఆయన వెల్లడించారు. రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని వెల్లడించారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్రంలో వివిధ కంపెనీలను రప్పించి ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గ్రామాల్లో పొడి తడి చెత్తలను సంపద తయారీ కేంద్రాల్లో వినియోగించి తద్వారా గ్రామ పంచాయతీల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు చంద్రబాబు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో అచ్చం నాయుడు కేంద్రమంత్రి రామ్ మనోహర్ నాయుడు, జిల్లా కలెక్టర్ తో పాటు ఇతర అధికారులు వివిధ ప్రాంతాలకు చెందిన ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు అధికారులు టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

# పరోక్షసేవగా బయలువీరభద్రస్వామివారి విశేషపూజ



**నంద్యాల జిల్లా శ్రీశైలం మే 16 (ప్రజావాణి )**ఈ రోజు( 16.05.2026) అమావాస్యను పురస్కరించుకుని శ్రీశైలక్షేత్ర పాలకుడైన శ్రీబయలు వీరభద్రస్వామి వారికి దేవస్థానం విశేషపూజలను నిర్వహిస్తున్నది. ఈ సాయంకాలం పూజాదికాలు నిర్వహించబడుతాయి ప్రతీ మంగళవారం, అమావాస్యరోజులలో ఈ విశేషార్చనను జరిపించడం జరుగుతోంది.కాగా అమావాస్య రోజున భక్తులు కూడా పరోక్షసేవగా ఈ అర్చనను జరిపించుకునే అవకాశం కల్పించబడింది.ఈ రోజు పరోక్షసేవ ద్వారా 28 మంది భక్తులు ఈ విశేషపూజలను జరిపించుకుంటున్నారు. తెలుగు రాష్ట్రాల నుండేకాకుండా కర్ణాటక, తమిళనాడు, న్యూ ఢిల్లీ తదితర ప్రదేశాల నుండి కూడా భక్తులు ఈ పూజలను జరిపించుకుంటున్నారు.కాగా ఈ పూజాదికాల కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతి పూజను నిర్వహించబడుతుంది. ఈ పూజాదికాలలో పంచామృతాలతోనూ, బిల్వోదకం, కుంకుమోదకం, హరిద్రోదకం, భస్మోదకం, గంధోదకం,పుష్పోదకం,శుద్ధజలాలతో వీరభద్రస్వామివారికి అభిషేకం జరిపించబడుతుంది. ఈ స్వామి ఆరాధన వలన గ్రహదోషాలు నివారించబడుతాయని, అరిష్టాలన్నీ తొలగి పోతాయని, ఎంతటి క్లిష్ట సమస్యలైనా పరిష్కరించబడతాయని, ప్రమాదాలు నివారించబడతాయని, సర్వకార్యానుకూలత లభిస్తుందని, అభీష్టాలు సిద్ధిస్తాయని పండితులు పేర్కొంటున్నారు.కాగా ఈ పరోక్షసేవ ప్రత్యక్ష ప్రసారాలను వీక్షించేందుకు వీలుగా ప్రసార వివరాలు, ప్రసారాల సమయం మొదలైనవాటిని ఎప్పటికప్పుడు సేవాకర్తలకు తెలియజేయడం జరుగుతుంది. సేవాకర్తలేకాకుండా భక్తులందరు కూడా వీటిని శ్రీశైలటి.వి / యూ ట్యూబ్ ద్వారా వీక్షించే అవకాశం కల్పించబడుతుంది. ఇతర వివరములకు దేవస్థానం సమాచార కేంద్ర ఫోన్ నంబర్లు 83339 01351 / 52 / 53 / లను సంప్రదించవచ్చును

# రాజనాలబండపై జోరుగా సత్యప్రమాణాలు

- అమావాస్య సందర్భంగా భారీగా తరలివచ్చిన భక్తులు





**మన ప్రజావాణి చౌడేపల్లి, మే 16:**అన్నమయ్య జిల్లా చౌడేపల్లి మండలంలోని సత్యప్రమాణాలకు ప్రసిద్ధి చెందిన రాజనాలబండ శనివారం భక్తులతో కిక్కిరిసింది. అమావాస్య సందర్భంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి, లక్ష్మీ నరసింహస్వాములను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రధాన అర్చకులు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో అభిషేకాలు, ప్రత్యేక అర్చనలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఆలయ పరిసరాల్లో భక్తులు కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు.రాజనాలబండపై జరిగే సత్యప్రమాణాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని భక్తులు తెలిపారు. కుటుంబ, ఆస్తి వివాదాల పరిష్కారం కోసం పలువురు దేవుడి సాక్షిగా సత్యప్రమాణాలు చేశారు.భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయ నిర్వాహకులు తాగునీరు, క్యూలైన్లు, పార్కింగ్ ఏర్పాట్లు చేయగా, పోలీసులు భద్రతా చర్యలు చేపట్టారు.

## దివంగత కాంగ్రెస్ నేత కుటుంబ సభ్యులకు పరామర్శకాంగ్రెస్ పార్టీ పక్షాన కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటాం

- కరీంనగర్ డిసిసి మైనారిటీ విభాగం చైర్మన్ మొహమ్మద్ తాజుద్దీన్



**జమ్మికుంట మే 16 (ప్రజావాణి):**కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపల్ పరిధికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మొహమ్మద్ సలీం ఈ నెల నాలుగో తేదీన రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందుతూ ఈ నెల పద్నాలుగు తేదీన తుదిశ్వాస విడిచాడుకాగా ఈరోజు కరీంనగర్ డిసిసి మైనారిటీ విభాగం చైర్మన్ మొహమ్మద్ తాజుద్దీన్ సలీం కుటుంబ సభ్యులను పరామర్శించిన సందర్భంగా మాట్లాడుతూ సలీం కాంగ్రెస్ పార్టీలో నిబద్ధతతో కూడిన కార్యకర్త అని పార్టీ కష్టకాలంలో సైతం పార్టీ పక్షాన నిలబడిన సందర్భాలను గుర్తు చేశారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటాం అని భరోసా ఇచ్చారుఈ సందర్భంగా ఆయన వెంట మొహమ్మద్ కలీమొద్దీన్ మొహమ్మద్ అజీమ్ లాయఖ్ ఖాద్రీ, సలీం పాష తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న ఎస్బిఐ మారేపల్లి ప్రశాంత్ కి ఘన సన్మానం





**రామగిరి,మన సమగ్ర ప్రజావాణి మే 16:**రామగిరి మండలం సెంటినరీ కాలనీ లోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో పని చేస్తున్న అసిస్టెంట్ మేనేజర్ మారేపల్లి ప్రశాంత్ బదిలీపై వెళ్తున్న సందర్భంగా ఘనంగా సన్మానించడం జరిగింది. బ్యాంకులో ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ, ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించిన ప్రశాంత్ ని ఖాతాదారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మాజీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్,మాజీ జెడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి, సత్యనారాయణ గౌడ్, గుండం రవి,తీగల శ్రీధర్, బ్యాంక్ సిబ్బంది అసిస్టెంట్ మేనేజర్ శ్రీకాంత్,రాజు,కే.రాజారామ్, శ్రీహరి,ఎం.ప్రత్యూష క్యాషియర్,కార్తీక్ పాల్గొన్నారు. మారేపల్లి ప్రశాంత్ కి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని కోరుకుంటున్నామని తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి...



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మే 16 :**తేదీ 16 శనివారం రోజున మోటకొండూర్ మండలం ఆరేగూడెం గ్రామానికి చెందిన బరిగెల భాను ప్రసాద్ ఫిర్యాదు మేరకు , తేదీ 16.05.2026 న తన తండ్రి బరిగెల నర్సింహులు తండ్రి బిక్షపతి , వయస్సు: (51సం.) లు , తన తల్లి బరిగెల నవనీత భర్త నర్సింహులు , వయస్సు (46 సం.) లు భువనగిరి పట్టణం లో తమ స్వంత పని నిమిత్తం వారి యొక్క బైక్ బేయరింగ్ నెంబర్ టీఎస్ 05 జుడీ 2922 మీద వెళ్తుండగా , మధ్యాహ్నం 12:30 గంటల సమయంలో మాసుకుంట పరిధిలోని టపాకాయల షాపు వద్దకు రాగా , అదే సమయంలో రాయగిరి నుంచి భువనగిరి వైపు వెళ్తున్న మట్టి లోడుతో ఉన్న టిప్పర్ బేయరింగ్ నెంబర్ TG 08 W 1467 డ్రైవరు తన టిప్పర్ ను అతి వేగంగా , అజాగ్రత్తగా వచ్చి తన తల్లితండ్రులు ప్రయాణిస్తున్న బైక్ ను వెనుక నుంచి డీకొట్టగా , బైక్ మీద ఉన్న ఇద్దరు కింద పడిపోగా , వెనుక కూర్చున్న తన తల్లి తలకు తీవ్ర గాయాలు అయి అక్కడికక్కడే మరణించిందని , తన తండ్రికి చేతులకు , కుడి భుజానికి , కుడి పక్క టేముకులకు , శరీర ఇతర భాగాలకు గాయాలు అయయని , టిప్పర్ డ్రైవరు పేరు తెలుసుకోగా తుమ్మల రామచందర్ తండ్రి నర్సయ్య గ్రామం వడపర్తి అని తెలిసి నదని ఫిర్యాదు ఇవ్వగా , పై ఫిర్యాదు మేరకు భువనగిరి రూరల్ పోలీసు స్టేషన్ ఎస్ హెచ్ ఓ ఎం. అనిల్ కుమార్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పంచనామా నిర్వహించిన అనంతరం ముక్తదేహాన్ని వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

# బకాయి వేతనాలు విడుదల చేయాలి



**మంథని నియోజక వర్గం, మే 16, ప్రజావాణి:** మంథని మండలం నాగారం గ్రామంలో చెరువు కట్టపై జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఈరోజు వ్యవసాయ కార్మిక సంఘం పరిశీలించింది. ఈ సందర్భంగా కూలీలతో మాట్లాడిన జిల్లా కార్యదర్శి బూడిద గణేష్, నెలల తరబడి బకాయి వేతనాలు చెల్లించకపోవడం వల్ల కూలీలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఎర్రటి ఎండలో రెండు పూటల ఫోటో విధానం కారణంగా ఎక్కువసేపు పని చేయాల్సి వస్తోందని, వారానికి పే స్లిప్పులు ఇవ్వడం లేదని, అవసరమైన పనిముట్లు కూడా అందించడం లేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఈ విధానాలపై పునరాలోచన చేసి, గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని బలోపేతం చేయాలని, కూలి రూ.800కు పెంచాలని, పని దినాలను 200 రోజులకు పెంచాలని, రెండు పూటల ఫోటో విధానాన్ని రద్దు చేయాలని, కూలీలకు భీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# 33 జిల్లాల్లో తెలంగాణ ఉద్యమ కారుల యాత్రకు సిద్ధం



**మంథని నియోజక వర్గం, మే 16, ప్రజావాణి:** తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్ నాయకులు, నాయకురాళ్లు, కళాకారులకు ఉద్యమ నమస్కారాలు. గత 9 సంవత్సరాలుగా ఫోరమ్ చేస్తున్న ఉద్యమం ఫలితాలు కనిపిస్తున్నాయని, నేడు కమిటీ ఏర్పాటు కావడం ముఖ్యమైన ముందడుగని ఫౌండర్ చైర్మన్ డా. చీమ శ్రీనివాస్ తెలిపారు. ప్రతి నిజమైన తెలంగాణ ఉద్యమకారుడు గుర్తింపు పొందాలని, వారికి తగిన ఫలాలు అందాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి పొన్నం ప్రభాకర్ కు ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో ఉద్యమ యాత్ర నిర్వహించాలని ఫోరమ్ నిర్ణయించిందని, ఈ యాత్రకు సంబంధించి ఉద్యమకారులు తమ సూచనలు అందించాలని ఆయన కోరారు.

# మాజీ మున్సిపల్ పారిశుధ్య కార్మికుడు గుండేటి కొమురయ్యకు నివాళి

- మున్సిపల్ చైర్మెన్ నుగిల్ల మల్లయ్య





**మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, మే 16:** గత కొన్ని సంవత్సరాలుగా పెద్దపల్లి గ్రామపంచాయతీ నుండి మున్సిపాలిటీ వరకు పారిశుధ్య కార్మికునిగా సేవలందించి పదవీ విరమణ పొందిన గుండేటి కొమురయ్య అనారోగ్య కారణాలతో నిన్న మరణించారు. ఈ సందర్భంగా ఈరోజు మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. కొమురయ్య మున్సిపల్ పరిధిలో పారిశుధ్య సేవలలో నిబద్ధతతో పనిచేశారని, ఆయన సేవలను గుర్తు చేసుకుంటూ మల్లయ్య సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఈర్ల స్వరూప సురేందర్, నాయకులు అక్కపాక తిరుపతి, కన్నూరి అంజి తదితరులు పాల్గొన్నారు.

# జల ధార జల హారతి పనులు తనిఖీ.



తవణంపల్లి మండలంలోని కొండరాజు కాలువ పంచాయతీ మరియు ఎగువ తానంపల్లి పంచాయితీల పరిధిలో, మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు, రవికుమార్ తనిఖీ చేయడం జరిగింది. అనంతరం ఉత్తర బ్రాహ్మణపల్లి చెరువు ఫీడర్ ఛానల్ లో పూడిక తొలగింపు పనులను, మరియు పనుల పురోగతి నాణ్యత వేతన దారుల హాజరు పట్టిక, క్షేత్ర స్థాయిలో పనులను సమీక్షించారు. అనంతరం పనిచేస్తున్న వేతన దారులను ఉపాధి హామీ పథకం సిబ్బందితో మాట్లాడి పని గంటలు రోజువారి సగటు వేతనం, సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ పనులలో భాగంగా వేసవి తీవ్రత దృష్ట్యా వేతన దారులకు మజ్జిగ మరియు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను ఆయన అందజేసి, పనిచేయు స్థలములో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అలాగే జలధార – జల హారతి పథకం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని వివరిస్తూ ఫీడర్ ఛానల్ లో శుభ్రపరచడం, వాటి పునరుద్ధరణ వర్షాకాలంలో చెరువులు నిండేందుకు ఇవి ఎంతో దోహద పడతాయని తెలిపారు. మండలంలో పనిచేస్తున్న వేతన దారుల సంఖ్యను పెంచాలని, ఎన్ ఎం ఎస్ హాజరు నమోదు లక్ష్యాలను అనుగుణంగా నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. చెరువుకు చానల్లో మ్యాపింగ్ పూర్తిచేసి అన్ని గ్రామపంచాయతీలలో పనులు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ వేణుగోపాల్, ఇరిగేషన్ ఇంజనీరింగ్ కన్సల్టెంట్ రమ్య, ఉపాధి హామీ పథకం సాంకేతిక సహాయకులు దేవరాజు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# బకాయి వేతనాలు విడుదల చేయాలి.



**మన ప్రజావాణి. మంతని ప్రతినిధి.** మంథని మండలం నాగారం గ్రామ చెరువు కట్టపై జరుగుతున్న ఉపాధి హామీ పనులను వ్యవసాయ కార్మిక సంఘం పరిశీలించింది కూలీలతో మాట్లాడడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి బూడిదగణేష్ మాట్లాడుతూ కూలీల నెలల తరబడి బకాయి వేతనాలు పేరుకుపోయాయని రెండు పూటల ఫోటో విధానం వలన ఎర్రటి ఎండలో మగ్గాల్సిన పరిస్థితి ఉందని వారానికి పే స్లిప్పులు ఇవ్వడం లేదని కూలి 800 రూపాయలు పెంచాలని పని దినాలు 200 రోజులు పెంచాలని బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కూలీలు పాల్గొన్నారు

# ట్రాఫిక్ సమస్యలపై ఫైర్ అయిన ఎస్ఐ బి. శ్రీకాంత్ గౌడ్

- రోడ్ల ఆక్రమణలపై కఠిన హెచ్చరికలు జారీ చేసిన ఎస్సై
- గరిడేపల్లి ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ప్రత్యేక చర్యలు



**గరిడేపల్లి ప్రజావాణి మే 16:** గరిడేపల్లి నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ బి . శ్రీకాంత్ గౌడ్ వచ్చిన నాలుగు రోజులకే తన మార్క్ చూపిస్తున్నారు. మండల కేంద్రంలోని ట్రాఫిక్ సమస్యలను గుర్తించేందుకు ఆయన స్వయం మెయిన్ సెంటర్ నుంచి కల్మ ల్ చెరువు రోడ్ వరకు నడుచుకుంటూ పరిశీలించారు. రోడ్లపై వ్యాపారాల విస్తరణ, ఎక్కడపడితే అక్కడ వాహనాల పార్కింగ్ వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గమనించారు. పార్కింగ్‌కు కేటాయించిన హద్దులు దాటి రోడ్డుపై వ్యాపారాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వ్యాపారులకు హెచ్చరించారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా కల్పించేందుకు చర్యలు చేపడుతున్న ఎస్ఐ బి. శ్రీకాంత్ గౌడ్ ను స్థానికులు అభినందిస్తున్నారు.

# ప్రభుత్వం ఇచ్చిన ఉచిత చేప పిల్లలు కూడా కాంట్రాక్టర్ పాలు...?

- మత్స్యకారులకు దక్కింది మాత్రం శూన్యమేనా...?
- నల్ల చేపలు సైతం దర్జాగా వేట..? లబోదిబో మంటున్న మత్స్యకారులు...!
- పందిళ్ళపల్లి మత్స్య సొసైటీలో ప్రక్షాళన జరిగేనా..?
- లీజు పొందేందుకు
- కూర చేపలు విందులే పెట్టుబడి గా మారిందా..?
- మత్స్యకార సంఘాలలో లీజు గలీజులు..?
- మత్స్యకారుల జీవనోపాధికి గండి.. పట్టించుకోని అధికార యంత్రాంగాలు..?
- మన ప్రజావాణి ప్రత్యేక సమగ్ర కథనం...6




**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :** ఖమ్మం జిల్లాలో కుంటలు మొదలు చెరువులు మేజర్ చెరువులలో అక్రమ పద్ధతిలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అంగ బలం అర్థబలం పరపతి పలుకుబడితో మత్స్యకార సంఘాల లో పెట్టుబడిదారులు కొందరు మత్స్యకారులు కుమ్మక్కై లీజులు పొందేందుకు మత్స్యకార సంఘాలలో ప్రత్యక్షంగా జోక్యం చేసుకోని మత్స్యకారుల సంఘాలను చిన్నా బిన్నం చేస్తున్నట్లు జిల్లావ్యాప్తంగా విమర్శలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అందిన సమాచారం మేరకు కొన్ని చెరువుల్లో లీజులు పొందిన కాంట్రాక్టర్లు మందు విందుతో డబ్బులను ఎరగవేసి రంగ ప్రవేశం వేసి సంఘాలలో వర్గాలు సృష్టించి మెజార్టీ ఉన్న మెజార్టీ లేకపోయినా ఒక వేలిముద్రలతో లీజులు పొంది కోట్లాది రూపాయల మత్స్య సంపదను ప్రతి సంవత్సరం కొల్లగొడుతున్నట్లు ఆరోపణలు విమర్శలు వినిపిస్తున్నాయి. ఏడాది ఖమ్మం జిల్లాలో కోట్ల రూపాయల మత్స్య సంపద వచ్చినట్లు ప్రభుత్వ రికార్డులు స్పష్టం చేస్తున్న నేపథ్యం. ఉమ్మడి రాష్ట్రం నుండి తెలంగాణ రాష్ట్ర వరకూ కాంట్రాక్టర్ వ్యవస్థ లేకపోయినప్పటికీ అక్కడక్కడ అధికారుల అండదండలతో రాజకీయ పరపతి పలుకుబడి అర్థ బలం అంగ బలం తోడు కావడంతో లీజులు పొందుతున్నట్లు జిల్లా మత్స్యకారులు ఆరోపిస్తున్నారు. ఖమ్మం జిల్లాలో కొన్ని సంఘాలకు నేటికీ కూడా ఎన్నికలు నిర్వహించని దుస్థితి ఉందని మత్స్యకారులు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. ప్రధానంగా ఖమ్మం జిల్లా చింతకాని మండలం పందిళ్ళపల్లి మత్స్యకార సహకార సంఘంలో గత కొన్ని సంవత్సరాలుగా కాంట్రాక్టర్ల గా అవతారం ఎత్తిన కొందరు మత్స్యకారులు మత్స్యకారుల జీవనోపాధిని దెబ్బతీస్తున్నట్లు జిల్లా రాష్ట్రస్థాయిలో ఫిర్యాదులు అందిన సంగతి తెలిసిందే. ఈ సంఘం లో జరుగుతున్న జరిగిన అవినీతి అక్రమాలపై మన ప్రజావాణి పలు సంచలన కథనాలు అందించిన సంగతి ఖమ్మం జిల్లా ప్రజలకు పాఠకులకు అధికార యంత్రాంగాలకు తెలిసిందే. అయినప్పటికీ సంబంధిత జిల్లా స్థాయి అధికారులు పెద్దగా పట్టించుకోకపోవడం వెనుక అనేక ఆరోపణలు విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ ఏడాది జూన్ నెలలో ప్రభుత్వ ఉచిత చేప పిల్లల పథకమును సద్వినియోగం చేసుకొని చెరువుతోపాటు కుంటల్లో వదులుకో ని జీవన ఉపాధి పెంపొందించుకునేందుకు మత్స్యకారులు జనరల్ బాడీ సమావేశంలో పాలకవర్గం ఆధ్వర్యంలో తీర్మానం చేసి ఆ తీర్మానాన్ని జిల్లా కలెక్టర్కు మత్స్యశాఖ సహాయ సంచాలకులకు పందిళ్ళపల్లి మత్స్యకారులు పాలకవర్గం వినతి పత్రం దరఖాస్తు అందించి నప్పటికీ కొందరు కాంట్రాక్టర్లు మళ్లీ రంగ ప్రవేశం చేసి చెరువులు ఎట్లాగైనా హ స్తగతం చేసుకోవాలని తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది ఆ ప్రయత్నాలలో భాగంగా ఇటీవల పందిళ్లపల్లి గ్రామపంచాయతీ వద్ద సమావేశం నిర్వహించి అగ్రిమెంట్ చేసుకునేందుకు తీవ్రంగా ప్రయత్నం చేసి మత్స్యకారుల నుండి వ్యతిరేకత నిరసన వ్యక్తం కావడంతో ఆ ప్రయత్నాలు విఫలమైనట్లు తెలిసింది. కాగా అక్కడక్కడ లీజులు పొందిన కాంట్రాక్టర్లు తెల్ల చేపలను మాత్రమే వేట కొనసాగించాలనే ప్రైవేటు ఒప్పందాలు ఉన్నప్పటికీ అక్కడక్కడ ప్రభుత్వం ఇచ్చిన ఉచిత చేపలు తో పాటు నల్ల చేపలను కూడా మత్స్యకారులకు వాటా ఇవ్వకుండా అన్యాయం చేస్తున్నట్లు ఆరోపణలు విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులు స్పందించి దళారీ వ్యవస్థ లేని మత్స్యకార సంఘాలను బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకోవాలని జిల్లా మత్స్యకారులు పందిళ్ళపల్లి మత్స్యకారులు ఒక ప్రకటనలో వేడుకుంటున్నారు.

# చదువు ఉంటే సరిపోదు... జ్ఞానం కావాలి!

**హైదరాబాద్/మన ప్రజావాణి (మే16):** నేటి ఆధునిక సమాజంలో అక్షరాస్యత శాతం పెరుగుతోంది. పెద్ద పెద్ద డిగ్రీలు పొందిన వారు, సమాజంలో ఉన్నత హోదాల్లో ఉన్నవారు కూడా అశాస్త్రీయమైన నమ్మకాల వైపు పరుగులు తీయడం మనం చూస్తూనే ఉన్నాం. ఒక పీహెచ్.డి చేసిన వ్యక్తి కాళ్ళకి నల్ల దారం కట్టుకోవడం, ఐఏఎస్ ఆఫీసర్లు తమ సమస్యల పరిష్కారం కోసం బాబాల కాళ్ళు మొక్కడం, సైన్స్ బోధించే ఉపాధ్యాయులే అదృష్టం కోసం రంగురాళ్ల ఉంగరాలు ధరించడం నేడు సర్వసాధారణమై పోయింది. ఈ విరుద్ధ ప్రవర్తనకు కారణం ఏమిటి? చదువు అంటే కేవలం సమాచారాన్ని సేకరించడమేనా లేక జీవితాన్ని మార్చే జ్ఞానమా? చాలామంది 'చదువు' (ఎడ్యుకేషన్) కి 'జ్ఞానం' (విస్డం) కి మధ్య ఉన్న తేడాను గుర్తించలేకపోతున్నారు. ప్రస్తుత విద్యావ్యవస్థలో చదువు అనేది కేవలం ఉద్యోగం సంపాదించడానికి, సమాచారాన్ని మెదడులో నింపుకోవడానికి ఒక సాధనంగా మారిపోయింది. అందుకే చదువుకున్న వారు కూడా తమ వ్యక్తిగత జీవితంలో భయాందోళనలకు లోనైనప్పుడు, తర్కాన్ని పక్కన పెట్టి మూఢనమ్మకాల సంకెళ్లను ఆశ్రయిస్తున్నారు. చదువు అనేది జ్ఞానాన్ని వెతికే ఒక మార్గం మాత్రమే తప్ప, డిగ్రీ సర్టిఫికేట్ రాగానే జ్ఞాని అయిపోయినట్లు కాదు. నేటి పాఠ్యాంశాలు విద్యార్థులకు సమాధానాలు వెతకడం నేర్పిస్తున్నాయి కానీ, ప్రశ్నలు వేయడం నేర్పించడం లేదు. నిజమైన విజ్ఞాన శాస్త్రం (సైన్స్) పుట్టిందే 'ఎందుకు? ఏమిటి? ఎలా?' అనే ప్రశ్నల నుండి. మెదడులోని మూఢత్వపు బూజును దులిపేయాల్సిన విద్యావ్యవస్థ, కేవలం ర్యాంకుల కోసం పాకులాడుతోంది. ఫలితంగా శాస్త్రవేత్తలు చంద్రమండలం మీదికి రాకెట్లు పంపుతూ, మరోపక్క రాహుకాలం, గుళిక కాలం చూసుకునే వింత పరిస్థితి ఏర్పడింది. ప్రశ్నించే శక్తి లోపించినప్పుడు ఎంతటి మేధావి అయినా అజ్ఞానపు చీకటిలో చిక్కుకుపోతాడు. అయ్యప్ప మాలలు, అంజనేయ మాలలు వేయడం లేదా ఇతర మతపరమైన ఆచారాలను గుడ్డిగా అనుసరించడం వెనుక ఉన్నది భక్తి కంటే 'భయమే' ఎక్కువ. ఏదైనా గ్రహాలు తమను ఇబ్బంది పెడతాయేమో, ఏదైనా మాల వేయకపోతే ఆ దేవుడు కోపగిస్తాడేమో అనే అభద్రతా భావం మనిషిని బానిసగా మారుస్తోంది. జ్ఞానం అనేది ఈ భయాన్ని








పోగొట్టాలి. తన మీద తనకు నమ్మకం లేని వాడే బయటి శక్తుల మీద, రంగురాళ్ల మీద ఆధారపడతాడు.

రేపటి తరం పిల్లలకైనా మనం నిజమైన జ్ఞానాన్ని అందించాలి. అందుకు ఈ క్రింది మార్పులు అవసరం:

శాస్త్రీయ దృక్పథం (సైంటిఫిక్ టెంపర్ ): ఏ విషయాన్నైనా రుజువు లేకుండా నమ్మకూడదనే స్పృహను పిల్లల్లో కలిగించాలి.

విమర్శనాత్మక ఆలోచన: ఎదుటివారు చెప్పింది గుడ్డిగా వినకుండా, దాని వెనుక ఉన్న లాజిక్‌ను విశ్లేషించే శక్తిని అందించాలి.

ఆత్మవిశ్వాసం: తన శ్రమను, తన మేధస్సును నమ్ముకోవడం నేర్పాలి.

మెదళ్లకు పదును పెట్టి, అందులోని అజ్ఞానాన్ని, భయాన్ని బయటకు తీయగలిగే విద్యా విధానం నేడు అవసరం. చదువు మనిషిని స్వతంత్రుడిగా చేయాలి తప్ప, పాతకాలపు మూఢనమ్మకాలకు కొత్త రూపాల్లో బానిసను చేయకూడదు. జ్ఞానం అంటే లోకాన్ని తెలుసుకోవడం మాత్రమే కాదు, తనను తాను తెలుసుకోవడం, భయాన్ని జయించడం. భయం లేని బ్రతుకే నిజమైన బ్రతుకు.. ఆ దిశగా మన విద్యా లక్ష్యాలు ఉండాలి.

"మనుషులుగా మారుదాం!

మనిషిగా జీవిద్దాం!" సమాజంలో ప్రజా శ్రేయస్సు కోరే సీనియర్ జర్నలిస్టు ధారావత్ గణేష్ నాయక్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.

# మాక్ ఎక్సర్సైజ్‌కు పటిష్ట ప్రణాళిక

- అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :** మే 18న ఉదయం 8 గంటల నుండి నిర్వహించనున్న మాక్ ఎక్సర్సైజ్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు పటిష్ట ప్రణాళిక సిద్ధం చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. వరద ప్రమాదాలు సంభవించినప్పుడు స్పందించాల్సిన తీరుపై జిల్లాలో మాక్ ఎక్సర్సైజ్ నిర్వహించాలని, దీనికి సంబంధించి చేయాల్సిన ఏర్పాట్ల పై అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్షించి పలు సూచనలు చేశారు. అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ విపత్తులనిర్వహణ అథారిటీ సూచనలు, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని మున్నేరు వరదలు లేదా ఇతర భారీ వరదలు సంభవించినప్పుడు అధికార యంత్రాంగం స్పందించాల్సిన తీరు పై మాక్ ఎక్సర్సైజ్ మే 18న నిర్వహణకు సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. జిల్లాలోని నీటి వనరులపై నిరంతరం నిఘా, భారీ వరదల సమయంలో నీటి విడుదల కోసం ఎగువ, దిగువ ప్రాంతాలతో సమన్వయం, విపత్తుల సమయంలో వెంటనే



ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్డిఆర్ఎఫ్, ఆపద మిత్ర వంటి విపత్తు స్పందన బృందాలకు సమాచారం చేరేలా వ్యవస్థ సిద్ధంగా ఉండాలని తెలిపారు. సహాయక శిబిరాలు, ప్రజల తరలింపు, అత్యవసర వైద్య సేవలు, అగ్నిమాపక చర్యలు, కమ్యూనికేషన్ వ్యవస్థలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో



ఎస్ఐ లు ఏ.విశ్వతేజ, పి.వెంకటేష్, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# యువజన,క్రీడా వారోత్సవాల నిర్వహణకు విస్తృత ఏర్పాట్లు చేయాలి

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు
- 18 నుంచి 23 వరకు యువజన, క్రీడా వారోత్సవాలు



**రాజన్న సిరిసిల్ల,/ప్రజావాణి :**ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక -- 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 18 నుంచి మే 23 వ తేదీ వరకు నిర్వహించనున్న యువజన, క్రీడా వారోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఆదేశించారు. శనివారం ఆయన సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా యువజన, క్రీడా వారోత్సవాల నిర్వహణ, జిల్లా స్థాయి సభల నిర్వహణకు చేయాల్సిన ఏర్పాట్లపై టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా ఈ నెల 18 నుంచి 23 వ తేదీ వరకు ప్రతీ జిల్లాలో కార్యక్రమాలు ఘనంగా నిర్వహించాలని ఆదేశించారు.ప్రతి కార్యక్రమంలో యువత అధిక సంఖ్యలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని జాబ్ మేళాలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, క్రీడా పోటీలు, తదితర కార్యక్రమాలు సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. జిల్లాల వారీగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఈ నెల 22 వ తేదీన నిర్వహించే జిల్లా స్థాయి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సభల నిర్వహణపై మార్గదర్శనం చేశారు.2కె రన్, సాంస్కృతిక కార్యక్రమాలు, యువజన ఉపాధి అవకాశాలకు సంబంధించిన కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ లక్ష్యాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాలను విజయవంతం చేయాలని ప్రధాన కార్యదర్శి ఆదేశించారు.అనంతరం జిల్లాలో యువజన, క్రీడా వారోత్సవాల నిర్వహణ, అలాగే ఈ నెల 22 వ తేదీన ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి సభ విజయవంతం చేసేందుకు చేయాల్సిన ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమీక్ష నిర్వహించారు. జిల్లాలో యువతను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయాలని, ప్రణాళిక ప్రకారం మే 18వ తేదీన అంబేద్కర్ విగ్రహం నుంచి బతుకమ్మ ఘాట్ వరకు ఉదయం 6:30 గంటలకు 2 రన్ నిర్వహణ, మే 19 వ తేదీన ఐడిఓసీ లో కెరీర్ ఢ నైపుణ్యాభివృద్ధి నిర్వహించి, ఉపాధి అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి, కెరీర్ మార్గదర్శకత్వంపై యువతకు అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 21 వ తేదీన సిరిసిల్ల లోని మినీ స్టేడియంలో క్రీడా దినోత్సవంలో భాగంగా కబడ్డీ, వాలీబాల్, కరాటే, షటిల్ బ్యాడ్మింటన్ వంటి పోటీలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ నెల 22 వ తేదీన ఉదయం వేములవాడలోని లక్ష్మీనరసింహాస్వామి ఆలయం, హరిత హోటల్ సమీపంలోని పరిసరాలలో స్వచ్ఛ తెలంగాణ కార్యక్రమం చేపట్టనున్నట్లు, అనంతరం కరీంనగర్ లోని మ్యూజియం సందర్శన ఉంటుందని తెలిపారు. అదే రోజు సాయంత్రం సిరిసిల్ల కొత్త చెరువు వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

ఈ నెల 23వ తేదీన జాబ్ మేళా

మే 23న సిరిసిల్ల బైపాస్ రోడ్డులోని కె కన్వెన్షన్ హాల్లో ఉదయం 9 గంటల నుంచి ఉద్యోగ సాధన పేరుతో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు.జిల్లాలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.22 వ తేదీన ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా స్థాయిలో నిర్వహించే సభకు అన్ని ఏర్పాట్లు చేయాలని, ప్రజాప్రతినిధులు, అధికారులను భాగస్వామ్యం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమీక్షలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసాచారి, యువజన, క్రీడా శాఖ అధికారి రాందాస్ పాల్గొన్నారు.

# విద్యుత్ వైర్లు తెగిపడి మూడు గొర్రెలు మృతి

- ఆదుకోవాలని బాధితుడి ఆవేదన



**చెన్నారావుపేట మే 16 ప్రజావాణి :**మండల పరిధిలోని ?లింగగిరి గ్రామ శివారులో విద్యుత్ తీగలు తెగిపడి మూడు గొర్రెలు మృతి చెందాయి. శనివారం బోలెన్ చెరువు శివారులోని కాలేశ్వర సాంబయ్య వ్యవసాయ బావి వద్ద కరెంట్ లైన్ తెగిపడటంతో భారీ ప్రమాదం సంభవించింది. అక్కడ మేత మేస్తున్న దాసరి కొమ్మాలుకు చెందిన గొర్రెల మందపై ఈ విద్యుత్ తీగలు పడ్డాయి. విద్యుత్ షాక్ తీవ్రతకు మూడు గొర్రెలు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాయి. జీవనాధారమైన గొర్రెలు మృతి చెందడంతో బాధితుడి కుటుంబం తీవ్ర దిగ్భ్రాంతికి, ఆవేదనకు లోనైంది. లైన్లు తెగిపడటానికి కారణమైన విద్యుత్ అధికారులు దీనిపై తక్షణమే స్పందించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఉన్నతాధికారులు చొరవ తీసుకుని తమకు తగిన నష్టపరిహారం అందించి ఆదుకోవాలని బాధిత గొర్రెల కాపరి కొమ్మాలు వేడుకుంటున్నారు.

# సమాజ భాగస్వామ్యంతోనే డెంగ్యూ నిర్మూలన: డాక్టర్ సరోజ

- డెంగ్యూ నివారణ అందరి బాధ్యత



**చెన్నారావుపేట మే 16 ప్రజావాణి :**డెంగ్యూ వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వైద్యాధికారి డాక్టర్ సరోజ పిలుపునిచ్చారు. శనివారం జాతీయ డెంగ్యూ దినోత్సవం (మే 16) సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సమాజ భాగస్వామ్యంతోనే డెంగ్యూ నిర్మూలన సాధ్యమన్నారు. ప్రతి మంగళవారం ఇళ్ల పరిసరాలను పరిశీలించుకుని, నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, మురికి గుంతలను పూడ్చివేయాలని సూచించారు. పీహెచ్‌సీ పరిధిలోని అన్ని సబ్ సెంటర్లలోనూ ఈ ర్యాలీలు జరిగాయి. కార్యక్రమంలో సీహెచ్ఓ భద్రయ్య, హెల్త్ సూపర్‌వైజర్ రామెల్, సిబ్బంది శివాజీ, వెంకట్‌రెడ్డి, లింగమూర్తి, సురేందర్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# అష్టోత్తర సహస్ర తిలతైల ఘట్టాభిషేక యజ్ఞం జేష్ఠ దేవి శనేశ్వర స్వామి వారి కళ్యాణం లో పాల్గొన్న మంత్రి దామోదర రాజనర్సింహా





**మన సమగ్ర ప్రజావాణి మే 16 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:**రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సంగారెడ్డి జిల్లా ఝరా సంఘం మండలం బర్దిపూర్ లోని ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో శని అమావాస్య, శ్రీ శనైశ్వర జయంతి సందర్భంగా అష్టోత్తర సహస్ర తిల తైల - ఘట్టాభిషేకం యజ్ఞం, జేష్టాదేవి శనైశ్వర స్వామి వారి కళ్యాణం లో పాల్గొన్నారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు శ్రీ ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా, మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, మాజీ చైర్మన్ రామ్ రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నంద్యాల జిల్లా శ్రీశైలం ప్రాజెక్టు శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీ బుడ్డా రాజశేఖరరెడ్డి అన్న ఆదేశాల మేరకు సీసీ రోడ్లు ప్రారంభోత్సవం





**నంద్యాల జిల్లా శ్రీశైలం ప్రాజెక్టు మే 16 (ప్రజావాణి)** శ్రీశైలం మండలం ఇంచార్జ్ వై యుగంధర్ రెడ్డి అన్న ఆధ్వర్యంలో సుండిపెంట గ్రామం లోని రెడ్ల కళ్యాణ మండపం నందు ముఖ్య సమావేశం నిర్వహించటం జరిగింది. ఈ సమావేశం లో గ్రామం లో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల గురించి, హై కోర్ట్ ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు ఇచ్చిన నోటీసుల గురించి అడగగా , యుగంధర్ రెడ్డి అన్న మాట్లాడుతూ గౌరవ శ్రీశైలం ఎమ్మెల్యే శ్రీ బుడ్డా రాజశేఖరరెడ్డి గౌరవ నంద్యాల జిల్లా కలెక్టర్ +. రాజకుమారి వచ్చే బుధవారం అనగా 20-05-2026 వ తేదీన ఈ గ్రామంలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్ల ప్రారంభోత్సవ కార్యక్రమం లో పాల్గొంటారని , ఆ కార్యక్రమంలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డిమరియు నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి ఇక్కడి ప్రజల సమస్యలు అన్నిటి గురించి తెలియజేసి పరిష్కరించ వలసినదిగా గ్రామ ప్రజల తరుపున వినతి పత్రాలు అందజేద్దాం అని తెలియజేశారు. ఈ సమావేశం లో మండల కూటమి నాయకులు, క్లస్టర్ యూనిట్, బూత్ ఇంచార్జ్ లు, మహిళా నాయకులు, కార్యకర్తలు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కార్మిక కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

- గుండెపోటుతో మరణించిన కార్మికుడి కుటుంబానికి 5 లక్షల 50 వేల రూపాయల నష్టపరిహారం అందజేత



**మన సమగ్ర ప్రజావాణి మే 16 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి :**కార్మిక రంగానికి పెద్దపీటవేస్తూ వారి సంక్షేమానికి అనునిత్యం కృషి చేస్తున్న పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి మరో సారి కార్మిక రంగం పట్ల తన నిబద్ధతను చాటుకున్నారు. గుండెపోటుతో మరణించిన కాంట్రాక్ట్ కార్మికుడి కుటుంబానికి పరిశ్రమ యాజమాన్యంతో చర్చించి మెరుగైన నష్టపరిహారం అందించి వారి కుటుంబానికి అండగా నిలిచారు.ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని పాశమైలారం పారిశ్రామికవాడలో గల స్మార్కో ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో కాంటాక్ట్ కార్మికుడిగా పనిచేస్తున్న కృష్ణారెడ్డి (35) మూడు రోజుల క్రితం పరిశ్రమలో విధులు నిర్వహిస్తున్న సమయంలో గుండెపోటుతో మృతి చెందాడు. అత్యంత నిరుపేద కుటుంబం నేపథ్యం కలిగిన కృష్ణారెడ్డి కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ స్థానిక బిఆర్ఎస్ ఎమ్మెల్యే జి ఎం ఆర్ దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే జీఎంఆర్ పరిశ్రమ యాజమాన్యంతో చర్చించి మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి న్యాయం చేయాలని సూచించారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన పరిశ్రమ యాజమాన్యం 5 లక్షల రూపాయలు నష్టపరిహారంతో పాటు 50 వేల రూపాయలు అంత్యక్రియల ఖర్చులు భరిస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు శనివారం సాయంత్రం పటాన్చెరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జీఎంఆర్ సమక్షంలో మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి నష్టపరిహారం డబ్బులను అందచేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక నేపథ్యం నుండి రాజకీయాల్లోకి వచ్చిన తనకు కార్మికుల కష్టనష్టాలు తెలుసు అని అన్నారు. నియోజకవర్గ పరిధిలోని కార్మిక రంగానికి ఎల్లప్పుడూ అండగా ఉంటూ వారి ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. పరిశ్రమల యాజమాన్యాలు కార్మికుల భద్రతకు పెద్దపీట వేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, ఐలా పటాన్చెరు అధ్యక్షుడు సుధీర్ రెడ్డి, పాశమైలారం వైస్ చైర్మన్ రాఘవరెడ్డి,ప్రతినిధులు ఆనంద్ రెడ్డి, శ్రీనివాస్,రమేష్, రమణారెడ్డి. లక్ష్మణరావు, సురేష్. రంజిత్, సీనియర్ నాయకులు శ్రీధర్ చారి,చంద్రశేఖర్,మధు,పరిశ్రమ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ధరల పెరుగుదల సామాన్యులపై మోయలేని భారం:ఎంసీపీఐ(యు)



**చెన్నారావుపేట మే16 ప్రజావాణి :**కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యవసర ధరలు సామాన్య, మధ్యతరగతి ప్రజలపై మోయలేని భారంగా మారాయని ఎంసీపీఐ (యు) మండల కార్యదర్శి జన్ను రమేష్ విమర్శించారు. శనివారం మండల కేంద్రంలో మాట్లాడుతూ.. పదిహేను రోజుల క్రితమే గ్యాస్ ధరలు పెంచి, ఇప్పుడు మళ్లీ ఇంధన ధరలు పెంచడం వల్ల రోజువారీ ఆటో కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో పేదరికం, నిరుద్యోగం పెరుగుతుంటే, కేంద్రం మాత్రం కార్పొరేట్ శక్తుల ఆస్తులు పెంచడానికే ఈ నిర్ణయాలు తీసుకుంటోందని మండిపడ్డారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి పెంచిన ధరలను తక్షణమే తగ్గించాలని జన్ను రమేష్ డిమాండ్ చేశారు.

# బోడుప్పల్ లో ప్రధాన రహదారి రోడ్డుకు 3కోట్లు....

- పాలకవర్గం లేకున్నా ప్రజా సమస్యల పరిష్కారమే తన లక్ష్యం
- మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ కృషి





**మేడిపల్లి మే 16( మన ప్రజావాణి)** రోడ్డుకు అడ్డంగా ఉన్న విద్యుత్తు స్థంబాలు త్వరలో తొలగింపు, బోడుప్పల్--చిలుకానగర్ రోడ్డు,బంగారు మైసమ్మ దేవాలయం నుండి చెంగిచెర్ల రోడ్లు పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులోకి వస్తుందని అన్నారు. బోడుప్పల్ నగర అభివృద్ధిలో కీలకంగా భావిస్తున్న ప్రధాన రహదారుల విస్తరణ,అభివృద్ధి పనులకు కొత్త ఊపు వచ్చింది.నగరా భివృద్ధికి కోసం పని చేస్తున్న తోటకూర అజయ్ యాదవ్ కృషి ఫలించింది.అంబేద్కర్ విగ్రహం నుండి--వరంగల్ ప్రధాన రహదారి పనులకు 3 కోట్ల నిధులు మంజూరై టెండర్లకు సిద్ధంగా ఉందని మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ తెలిపారు.ఎన్నో సంవత్సరాలుగా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న బోడుప్పల్ అంబేద్కర్ విగ్రహం నుండి వరంగల్ ప్రధాన రహదారి వరకు ఉన్న రోడ్డు సమస్య పరిష్కార దశకు చేరుకుంది. అదే విధంగా బోడుప్పల్--చిలుకానగర్ రోడ్డు, బంగారు మైసమ్మ దేవాలయం నుండి చెంగిచెర్ల వరకు ఉన్న ప్రధాన రహదారి పనులు కూడా త్వరలో పూర్తి స్థాయిలో ప్రజలకు అందుబాటులోకి రానున్నాయి.ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి,సర్కిల్ వర్కింగ్ ప్రెసిడెంట్ పక్కీర్ హరినాథ్ రెడ్డిలతో మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు.బోడుప్పల్ నగరాభివృద్ధికి సహకరించి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి,ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకి,మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ కి ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా మాజీ మేయర్ అజయ్ యాదవ్ మాట్లాడుతూ గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న రహదారి సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక చొరవ తీసుకున్నట్లు తెలిపారు. ముఖ్యంగా వరంగల్ ప్రధాన రహదారి నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ఉన్న రహదారి ప్రాంత ప్రజలకు నిత్య సమస్యగా మారిందని,ట్రాఫిక్ ఇబ్బందులు,ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో సమస్య పరిష్కారానికి కృషి చేసినట్లు పేర్కొన్నారు. ఇప్పటికే కొన్ని కీలక పనులు పూర్తయ్యాయని,మిగిలిన విద్యుత్ స్థంబాల ఏర్పాటు పనులు కూడా త్వరలో పూర్తయ్యే అవకాశముందని తెలిపారు.పనులు పూర్తయిన వెంటనే రహదారి పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులోకి వచ్చి వేలాది మంది ప్రజలకు ఊరట కలిగించనుందని చెప్పారు.బోడుప్పల్ నుండి చిలుకానగర్ వరకు, బంగారు మైసమ్మ దేవాలయం నుండి చెంగిచెర్ల వరకు వెళ్లే ప్రధాన రహదారులు అభివృద్ధి చెందడంతో పరిసర కాలనీల ప్రజలకు రాకపోకలు సులభతరం కానున్నాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.పాలకవర్గం లేకున్నా ప్రజా సమస్యల పరిష్కారంలో ఎప్పటికప్పుడు ముందుండి పని చేస్తానని,ప్రాంత అభివృద్ధే తన లక్ష్యమని మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ స్పష్టం చేశారు.

# ముదిగొండ రైస్ మిల్లర్ల ఇష్టారాజ్యం

- రైతులను నిలువు దోపిడీ చేస్తున్న పట్టించుకోని యంత్రాంగాలు
- ధాన్యం తగలబెడతానంటున్న ఓ రైతు



**మన ప్రజావాణి మధిర ఆర్ సి మే 16** ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం లోని ముదిగొండ మండలం వనంవారి క్రిష్టపురం లో ఓ రైస్ మిల్లు వద్ద మేడేపల్లి గ్రామానికి చెందిన ఊటుకూరు సైదులు రైతు ఆవేదన ఐకెపి సెంటర్ నేను 30 ఎకరాలు పంట పోసినాను ఆ ధాన్యం మొత్తం ఐకెపి కేంద్రం సెంటర్లో ధాన్యం 5 50 బస్తాలు ఉంచాను ఈ ధాన్యాన్ని రైస్ మిల్లర్ల ఇష్ట రాజ్యాంగ అడుగుతున్నారు కింటాకు7 కేజీల నుంచి 8 కేజీలు తరుగు తీస్తాం అంటున్నారు ఇదేమిటని అడిగితే ఇష్టమైతే ఉంచండి లేదంటే తీసుకువెళ్లండి అంటున్నారు దీన్ని ప్రభుత్వం స్పందించి రైతుల్ని ఆదుకోవాలని వేడుకుంటున్నాం లేదంటే తరుగు లేకుండా ధాన్యాన్ని దిగుమతి చెయ్యకపోతే ముదిగొండ సెంటర్లో ధాన్యాన్ని తగలబెడతానని రైతు ఆవేదన ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాడు.

# చిలాపూర్, రేగులపల్లిలో అర్ధరాత్రి దుండగుల హల్‌చల్

- మహిళల మెడల్లో బంగారు పుస్తెలతాళ్లు లాక్కొని పరారి
- ప్రత్యేక బృందాలతో పోలీసుల దర్యాప్తు



**బెజ్జంకి, మే 16 (ప్రజావాణి):**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని చిలాపూర్, రేగులపల్లి గ్రామాల్లో అర్ధరాత్రి సమయంలో గుర్తుతెలియని దుండగులు మహిళల మెడల్లో ఉన్న బంగారు పుస్తెలతాళ్లు గుంజేందుకు పాల్పడిన ఘటనలు స్థానికంగా కలకలం రేపాయి. చిలాపూర్ గ్రామంలో బయట నిద్రిస్తున్న ఓ మహిళ మెడలోని సుమారు మూడు తులాల బంగారు తాడును దుండగులు అపహరించగా, మరో మహిళ మెడలోని తాడును గుంజే ప్రయత్నం విఫలమైంది. అలాగే రేగులపల్లి గ్రామంలో మరో మహిళ మెడలోని బంగారు తాడును దుండగులు ఎత్తుకెళ్లినట్లు సమాచారం. బాధితుల ఫిర్యాదుల మేరకు బెజ్జంకి పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. సీసీటీవీ ఫుటేజ్, సాంకేతిక ఆధారాల సహాయంతో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి దుండగుల కోసం గాలిస్తున్నట్లు సిద్దిపేట ట్రాఫిక్ ఏసీపీ సుమన్ కుమార్, సిద్దిపేట రూరల్ సీఐ విద్యాసాగర్, బెజ్జంకి ఎస్సై తిరుపతి తెలిపారు. గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని, రాత్రి సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు.

# ఖమ్మం విజయ డెయిరీకి పూర్వ వైభవం తీసుకురావాలి

- రాష్ట్రంలోనే ఆదర్శ డెయిరీగా తీర్చిదిద్దాలి
- రోటరీ నగర్ విజయ డెయిరీకి మరమ్మతులు
- అన్ని హంగులతో ఆధునీ కరణ
- ఖమ్మం జిల్లా పాడి పరిశ్రమ అభివృద్ధి సమీక్షలో మంత్రి తుమ్మల



**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :**ఖమ్మం విజయ డెయిరీకి తిరిగి పూర్వ వైభవం తీసుకురావాలని, రాష్ట్రంలోనే ఆదర్శ డెయిరీగా నిలిచేలా సమగ్ర అభివృద్ధి చర్యలు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. రోటరీ నగర్‌లో ఉన్న విజయ డెయిరీ భవనానికి తక్షణ మరమ్మతులు చేపట్టి, ఆధునిక సదుపాయాలతో అభివృద్ధి చేయాలని స్పష్టం చేశారు. శనివారం సచివాలయంలో నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశంలో విజయ డెయిరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ కె. చంద్రశేఖర్ రెడ్డితో కలిసి మంత్రి పాడి పరిశ్రమ అభివృద్ధిపై విస్తృతంగా చర్చించారు. ఖమ్మం జిల్లాలో పాల ఉత్పత్తి, సేకరణ, రైతులకు లభించే మద్దతు, మహిళల భాగస్వామ్యం వంటి అంశాలపై సమగ్ర ప్రణాళిక రూపొందించాలని సూచించారు.

**ఉమ్మడి రాష్ట్రంలో విజయ డెయిరీ వైభవం...**

ఉమ్మడి రాష్ట్ర కాలంలో విజయ డెయిరీ రోజుకు పదివేల లీటర్ల పాల సేకరణతో కళకళలాడేదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గుర్తు చేశారు. రైతులకు నమ్మకమైన సంస్థగా నిలిచిన విజయ డెయిరీ మళ్లీ అదే స్థాయిలో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఖమ్మం జిల్లాలో పాడి పరిశ్రమకు అపార అవకాశాలు ఉన్న నేపథ్యంలో రైతుల్లో విశ్వాసం పెంపొందించేలా పారదర్శక విధానాలు అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.

**ఖమ్మం డెయిరీ ఆధునీకరణపై మంత్రి దృష్టి**

ఖమ్మం జిల్లాలో పాడి పరిశ్రమ అభివృద్ధికి విస్తృత అవకాశాలు ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. సమర్థులైన అధికారులు రైతుల సమస్యలను సానుభూతితో అర్థం చేసుకుని వేగంగా పరిష్కార చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామ స్థాయి నుంచి పాల సేకరణ వ్యవస్థను బలోపేతం చేయడం, పాల రవాణా మార్గాలను శాస్త్రీయంగా పునర్వ్యవస్థీకరించడం, మహిళల భాగస్వామ్యాన్ని పెంచడం ద్వారా పాడి పరిశ్రమకు కొత్త ఊపిరి పోయాలని అభిప్రాయపడ్డారు.

**మహిళా సాధికారతతో పాడి పరిశ్రమకు బలం...**

గ్రామీణ ప్రాంతాల్లో మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా పాల సేకరణను పకడ్బందీగా చేపట్టాలని మంత్రి సూచించారు. పాడి రైతులకు అవసరమైన బ్యాంకు రుణాలు అందేలా అధికారులు సమన్వయం చేయాలని ఆదేశించారు. స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ముల్కనూర్ డెయిరీ అభివృద్ధి నమూనాను వివరించగా మంత్రి హర్షం వ్యక్తం చేశారు. ముల్కనూర్ నమూనాను మించి ఖమ్మం జిల్లాలో పాడి పరిశ్రమను అభివృద్ధి చేయాలని, గ్రామీణ మహిళలకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు రైతుల ఆదాయం పెరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**పాల ఉత్పత్తి పెంపుకు కార్యాచరణ...!**

జిల్లాలో పశువుల సంఖ్యను పెంచడం ద్వారా పాల ఉత్పత్తిని గణనీయంగా పెంచే అవకాశాలు ఉన్నాయని మంత్రి తెలిపారు. పాల ఉత్పత్తి నుంచి మార్కెటింగ్ వరకు సమగ్ర వ్యవస్థను ఏర్పాటు చేసి రైతులకు మెరుగైన ధరలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

**రైతుల విశ్వాసమే విజయ డెయిరీ బలం...**

మంత్రి ఆలోచనలకు అనుగుణంగా విజయ డెయిరీ ఇప్పటికే అభివృద్ధి ప్రణాళికలను సిద్ధం చేసిందని చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి తెలిపారు. ఖమ్మం జిల్లాలో నాణ్యమైన పాల సేకరణకు విస్తృత అవకాశాలు ఉన్నాయని, అత్యంత పారదర్శకంగా పాడి పరిశ్రమ అభివృద్ధి చెందేలా పూర్తి సహకారం అందిస్తామని పేర్కొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, సహకార శాఖ రిజిస్ట్రార్ రాహుల్ రాజ్, విజయ డెయిరీ జనరల్ మేనేజర్ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావును సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

# రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ చేసిన సిఐ సుధాకర్ రెడ్డి



**ప్రజావాణి శాయంపేట :**పోలీస్ స్టేషన్లో సిఐ సుధాకర్ రెడ్డి, ఎస్ఐ పరమేశ్వర్ మండలంలోని రౌడీషీటర్లను పిలిపించి కౌన్సిలింగ్ చేయడం జరిగిందని .భవిష్యత్తులో ఎలాంటి నేరాలకు పాల్పడకుండా వారిని హెచ్చరించి , బైండోవర్ చేయడం జరిగిందని తెలిపారు. అలాగే సస్పెక్ట్ షీటర్లు కు కూడా కౌన్సిలింగ్ ఇచ్చి భవిష్యత్తులో ఏలాంటి నేరాలకు భూకబ్జాలకు నేరాలకు పాల్పడకుండా ఉండాలని హెచ్చరించి బైండోవర్ చేయడం జరిగిందని

# పోలీస్ గేమ్స్ లో బంగారు పతకాలు సాధించిన ఏసిపి ని ఘనంగా సన్మానించిన మాస్టర్ క్రీడాకారులు







**జమ్మికుంట మే 16( ప్రచావాణి):**ఇటీవల ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని లక్నోలో జరిగిన అఖిల భారతీయ పోలీస్ క్రీడా పోటీల్లో హుజూరాబాద్ ఏసిపి వి. మాధవి టేబుల్ టెన్నిస్, బ్యాట్మెంటన్ లలో అత్యంత ప్రతిభను కనబరిచి బంగారు పతకాలు సాధించిన సందర్భంగా మాస్టర్ క్రీడాకారులు శనివారం తన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి, పూల గుచ్చాన్ని అందజేసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారుఈ సందర్భంగా మాస్టర్ క్రీడాకారులు మాట్లాడుతూ పోలీస్ శాఖ విధినిర్వాహనలో బిజీ గా ఉంటూ ప్రజలకు నిరంతం సేవలందించడంతో పాటు, తనకున్న క్రీడారంగం పట్ల మక్కువతో సాధన చేస్తూ అత్యుత్తమ ప్రతిభను కనబరిచి బంగారు పతకాలు సాధించడం గర్వ కారణమని అన్నారుఏసిపి మాధవి మహిళలకే కాకుండా నేటి యువతకు ఆదర్శమని అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికే కాకుండా తమకు ఉన్న నైపుణ్యాన్ని రుజువు చేసుకోవడానికి మంచి వేదికను తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ మారేపల్లి మొగిలయ్య, అంతర్జాతీయ క్రీడాకారులు వంతడుపుల రఘు,డాక్టర్ అంబాల ప్రభాకర్ (ప్రభు) మంద జగన్, మామిండ్ల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక వసతులు కల్పించాలని జోనల్ కమిషనర్‌కు తుంగతుర్తి రవి వినతి పత్రం.



**మేడిపల్లి మే 16( మన ప్రజావాణి)** మేడిపల్లి మరియు పీర్జాదిగూడ డివిజన్లలోని పలు కాలనీలు ఎదుర్కొంటున్న తీవ్రమైన మౌలిక వసతుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి శనివారం ఉప్పల్ జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ మేడిపల్లి, పీర్జాదిగూడ డివిజన్ల పరిధిలోని ధరణి కాలనీ,బిపిఎం కాలనీలతో పాటు పలు కాలనీల ప్రజలు కనీస వసతులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీలలో అస్తవ్యస్తంగా మారిన డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరించాలి. మురుగునీరు రోడ్లపైకి రాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని, గుంతలమయంగా మారిన అంతర్గత రహదారులకు తక్షణమే మరమ్మతులు చేపట్టి,కొత్త సీసీ రోడ్లను నిర్మించాలని. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని అన్ని కాలనీలకు క్రమబద్ధంగా, స్వచ్ఛమైన తాగునీటిని సరఫరా చేయాలన్నారు.?ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ చింతం,గోపిరెడ్డి కృష్ణ రెడ్డి, జగతి శ్రీనివాస్,జలగం శరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవలో డాక్టరేట్ అందుకున్న అరగొండ రాజేశ్వరమ్మ



**తవణంపల్లి మే 17 ప్రజావాణి :** తవణంపల్లి మండలంలోని అరగొండ గ్రామానికి చెందిన, నేటికీ సామాజిక సేవలో ప్రజల మన్ననలు పొందిన అరగొండ రాజేశ్వరమ్మను గుర్తించి భారత్ విరుచువల్ యూనివర్సిటీ ఆమెకు గౌరవ డాక్టరేట్ ఇన్ సోషల్ సర్వీస్ మరియు లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కొన్ని మాటలలో కొందరు ప్రజల సేవే మార్గంగా.. తమ ఉదారతను చాటుకుంటారు... సమాజసేవే లక్ష్యంగా బతుకుతుంటారు.. సరిగ్గా అదే కోవకు చెందినవారు అరగొండ రాజేశ్వరమ్మ. పరులకు ఉపకారం చేసేందుకు ఎల్లప్పుడూ ముందుంటారు... కుడి చేత్తో చేసిన సాయం ఎడం చేతికి కూడా తెలియకూడదు అంటారు. కదా.... అదే సూత్రాన్ని పాటిస్తున్నారు. అరగొండ గ్రామానికి చెందిన రాజేశ్వరమ్మ.. కష్టాల్లో ఉన్న ప్రజలకు అడగకముందే సాయంమందిస్తూ వాడ వాడలోనూ.. వీధి వీధిలోను.. వేలాది మందికి తన వంతు సాయం అందిస్తున్నారామే.. ఎటువంటి లాభాన్ని ఆశించకుండా పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నారు రాజేశ్వరమ్మ. అరగొండ గ్రామంలో స్థిర నివాసం కలిగిన ఆమె కరోనా కష్టకాలంలో ఆమె ఏమాత్రం భయపడలేదు.. కోవిడ్..19 నిబంధనలు పాటిస్తూ ప్రజల మధ్యనే తిరుగుతూ వారికి అండగా నిలిచారు. ఆమె వేలాది మందికి ఆకలి తీర్చడమే కాకుండా ఆర్థిక సాయం చేస్తూ, ఆమెను జనం ప్రేమగా రాజేశ్వరక్క అంటూ పిలుచుకునే రాజేశ్వరమ్మ ఎంతో కాలంగా అరగొండ ప్రాంతంలో ఎవరికి ఏం కావాలన్నా తన స్థాయికి తగినట్లు సాయం అందిస్తున్నారు. వ్యవసాయం కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన ఆమెకు సామాన్య ప్రజలు పడే కష్టాలను చాలా బాగా అర్థం చేసుకోగలరు. అందుకోసమే తన వంతు సహాయంగా ప్రజలకు ఏదో ఒక విధంగా సాయపడాలనే సదుద్దేశంతో పరులకు ఉపకారం చేస్తున్నారు. స్థానికంగా మహిళ నాయకురాలుగా గుర్తింపు పొంది రాజకీయ రంగంలో, సామాజిక సేవలో, ఎన్నో ఏళ్లుగా చుట్టూ ప్రక్కల గ్రామాలలో ఎంతోమంది పేదవారికి అండగా నిలిచి, భరోసనిస్తూ సేవే పరమావధిగా భావిస్తూ ముందుకు వెళు తుంటారు రాజేశ్వరమ్మ. చుట్టుప్రక్కల గ్రామాల్లో ప్రజల మన్ననలు పొంది నేటి సమాజంలో మంచి వ్యక్తిత్వం గుర్తింపు పొందిన మహిళ నాయకురాలుగా ఎదుగుతూ అందరి క్షేమాన్ని కోరుకుంటూ, సామాజిక సేవలో ముందుంటూ సేవే పరమావధిగా భావిస్తున్న ఆమెను భారత్ విరుచువల్ యూనివర్సిటీ ఆమెకు సామాజిక సేవా రంగంలో గౌరవ డాక్టరేట్ అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం డాక్టరేట్ అందుకున్న అరగొండ రాజేశ్వరమ్మ ను మండలంలోని పలువురు ఆమెకు అభినందనలు ఈ సందర్భంగా తెలియజేశారు.

# కాంగ్రెస్ నూతన మండల అధ్యక్షుడికి ఘన సన్మానం

- కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని నాయకుల సూచన



**బెజ్జంకి, మే 16(ప్రజావాణి):** సిద్దిపేట జిల్లా బెజ్జంకి కాంగ్రెస్ పార్టీ నూతన మండల అధ్యక్షుడిగా లింగాల శ్రీనివాస్ నియామకం కావడంతో మాజీ ఎం.పి.పి ఒగ్గు దామోదర్, మాజీ మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి, మాజీ ఆలయ చైర్మన్ జెల్ల ప్రభాకర్, మాజీ సర్పంచ్ రావుల నర్సయ్యలు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీని గ్రామ స్థాయిలో మరింత బలోపేతం చేయాలని, అన్ని వర్గాల ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, శ్రేణులు పాల్గొన్నారు.

# పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి.

- కార్పొరేట్ దోపిడీకి పాల్పడుతున్న మోడీ ప్రభుత్వం ప్రజలకు క్షమాపణ చెప్పాలి.





**ప్రజా వాణి, వికారాబాద్ జిల్లా,పరిగి, మే 16:**పట్టణంలోని కొలిమి దగ్గర సిపిఎం పరిగి ఏరియా కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.వెంకటయ్య, నాయకులు బుస్సా చంద్రయ్య, ఇ.గోపాల్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజల అవసరాలను పూర్తిగా విస్మరించి కార్పొరేట్ కంపెనీల లాభాల కోసం పనిచేస్తోందని తీవ్రంగా విమర్శించారు. అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గినప్పటికీ దేశంలో మాత్రం పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించకుండా ప్రజలను దోచుకుంటున్నారని మండిపడ్డారు. మోడీ ప్రభుత్వం ప్రజల కష్టాలను పట్టించుకోకుండా పన్నుల పేరుతో వేల కోట్ల రూపాయలు వసూలు చేస్తూ సామాన్య ప్రజల జీవనాన్ని దెబ్బతీస్తోందన్నారు. పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల కారణంగా నిత్యావసర వస్తువుల ధరలు అమాంతం పెరిగి పేద, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని తెలిపారు. వంట గ్యాస్ ధరలు పెరగడంతో మహిళలపై అదనపు భారం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ సంపదను కొద్దిమంది కార్పొరేట్ సంస్థలకు అప్పగిస్తూ ప్రజల హక్కులను కాలరాస్తున్న బీజేపీ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు. సిపిఎం పార్టీ ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతుందని, పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను వెంటనే తగ్గించే వరకు ఉద్యమాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. డిమాండ్లు. పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి వంట గ్యాస్ సిలిండర్ ధరను సామాన్య ప్రజలకు అందుబాటులోకి తేవాలి ఇంధనాలపై కేంద్ర ప్రభుత్వం విధిస్తున్న అధిక ఎక్సైజ్ పన్నులను రద్దు చేయాలి నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలను అరికట్టాలి ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎండీ. హాబీబ్, ఆషీద్,,రాజేందర్ధ,య్య, రాములు లక్ష్మణ్,బీమేష్,రవి,బిక్య కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యా వారోత్సవాలు కొనసాగింపు



**ప్రజా వాణి, వికారాబాద్ జిల్లా, మే 16:**వికారాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యా వారోత్సవాల్లో భాగంగా ఏఐ అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రస్తుతం మారుతున్నటువంటి సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా ఏఐ విధానం పట్ల కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పివి గీతాలక్ష్మీ పట్నాయక్ అవగాహన కార్యక్రమాన్ని కొనసాగించారు. ప్రతి విద్యార్థి మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని బట్టి సమాజం పట్ల అవగాహన కలిగి ఉండాలని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. మరియు మితిమీరిన సాంకేతిక పరిజ్ఞానం కూడా అనర్థాలకు దారితీస్తుందని ఆకాంక్షించారు. ఈ అవగాహన కార్యక్రమంలో వికారాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపక బృందం,సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# టీమిండియాలో భారీ మార్పులు..




2025 ఛాంపియన్స్ ట్రోఫీ ఘన విజయం తర్వాత భారత వన్డే జట్టు ప్రదర్శన గ్రాఫ్ ఒక్కసారిగా పడిపోయింది. ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే సిరీస్‌లో పరాజయం, ఆ తర్వాత పర్యటనకు వచ్చిన న్యూజిలాండ్ చేతిలో ఘోర పరాభవం అభిమానులను తీవ్రంగా నిరాశపరిచాయి. ఈ నేపథ్యంలో అఫ్గానిస్తాన్‌తో జరిగే వన్డే సిరీస్ భారత్‌కు అత్యంత కీలకంగా మారింది. 2027 వన్డే ప్రపంచకప్‌ను దృష్టిలో ఉంచుకుని, సెలెక్టర్లు ఇప్పటి నుంచే జట్టును పునర్నిర్మించే పనిలో పడ్డారు. దీనిలో భాగంగానే దేశవాళీ క్రికెట్‌లో అద్భుతంగా రాణించిన యువ ఆటగాళ్లకు ఈ సిరీస్‌లో పెద్దపీట వేయబోతున్నట్లు సమాచారం. కర్ణాటకకు చెందిన ఎడమచేతి వాటం బ్యాటర్ దేవదత్ పడిక్కల్ గత కొంతకాలంగా సెలెక్టర్ల తలుపు తడుతూనే ఉన్నాడు. విజయ్ హజారే ట్రోఫీలో అతడు సృష్టించిన పరుగుల సునామీ చూస్తే ఎవరైనా ముక్కున వేలేసుకోవాల్సిందే.కేవలం తొమ్మిది మ్యాచ్‌ల్లోనే 90కి పైగా సగటుతో 725 పరుగులు సాధించి, టోర్నీలోనే రెండో అత్యధిక రన్ స్కోరర్‌గా నిలిచాడు. ఇందులో నాలుగు భారీ సెంచరీలు ఉండటం విశేషం. ప్రస్తుతం టీమిండియా రెగ్యులర్ కెప్టెన్ రోహిత్ శర్మ హ్యామ్‌స్ట్రింగ్ గాయంతో పూర్తిగా ఫిట్‌గా లేకపోవడంతో, అఫ్గాన్ సిరీస్‌లో శుభ్‌మన్ గిల్‌తో కలిసి పడిక్కల్ ఇన్నింగ్స్ ప్రారంభించే అవకాశాలు మెండుగా ఉన్నాయి.భారత జట్టులోకి మరో వికెట్ కీపర్ బ్యాటర్‌ను తీసుకోవాలని యాజమాన్యం గట్టిగా భావిస్తోంది. ఈ రేసులో అందరికంటే ముందు వరుసలో ఉన్నాడు ఇషాన్ కిషన్. దేశవాళీ క్రికెట్‌లో పరుగుల వేట సాగించిన కిషన్, 2026 టీ20 ప్రపంచకప్ విజయంలోనూ కీలక పాత్ర పోషించాడు. మధ్య ఓవర్లలో స్పిన్నర్లపై విరుచుకుపడుతూ వేగంగా పరుగులు రాబట్టడంలో కిషన్ దిట్ట. కేఎల్ రాహుల్ మొదటి ఛాయిస్ కీపర్‌గా ఉన్నప్పటికీ, కిషన్ రూపంలో ఒక ఎడమచేతి వాటం దూకుడున్న బ్యాటర్ జట్టుకు అదనపు బలాన్ని ఇస్తాడనడంలో సందేహం లేదు. వన్డేల్లో 27 మ్యాచ్‌లాడి 42 సగటుతో ఒక డబుల్ సెంచరీతో సహా 933 పరుగులు చేసిన ఘనమైన రికార్డు ఇషాన్ సొంతం. ఐపీఎల్ 2026 కనుగొన్న అద్భుత వజ్రం ప్రిన్స్ యాదవ్. తన బుల్లెట్ లాంటి వేగంతో ప్రత్యర్థి బ్యాటర్లను బెంబేలెత్తించడం ఇతడి శైలి. ఈ సీజన్‌లో విరాట్ కోహ్లీని అవుట్ చేసిన తీరే ఇతడి నైపుణ్యానికి నిదర్శనం. కేవలం ఐపీఎల్‌లోనే కాకుండా విజయ్ హజారే ట్రోఫీలోనూ ప్రిన్స్ సత్తా చాటాడు.టోర్నీలో 18 వికెట్లతో టాప్-5 బౌలర్లలో ఒకడిగా నిలిచాడు. 2027 ప్రపంచకప్ దక్షిణాఫ్రికాలోని బౌన్సీ పిచ్‌లపై జరగనుంది. అలాంటి పిచ్‌లపై ప్రత్యర్థులను భయపెట్టే ఎక్స్‌ప్రెస్ పేసర్ భారత్‌కు ఎంతో అవసరం. ఆ లోటును భర్తీ చేయగల సత్తా ప్రిన్స్ యాదవ్‌కు ఉంది. అందుకే అతడిని వన్డే జట్టులోకి తీసుకురావాలని సెలెక్టర్లు భావిస్తున్నారు. అఫ్గానిస్తాన్‌తో జరిగే వన్డే సిరీస్ టీమిండియా భవిష్యత్తుకు దిక్సూచి లాంటిది. పాత తప్పులను సరిదిద్దుకుంటూ, యువ రక్తాన్ని జట్టులోకి ఆహ్వానించి కొత్త శకానికి నాంది పలకడానికి ఇది సరైన సమయం. దేవదత్ పడిక్కల్ క్లాస్ బ్యాటింగ్, ఇషాన్ కిషన్ మాస్ పవర్, ప్రిన్స్ యాదవ్ బుల్లెట్ వేగం తోడైతే భారత జట్టు వన్డేల్లో మళ్లీ నంబర్ వన్ స్థానాన్ని కైవసం చేసుకోవడం పెద్ద కష్టమేమీ కాదు. సెలెక్టర్ల సాహసోపేత నిర్ణయాలు ఎలాంటి ఫలితాలను ఇస్తాయో చూడాలి.

# రిషబ్ పంత్‌కు బీసీసీఐ బిగ్ షాక్!



సీఎస్కేతో జరిగిన కీలక మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ అద్భుత విజయాన్ని సాధించింది. లక్నో జట్టు గెలిచినా ఆ జట్టు కెప్టెన్ రిషబ్ పంత్ కు బీసీసీఐ బిగ్ షాక్ ఇచ్చింది. ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినందుకు గానూ పంత్‌పై బీసీసీఐ క్రమశిక్షణా చర్యలు తీసుకుంది. లక్నోలోని ఎకానా స్టేడియం వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో స్లో ఓవర్ రేట్ కారణంగా ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ రిషబ్ పంత్ కు రూ.12 లక్షల జరిమానా విధించింది.ఐపీఎల్ ప్రవర్తన నియమావళిలోని ఆర్టికల్ 2.22 ప్రకారం కనీస ఓవర్ రేట్ నిబంధనలను పాటించడంలో విఫలమైనందుకు రిషబ్ పంత్‌ను దోషిగా తేల్చారు. లక్నో సూపర్ జెయింట్స్ జట్టుకు ఈ సీజన్లో ఇది మొదటి తప్పిదం కావడంతో కేవలం కెప్టెన్‌కు మాత్రమే రూ. 12 లక్షల జరిమానాతో సరిపెట్టారు. ఒకవేళ ఇదే తప్పు మళ్లీ పునరావృతమైతే జరిమానా మొత్తం పెరగడంతో పాటు జట్టులోని మిగిలిన సభ్యులకు కూడా మ్యాచ్ ఫీజులో కోత పడే అవకాశం ఉంటుంది. ఈ సీజన్ ముగియడానికి మరో 15 రోజులు మాత్రమే ఉండటంతో మ్యాచ్‌ల తీవ్రత దృష్ట్యా బౌలింగ్ సమయాన్ని నియంత్రించడం కెప్టెన్లకు పెద్ద సవాలుగా మారింది.ఈ మ్యాచ్‌లో లక్నో జట్టు 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించడంపై కెప్టెన్ రిషబ్ పంత్ సంతోషం వ్యక్తం చేశాడు. మ్యాచ్ అనంతరం జరిగిన ప్రెజెంటేషన్‌లో రిషబ్ పంత్ మాట్లాడుతూ.. ఈ విజయం జట్టు నైతిక స్థైర్యాన్ని ఎంతగానో పెంచిందని అన్నాడు. ఈ సీజన్ ఎలా ముగిసినా సరే, లక్నో జట్టుగా గర్వపడేలా ఆడటమే తమ లక్ష్యమని స్పష్టం చేశాడు. అలాగే జట్టులోని ఆటగాళ్లందరికీ స్పష్టమైన బాధ్యతలు అప్పగించడం వల్లే ఈ విజయం సాధ్యమైందని, తీవ్రమైన ఒత్తిడి ఉండే ఇలాంటి టోర్నమెంట్లలో వ్యూహాలను చాలా సరళంగా ఉంచుకోవడం ముఖ్యమని పంత్ పేర్కొన్నాడు. ఇదే క్రమంలో లక్నో పేసర్ ఆకాష్ సింగ్ ప్రదర్శనను రిషబ్ పంత్ ప్రత్యేకంగా అభినందించాడు. ఆకాష్ సింగ్ ప్లాన్స్ మార్చకుండా క్రమశిక్షణతో బౌలింగ్ చేశాడని, అతని కష్టానికి తగిన ప్రతిఫలం దక్కిందని కొనియాడాడు. అలాగే టాక్టికల్ నిర్ణయాల్లో భాగంగా ఇద్దరు విదేశీ ఆటగాళ్లను ఓపెనర్లుగా పంపి, నికోలస్ పూరన్‌ను వన్ డౌన్‌లో (నంబర్ 3) బ్యాటింగ్‌కు పంపాలనే వ్యూహం కూడా తమకు బాగా కలిసివచ్చిందని రిషభ్ పంత్ వివరించాడు.

# టైటిల్ గెలవాలంటే ఆటగాళ్ళు రాణించాలి

## గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్



బ్యాటర్లతో మ్యాచ్‌లు గెలవచ్చని, టైటిల్ గెలవాలంటే మాత్రం బౌలర్లు రాణించాలని గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అన్నాడు. అదృష్టవశాత్తు ఈ సీజన్‌లో తమ బౌలర్లు అదరగొడుతున్నాడని తెలిపాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా కోల్‌కతా నైట్‌రైడర్స్(కేకేఆర్)తో ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరుగుతున్న మ్యాచ్‌లో గుజరాత్ టైటన్స్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది.ఈ సందర్భంగా మాట్లాడిన శుభ్‌మన్ గిల్ పిచ్ కండిషన్స్ నేపథ్యంలోనే బౌలింగ్ ఎంచుకున్నానని చెప్పాడు. 'మేం ముందుగా బౌలింగ్ చేస్తాం. పిచ్‌పై తేమ ఉన్నట్లు కనిపిస్తుంది. నిన్న వర్షం పడటంతో పిచ్ కొంచెం జిగటగా ఉంది. సెకండ్ ఇన్నింగ్స్ సమయంలో పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా మారవచ్చు. మా బౌలర్ల అసాధారణ ప్రదర్శనతో వరుసగా ఐదు మ్యాచ్‌ల్లో గెలిచాం.మా బౌలర్లను మేం నమ్ముతున్నాం. బ్యాటర్లు మ్యాచ్‌లు గెలిపించవచ్చు. కానీ టైటిల్ గెలవాలంటే బౌలింగ్ విభాగం ఫామ్‌లో ఉండాలి. అదృష్టవశాత్తూ మా బౌలర్లు అద్భుతంగా రాణిస్తున్నారు. ఈ సీజన్‌లో మా బౌలింగ్ విభాగం అత్యుత్తమంగా ఉంది. మాకు మంచి మూమెంటమ్ లభించింది. మా నిలకడైన ప్రదర్శనను కొనసాగించాలి.ప్రస్తుతం ఏ జట్టును తక్కువ అంచనా వేసే దశ కాదు. మేం తదుపరి రెండు మ్యాచ్‌లు గెలిచి టాప్-2లో నిలవాలనుకుంటున్నాం. టాప్-2లో నిలిస్తే అదనపు ప్రయోజనం చేకూరుతోంది. మరో మ్యాచ్ ఆడే అవకాశం దక్కుతుంది. ఆ మ్యాచ్ ఆడే పరిస్థితి రాకూడదని మేం కోరుకుంటున్నాం. కానీ ఆ ఆప్షన్ ఉండటం వల్ల సహజంగా ఆడే అవకాశం లభిస్తుంది. ఈ మ్యాచ్‌లో మేం మా విన్నింగ్ కాంబినేషన్‌తో బరిలోకి దిగుతున్నాం.'అని శుభ్‌మన్ గిల్ చెప్పుకొచ్చాడు.మరోవైపు టాస్ గెలిస్తే బౌలింగ్ ఎంచుకునేవాళ్లమని కేకేఆర్ కెప్టెన్ అజింక్యా రహానే అన్నాడు. పిచ్‌లో తేమ ఉన్నప్పటికీ, గాలులు వీస్తున్నాయని, సెకండ్ ఇన్నింగ్స్‌లో పెద్దగా మార్పు ఉండే అవకాశం లేదన్నాడు. తాము ఇంకా మూడు మ్యాచ్‌లు గెలవాలని, ఒక్కో మ్యాచ్ గెలిచి, ఆ తర్వాత ఏం జరుగుతుందో చూడాలన్నాడు. గత ఐదు మ్యాచ్‌ల్లో నాలుగు గెలవడం సంతోషంగా ఉందని, తమ జట్టు కాంబినేషన్ కూడా సెట్ అయ్యిందన్నాడు. ఏది ఏమైనా బ్యాటింగ్‌లో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చి, బౌలింగ్ సత్తా చాటే ప్రయత్నం చేస్తామని తెలిపాడు. వరుణ్ చక్రవర్తి జట్టులోకి తిరిగి వచ్చాడని చెప్పాడు.

# కోహ్లీ, ధోనీ సరసన సునీల్ నరైన్..



ధనాధన్ లీగ్‌లో భాగంగా ఈడెన్ గార్డెన్స్ వేదికగా గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్ నరైన్ కెరీర్‌లో ఒక మధుర జ్ఞాపకంగా మిగిలిపోనుంది. కోల్‌కతా నైట్ రైడర్స్ తరపున అతడికి ఇది 200వ ఐపీఎల్ మ్యాచ్. లీగ్ చరిత్రలో ఒకే జట్టు తరపున ఈ మైలురాయిని అందుకున్న నలుగురు అగ్రశ్రేణి ఆటగాళ్ల జాబితాలోకి నరైన్ చేరిపోయాడు. నిలకడకు, జట్టుపై ఉన్న విధేయతకు ప్రతీకగా నిలిచిన ఆటగాళ్లు మాత్రమే ఈ ఘనత సాధించారు.2008 తొలి సీజన్ నుంచి బెంగళూరు జట్టుతోనే ఉన్న విరాట్ కోహ్లీ ఈ జాబితాలో అగ్రస్థానంలో కొనసాగుతుండగా, ఆ తర్వాత ధోనీ, రోహిత్ శర్మ వంటి భారతీయ క్రికెట్ దిగ్గజాలు ఉన్నారు. ఇప్పుడు వీరి సరసన ఓ విదేశీ ఆటగాడిగా నరైన్ నిలవడం అతడి అంకితభావానికి నిదర్శనం. సునీల్ నరైన్ కేవలం మ్యాచ్‌లు ఆడటమే కాదు, కోల్‌కతా జట్టుకు ఎన్నో అద్భుత విజయాలను అందించాడు. ఐపీఎల్ కెరీర్ మొత్తంలో అతడు ఇప్పటివరకు 203 వికెట్లు పడగొట్టాడు. ఇందులో కేవలం 19 పరుగులిచ్చి 5 వికెట్లు తీయడం అతడి అత్యుత్తమ ప్రదర్శన. బ్యాటర్లను ఉక్కిరిబిక్కిరి చేస్తూ కేవలం 6.78 ఎకానమీతో బౌలింగ్ చేయడం నరైన్‌కే చెల్లింది. లోయర్ ఆర్డర్‌లో వచ్చి మెరుపు ఇన్నింగ్స్‌లు ఆడే పించ్ హిట్టర్‌గానూ జట్టుకు ఎన్నో సేవలు అందించాడు. ప్రస్తుత సీజన్‌లోనూ నరైన్ తనదైన శైలిలో రాణిస్తున్నాడు. ఆడిన పది మ్యాచ్‌ల్లో 11 వికెట్లు తీసినప్పటికీ, అతడి ఎకానమీ రేటు 6.64గా ఉండటం గమనార్హం. పరుగులు వరదలా పారుతున్న ఈ లీగ్‌లో ఇంత తక్కువ ఎకానమీతో బౌలింగ్ చేయడం విశేషం. ముఖ్యంగా సన్‌రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ జట్లతో జరిగిన మ్యాచ్‌లలో రెండేసి వికెట్లు తీసి ప్రత్యర్థి బ్యాటర్ల జోరుకు అడ్డుకట్ట వేశాడు. వ్యక్తిగతంగా సునీల్ నరైన్ అద్భుత మైలురాయిని అందుకున్నప్పటికీ, కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు పరిస్థితి మాత్రం ప్రస్తుతం అంత ఆశాజనకంగా లేదు. ప్లేఆఫ్స్ రేసులో ఆ జట్టు ఉనికి ఇప్పుడు చెదిరిపోయే స్థితికి చేరింది. బెంగళూరుతో జరిగిన కీలక మ్యాచ్‌లో ఓడిపోవడంతో కేకేఆర్ అవకాశాలు క్లిష్టంగా మారాయి. సమీకరణాల ప్రకారం కోల్‌కతా జట్టు టోర్నీలో నిలవాలంటే ఇకపై ఆడబోయే మిగిలిన మూడు మ్యాచ్‌ల్లోనూ భారీ తేడాతో విజయం సాధించాలి.

# మిచెల్ మార్ష్ విధ్వంసం



చెన్నై సూపర్ కింగ్స్ జోరుకు బ్రేక్ పడింది. హ్యాట్రిక్ విజయాలతో జోష్‌మీదున్న ఆ జట్టుకు లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ తాజాగా షాకిచ్చింది. గత మ్యాచ్ ఓటమికి ప్రతీకారం తీర్చుకుంటూ, చెన్నై నిర్దేశించిన 188 పరుగుల టార్గెట్‌ను లఖ్‌నవూ 16.4 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి ఈజీగా ఛేదించేసింది. ఓపెనర్ మిచెల్ మార్ష్ (90 పరుగులు) ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. నికోలస్ పూరన్ (32) చెన్నై బౌలర్లలో ముకేశ్ చౌదరి, స్పెన్సర్ జాన్సన్ చెరో వికెట్ దక్కించుకున్నారు. తొలుత చెన్నై ఇన్నింగ్స్ పడుతూ లేస్తూ సాగింది. 20 ఓవర్లలో సీఎస్కే 5 వికెట్లకు 187 పరుగులు చేసింది. కార్తిక్ శర్మ (71 పరుగులు, 42 బంతుల్లో) సూపర్ హాఫ్ సెంచరీకి తోడు చివర్లో డివాల్డ్ బ్రెవిస్ (25 పరుగులు), శివమ్ దూబే (32 పరుగులు) మెరుపులు తోడయ్యాయి. దీంతో ఆ జట్టు స్కోర్ 180ం నమోదైంది. సంజు శాంసన్ (20), రుతురాజ్ (13), ఉర్విల్ పటేల్ (6) విఫలమయ్యారు. లఖ్‌నవూ బౌలర్లలో మహారాజ్ సింగ్ 3, మహ్మద్ షమీ, షహబాజ్ అహ్మద్ చెరో 1 వికెట్ పడగొట్టారు.ఈ సీజన్‌లో ఇప్పటికే ప్లేఆఫ్స్ రేసు నుంచి అధికారికంగా దూరమైన జట్లు ముంబయి ఇండియన్స్, లఖ్‌నవూ సూపర్ జెయింట్స్. అయితే నిన్న ప్లేఆఫ్స్ రేసులో ముందుకెళ్లే అవకాశం ఉన్న పంజాబ్ జట్టును ముంబయి మట్టికరిపించి ఆ జట్టు అవకాశాలను కొంతవరకు దెబ్బతీసింది. ఇప్పుడు తాజా మ్యాచ్‌లో చెన్నైని చిత్తు చేసిన లఖ్‌నవూ ఆ టీమ్ ఛాన్స్‌లను కూడా సంక్లిష్టం చేసింది. ప్రస్తుతం 12 మ్యాచ్‌ల్లో ఆరు విజయాలతో 12 పాయింట్లతో సీఎస్కే ఆరో స్థానానికి పడిపోయింది. దీంతో ప్లేఆఫ్స్‌కు చేరాలంటే మిగిలిన రెండు మ్యాచ్‌ల్లోనూ నెగ్గాల్సిన పరిస్థితి ఏర్పడింది. చెన్నై తమ తదుపరి మ్యాచ్‌లు సన్‌రైజర్స్, గుజరాత్‌తో ఆడాల్సి ఉంది. అయితే సన్‌రైజర్స్, గుజరాత్ కూడా ప్లే ఆఫ్స్ రేసులో ఉండడంతో ఈ మ్యాచ్‌లు రసవత్తరంగా ఉండే ఛాన్స్ ఉంది. ఐపీఎల్ హిస్టరీలో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ సక్సెస్‌ఫుల్‌గా ఛేజ్ చేసిన టాప్ 5 భారీ టార్గెట్ ఇదే. అయితే ఈ లిస్ట్‌లో టాప్ 5లో మూడు చెన్నై పైనే సాధించింది. ఆ జట్టు ఐపీఎల్‌లో ఛేదించిన అతిపెద్ద స్కోర్ 213. 2023 ఎడిషన్‌లో ఆర్సీబీపై ఈ ఫీట్ నమోదైంది. ఈ మ్యాచ్‌లో చెన్నై బౌలర్ అన్షుల్ కంబోజ్ 2.4 ఓవర్లలోనే వికెట్ లేకుండా 63 పరుగులు ఇచ్చాడు. చెన్నై తరపున ఐపీఎల్‌లో అత్యధిక పరుగులు ఇచ్చిన లిస్ట్‌లో రెండో స్థానంలో అన్షుల్ నిలిచాడు. ఇందులో అతడు 8 సిక్స్‌లు ఇచ్చాడు. గతేడాది ఆర్సీబీపై ఖలీల్ అహ్మద్ 3 ఓవర్లు బౌలింగ్ వికెట్ లేకుండా చేసి 65 పరుగులు ఇచ్చుకున్నాడు.

# ఐపీఎల్ ఫైనల్‌కు పీసీబీ చీఫ్ నఖ్వీ..



ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్ 2026) ముగింపు దశకు చేరుకున్న వేళ క్రికెట్ ప్రపంచంలో ఒక ఊహించని పరిణామం చోటుచేసుకుంది. అహ్మదాబాద్ వేదికగా మే 30, 31 తేదీల్లో అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) కీలక బోర్డు సమావేశాలు జరగను న్నాయి. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల కారణంగా తొలుత దోహాలో జరగాల్సిన ఈ సమావేశాలను ఐసీసీ అహ్మదా బాద్‌కు మార్చింది. ఐసీసీ నిబంధనల ప్రకారం సభ్య దేశాల ప్రతినిధులందరికీ ఆహ్వానాలు వెళ్లాయి. ఇందులో భాగంగానే పీసీబీ ఛైర్మన్, ప్రస్తుత పాకిస్తాన్ అంతర్గత వ్యవహారాల మంత్రి మొహ్సిన్ నఖ్వీకి కూడా భారత్ రావాల్సిందిగా పిలుపు అందింది.ఐసీసీ సమావేశాలతో పాటు నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగే ఐపీఎల్ 2026 మేగా ఫైనల్‌ను వీక్షించేందుకు కూడా నఖ్వీకి ఆహ్వానం అందినట్లు వార్తలు వస్తున్నాయి. ఇది బీసీసీఐ వ్యక్తిగతంగా పంపిన ఆహ్వానం కాకపోయినప్పటికీ, భారత్-పాక్ మధ్య ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో ఆయన రాక పెద్ద చర్చనీయాంశంగా మారింది. అయితే, ఆయన భారత్ పర్యటనకు వస్తారా లేదా అనేది పాక్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ తీసుకునే నిర్ణయంపైనే ఆధారపడి ఉందని అక్కడి మీడియా సంస్థలు పేర్కొంటున్నాయి. మొహ్సిన్ నఖ్వీ భారత్ రాకపై వార్తలు రాగానే, గతేడాది జరిగిన ఆసియా కప్ వివాదాన్ని అభిమానులు మళ్లీ తెరపైకి తెచ్చారు. ఆసియా కప్ 2025 టోర్నీ సమయంలో జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి కారణంగా భారత ఆటగాళ్లు పాకిస్తాన్ ఆటగాళ్లతో కరచాలనం చేయడానికి నిరాకరించారు. ఆ తర్వాత ఫైనల్ గెలిచిన భారత్ ప్రెజెంటేషన్ వేడుకల్లో పీసీబీ ఛైర్మన్ నఖ్వీ చేతుల మీదుగా ట్రోఫీని అందుకోవడానికి ఇష్టపడలేదని పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది.ఆ సమయంలో తీవ్ర అసంతృప్తికి లోనైన నఖ్వీ, ట్రోఫీని, మెడల్స్‌ను తీసుకుని మైదానాన్ని వీడిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి ఆ ప్రతిష్టాత్మక ఆసియా కప్ ట్రోఫీ పీసీబీ ఆదేశాల మేరకు దుబాయ్‌లోని ఒక లాకర్‌లో బంధించి ఉంచినట్లు వార్తలు వచ్చాయి. దీనిపై బీసీసీఐ ఐసీసీకి ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి స్పష్టత రాలేదు.ఈ నేపథ్యంలో నఖ్వీ భారత్ పర్యటన వార్తలపై భారత క్రికెట్ అభిమానులు సోషల్ మీడియాలో గట్టిగా స్పందిస్తున్నారు. "నఖ్వీ గారూ.. భారత్‌కు వస్తే కరచాలనాలు వద్దు కానీ, మా ఆసియా కప్ ట్రోఫీని మాత్రం మాతో పాటే తీసుకురండి" అంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. "భారత్ రావాలనుకుంటే ఒట్టి చేతులతో కాదు, ఆసియా కప్‌తో పాటు ఆటగాళ్లకు ఇవ్వాల్సిన మెడల్స్ కూడా వెంట పెట్టుకుని రావాలి" అని మరికొందరు హెచ్చరిస్తు న్నారు. రాజకీయంగా, క్రికెట్ పరంగా భారత్-పాక్ మధ్య సంబం ధాలు క్షీణించిన తరుణంలో మొహ్సిన్ నఖ్వీ అహ్మదాబాద్‌కు రావడం అనేది అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది.



# క్రమశిక్షణ కలిగిన నటుడు విజయ్: మాళవిక

కోలీవుడ్ అగ్ర కథానాయకుడు, తమిళనాడు సీఎం విజయ్‌పై నటి మాళవిక మోహనన్ ప్రశంసలు కురిపించారు. విజయ్‌తో కలిసి మాస్టర్ సినిమాలో నటించిన ఆమె ఆయనతో తనకున్న స్నేహం గురించి తాజాగా ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. ఆ షూటింగ్‌లోనే విజయ్‌ను తొలిసారి కలిసినట్లు చెప్పారు.మాస్టర్' సినిమా మొదటిరోజు షూటింగ్‌లోనే చాలా కష్టమైన సీన్ చేయాల్సి వచ్చింది. నా డైలాగ్స్ మీదే దృష్టిపెట్టాను. ఆయన మాత్రం ఎలాంటి కష్టమైన సీన్‌లో నటించాల్సి వచ్చినా చాలా ప్రశాంతంగా ఉంటారు. ప్రతి విషయాన్ని గమనిస్తూ పూర్తిగా పని పైనే ఫోకస్ చేస్తారు. చాలా సరదాగా ఉంటారు. ఎప్పుడు అవసరం వచ్చినా ఫోన్ చేయగలిగే స్వేచ్ఛ ఇచ్చారు. అంత పెద్ద స్టార్ అయినప్పటికీ అలా అందుబాటులో ఉండడం చాలా గొప్ప విషయం అని చెప్పారు. విజయ్ క్రమశిక్షణ తనపై ప్రభావం చూపిందని ఆమె అన్నారు. 'మోహన్‌లాల్, రజనీకాంత్, విజయ్ లాంటి సీనియర్ నటుల సినిమాల్లో పనిచేయడం వల్ల ఎన్నో విషయాలు నేర్చుకోవచ్చు. ఉదయం 7 గంటలకు కాల్‌షీట్ ఉంటే 6:55కే సెట్స్‌లో ఉంటారు. అలాంటి వారి వల్ల నిర్మాతలకు డబ్బు వృథా కాదు అని తెలిపారు. 'మాస్టర్' సినిమాలో విజయ్‌తో కలిసి డ్యాన్స్ చేసే అవకాశం రాలేదని సరదాగా ఇప్పటికీ ఆయనతో చెబుతుంటానని మాళవిక నవ్వుతూ చెప్పారు.




# పెద్ది ట్రైలర్..జస్ట్ వావ్ అంటూ చిరు లీక్స్

- ముందే ట్రైలర్ చూసి ..బృందాన్ని ప్రశంసించిన చిరంజీవి

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు సన కాంబినేషన్‌లో ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న చిత్రం 'పెద్ది'పై అభిమానుల్లో భారీగా అంచనాలు ఉన్నాయి. ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. ఈ చిత్రం మే 18న విడుదల కాబోతున్న ట్రైలర్‌ను మెగాస్టార్ చిరంజీవి ముందే వీక్షించారు. ట్రైలర్ చూసిన అనంతరం ఆయన సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ, చిత్ర యూనిట్‌పై ప్రశంసల జల్లు కురిపించారు. ట్రైలర్ గురించి చిరంజీవి ట్వీట్ చేస్తూ.. ఇప్పుడే పెద్ది ట్రైలర్ చూశాను, జస్ట్ వావ్ అంతే! 3 నిమిషాల పాటు సాగిన ఈ ట్రైలర్ ప్యూర్ పవర్ ప్యాక్డ్‌గా ఉంది. చరణ్, బుచ్చిబాబు, రెహమాన్.. ఇలా ఒక్కొక్కరు తమ బెస్ట్ అవుట్‌పుట్ ఇచ్చారు. అందరూ కలిసి బాక్సాఫీస్‌ను రఫ్ఫాడించేశారు. ఈ సినిమా గురించి మనం ఎంత ఊహించుకున్నా, ఈ ట్రైలర్ దాన్ని మించి ఉంటుంది. ఇందులో ఎమోషన్, ఎలివేషన్, మ్యాడ్నెస్ అన్నీ నెక్స్ట్ లెవెల్‌లో ఉన్నాయి అని చిరు కొనియాడారు. ఎప్పటికప్పుడు తన సినిమాలకు లేదా చరణ్ సినిమాలకు సంబంధించిన ఆసక్తికర విషయాలను లీక్ చేస్తూ అభిమానులను అలరించే చిరంజీవి, ఈసారి కూడా తన అలవాటును రిపీట్ చేశారు. 'చాలా రోజులయ్యింది మీకు 'చిరు లీక్స్' ఇచ్చి' అంటూ సరదాగా వ్యాఖ్యానిస్తూ, పెద్ది ట్రైలర్‌లోని ఒక పవర్‌ఫుల్ డైలాగ్‌ను ఆయన లీక్ చేశారు. 'మీరందరూ నేను ఆడానని అనుకుంటున్నారు నేను పోరాడాను సారు.. అంటూ ట్రైలర్‌లోని ఈ డైలాగ్ ఎంతో అద్భుతంగా ఉందంటూ మెగాస్టార్ ప్రశంసించారు. ఈ క్రమంలోనే దర్శకుడు బుచ్చిబాబుకు క్షమాపణలు చెబుతూ.. 'సారీ బుచ్చిబాబు.. ట్రైలర్ చూశాక కంట్రోల్ తప్పి లీక్ చేయాల్సి వచ్చింది' అంటూ చిరంజీవి చమత్కరించారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, వృద్ధి సినిమాస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ భారీ చిత్రం ట్రైలర్ మే 18న ప్రేక్షకుల ముందుకు రానుంది. మెగాస్టార్ స్వయంగా ఇచ్చిన ఈ రివ్యూతో మెగా అభిమానుల్లో, సినీ ప్రేక్షకుల్లో 'పెద్ది' ట్రైలర్‌పై అంచనాలు ఆకాశాన్ని తాకాయి.



# అగ్రతారల మూవీకి త్రిష దూరం

- కమల్, రజనీ సినిమాను తిరస్కరించినట్లు వార్తలు

వరుస సినిమాలతో సందడి చేస్తున్నారు నటి త్రిష. ఇప్పుడు ఆమెకు సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అగ్ర కథానాయకులు కమల్ హసన్ – రజనీకాంత్ కలిసి నటిస్తోన్న చిత్రంలో ఆమెను ఎంపిక చేసినట్లు గతంలో వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో రానున్న ఈ చిత్రం కోసం ఆమె భారీగా పారితోషికం తీసుకోనున్నట్లు కూడా ఎన్నో వార్తలు చక్కర్లు కొట్టాయి. అయితే, తమిళనాడు ఎన్నికల ఫలితాల అనంతరం త్రిష సినిమాల ఎంపికల్లోనూ ఎన్నో విషయాలు ఆలోచించి నిర్ణయాలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. అందులోభాగంగానే ఈ సినిమా కోసం ఏకంగా రూ.12 కోట్లు ఆఫర్ చేసినప్పటికీ ఇందులో నటించేందుకు ఆమె సుముఖత చూపించడం లేదని ఆంగ్ల మీడియాలో కథనాలు వస్తున్నాయి. కమల్ హాసన్ – రజనీకాంత్ 46 ఏళ్ల తర్వాత కలిసి నటిస్తుండడంతో ఈ ప్రాజెక్ట్‌పై అందరిలో ఆసక్తి నెలకొంది. వీరి స్థాయికి తగినట్లే అగ్రకథానాయికను ఎంపిక చేయాలని టీమ్ త్రిషను తీసుకోనుందని గతంలో వార్తలు వచ్చాయి. భారీ పారితోషికం ఆఫర్ చేసినప్పటికీ ఆమె దీన్ని రిజెక్ట్ చేయడం వెనక బలమైన కారణం ఉందని టాక్. ఈ సినిమాను ఉదయనిధి స్టాలిన్‌కు చెందిన రెడ్‌జెయింట్ నిర్మాణసంస్థ తెరకెక్కించడంతో ఆమె తిరస్కరించినట్లు ఆంగ్ల మీడియా పేర్కొంది. అసలు త్రిష ఈ ప్రాజెక్ట్‌లో నటిస్తున్నారా లేదా అనే దానిపై అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. ఇక తాజాగా 'వీరభద్రుడు'లో లాయర్ ప్రీతిగా మెప్పించారు త్రిష. ప్రస్తుతం చిరంజీవికి జోడీగా 'విశ్వంభర'లో నటిస్తున్నారు. వశిష్ఠ దర్శకత్వంలో సోషియో ఫాంటసీ ఫిల్మ్‌గా రూపొందుతోంది.

# రవితో రిలేషన్స్ వదులుకుంటున్నా...

- ట్రోల్స్ భరించలేక..చెన్నై వదిలి వెళుతున్నా...
- గాయని కెనీషా సుదీర్ఘ పోస్ట్

తమిళ నటుడు జయం రవి (రవి మోహన్)తో రిలేషన్‌లో ఉన్నట్లు వస్తోన్న వార్తలపై కెనీషా స్పందించారు. రవితో తన రిలేషన్‌కు ముగింపు పలికినట్లు పరోక్షంగా చెప్పారు. ఈ మేరకు ఇన్‌స్టా వేదికగా సుదీర్ఘ పోస్ట్ పెట్టారు. ఈ వార్తలతో తీవ్ర మనస్తాపానికి గురయ్యానని చెప్పిన ఆమె.. చెన్నై వదిలి వెళ్లిపోతున్నట్లు తెలిపారు. తనకెంతో ఇష్టమైన సంగీతాన్ని కూడా వదులుకుంటున్నట్లు చెప్పారు. ఇన్‌స్టా ఖాతాను డిలీట్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే నేను ఎన్నోసార్లు చెప్పాల్సిన దానికంటే ఎక్కువే చెప్పాను. ఈ కథలోకి నేను ఎంతో ప్రేమతో అడుగుపెట్టాను. కానీ ఇప్పుడు నిశ్శబ్దంతో వెనుదిరుగుతున్నాను. కొన్నిసార్లు ప్రపంచం మొత్తం అహంకారాలు, అవాస్తవ కథనాలతో నిండిపోతుంది. అక్కడ మంచితనానికి చోటు కూడా ఉండదు. అలాంటి పరిస్థితుల్లో ప్రేమ కూడా భారంగా మారుతుంది. ఒక మనిషిని రక్షించే ప్రయత్నంలో నేను చాలా కోల్పోయాను. కానీ నాకు ఇప్పుడు ఒక విషయం స్పష్టంగా అర్థమైంది. ప్రదర్శనలకే ప్రాధాన్యమిచ్చే ఈ లోకంలో మంచితనానికి విలువ లేదని అన్నారు. అతడు ఇక పూర్తిగా మీవాడే'. దీనిపై ఇక ఎలాంటి వివరణలు ఇవ్వను. ఇకపై నేను యుద్ధాలు చేయలేను. పోరాడనూ లేను. మంచి వ్యక్తులకు జీవించడానికి ఒక అవకాశం ఇవ్వాలని అనుకోవడం, వారికి అండగా నిలబడాలని ముందుకురావడం నా అమాయకత్వం. కానీ ఈ ప్రపంచం కేవలం అబద్ధాల కోరులు, మాయగాళ్లతో నిండిపోయింది. నేను అతడిని పూర్తిగా వదులుకుంటున్నాను. అలాగే, ఇప్పటివరకూ తీసుకున్న



బాధ్యతలన్నింటి నుంచి వైదొలుగుతున్నా. ఈలోకంలో త్యాగాలు చేసిన జీవితంలోని నిజాల కంటే.. భావోద్వేగాలతో అల్లిన కథలనే జనం నమ్ముతారు. మొత్తానికి మీరు కోరుకున్నదే జరిగిందని అంటూ నేను ఓడిపోయాను. చెన్నై వదిలి వెళ్లిపోతున్నాను. నా సంగీతాన్ని, నా థెరపీని, నా జీవితానికి సంబంధించిన ప్రతిదాన్ని వదిలేస్తున్నాను. తన భార్య ఆర్తి నుంచి విడిపోతున్నట్లు రవిమోహన్ 2024లో ప్రకటించారు. ఆ క్రమంలోనే.. గాయని కెనీషాతో రిలేషన్‌షిప్‌లో ఉన్నారంటూ రూమర్స్ వచ్చాయి.

# అనుపమ మరీచిక ట్రైలర్ విడుదల




టాలీవుడ్ యంగ్ హీరో విరాజ్ అశ్విన్, స్టార్ హీరోయిన్లు రెజీనా కాసాండ్రా, అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'మరీచిక'. సతీష్ కాసెట్టి ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా చిలకా ప్రోడక్షన్ బ్యానర్‌పై రాజీవ్ చిలకా, మేఘన చిలకా ఈ సినిమాను నిర్మిస్తున్నారు.

సస్పెన్స్, లవ్ అండ్ ఎమోషనల్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమా అధికారిక ట్రైలర్‌ను చిత్ర యూనిట్ తాజాగా విడుదల చేసింది. ఈ సినిమా ట్రైలర్ చూస్తుంటే.. సస్పెన్స్ థ్రిల్లర్‌గా ఈ సినిమా రాబోతున్నట్లు తెలుస్తుంది. ఈ చిత్రానికి 'మ్యూజికల్ మాస్ట్రో ఇళయరాజా సంగీతం అందించడం విశేషం. ఆయన అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ట్రైలర్‌కు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. అద్భుతమైన కథాంశంతో వస్తున్న ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా మే 29న థియేటర్లలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు.


Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com